
3rd ANNIVERSARY CELEBRATIONS
సూర్య
జాతీయ తెలుగు దినపత్రిక వెలుగు

సూర్య
జాతీయ తెలుగు దినపత్రిక
వెలుగు

CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | బుధవారం 13 నవంబర్, 2024 | సంపుటి : 03 / సంచిక : 286/ పేజీలు : 8 / వెల : రూ.5/-



ఇంటర్ పబ్లిక్ పరీక్షల ఫీజు గడువు పొడిగించిన ఇంటర్ బోర్డు



# ఏపీ బడ్జెట్‌పై ఎమ్మెల్యేలకు అవగాహన సదస్సు..

## హాజరైన సీఎం, స్పీకర్

పార్లమెంట్ రీసెర్చ్ స్టడీస్ ఆధ్వర్యంలో మధ్యాహ్నం వరకూ ఎమ్మెల్యేలకు శిక్షణ కార్యక్రమం

సభలో బడ్జెట్ ప్రవేశపెట్టడం నుంచి ఆమోదించే వరకూ గల ప్రక్రియపై అవగాహన

**అమరావతి:** రాష్ట్ర బడ్జెట్‌పై అసెంబ్లీ కమిటీ హాల్‌లో కొత్త ఎమ్మెల్యేలకు అవగాహన సదస్సు ప్రారంభమైంది. సీఎం చంద్రబాబు, స్పీకర్ అయ్యన్న పాత్రుడు, పలువురు ఎమ్మెల్యేలు హాజరయ్యారు. పార్లమెంట్ రీసెర్చ్ స్టడీస్ ఆధ్వర్యంలో మధ్యాహ్నం వరకూ ఎమ్మెల్యేలకు శిక్షణ కార్యక్రమం కొనసాగింది. శాసనసభకు తొలిసారి ఎన్నికైన 84 మంది, రెండోసారి ఎన్నికైన 39 మందికి వివిధ అంశాలపై శిక్షణ ఇచ్చారు. సభలో బడ్జెట్ ప్రవేశపెట్టడం నుంచి ఆమోదించే వరకూ గల ప్రక్రియపై అవగాహన కల్పించారు. ఈ సదస్సు అనంతరం సీఎం అధ్యక్షతన ఎన్డీయే శాసనసభాపక్ష సమావేశం జరగనుంది.

# ఆ విషయంలో ప్రతిపక్షాలు.. పీహెచ్‌డీ చేశాయి

మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ప్రధాని మోదీ.. ప్రతిపక్షాలపై మరోసారి నిప్పులు చెరిగారు.

## ప్రతిపక్షాలపై ప్రధాని నరేంద్రమోదీ మరోసారి విరుచుకుపడ్డారు

- అభివృద్ధిని అడ్డుకునేందుకు ప్రతిపక్షాలు ప్రయత్నిస్తున్నాయని ఆరోపణలు
- "రెండున్నర ఏళ్లలో రాష్ట్రం వేగంగా అభివృద్ధి చెందడాన్ని ప్రజలంతా చూశారు
- అత్యధిక విదేశీ పెట్టుబడులున్న రాష్ట్రం మహారాష్ట్ర....
- ఈ గడ్డపై 12 వందేభారత్ రైళ్లు నడుస్తున్నాయి..100 రైల్వేస్టేషన్లను ఆధునికీకరించాం
- నూతన విమానాశ్రయాలు కూడా అందుబాటులోకి వచ్చాయి
- ఈ అభివృద్ధిని అడ్డుకునేందుకు ప్రతిపక్షాలు ప్రయత్నిస్తున్నాయి
- ఆదివాసీ కమ్యూనిటీని విచ్ఛిన్నం చేయాలని ఆ పార్టీ కోరుకుంటోంది
- హస్తం పార్టీ కుట్రను భగ్నం చేసేందుకు మనమంతా ఐక్యంగా ఉండాలి : ప్రధాని మోదీ

2లో

**ముంబయి:** ప్రతిపక్షాలపై ప్రధాని నరేంద్రమోదీ మరోసారి విరుచుకుపడ్డారు. అభివృద్ధిని అడ్డుకోవడంలో వారు పీహెచ్‌డీ చేశారంటూ దుయ్యబట్టారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ.. చంద్రాపూర్‌లో నిర్వహించిన సభలో పాల్గొన్న ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు.



భాజపా,శివసేన, ఎన్‌సీపీ ప్రభుత్వం అధికారంలో ఉండటంతో మహారాష్ట్ర గత రెండున్నరేళ్లలో డబుల్ స్పీడ్‌తో అభివృద్ధి చెందిందన్నారు. అయితే.. అభివృద్ధిని అడ్డుకునేందుకు ప్రతిపక్షాలు ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు. "రెండున్నర ఏళ్లలో


# అసెంబ్లీకి వెళ్లకపోతే.. రాజీనామా చేయండి

- జగన్‌కు ప్రతిపక్ష హెూదా ఇవ్వకపోవడం ఆయన స్వయంకృతాపరాధమే..
- 151 స్థానాల్లో గెలిపిస్తే ప్రజలకు ఎన్నో మాయమాటలు చెప్పి ఆయన మోసం చేశారు
- వైకాపా హయాంలో జరిగిన అవినీతి, అక్రమాలను గమనించి ప్రజలు 11 సీట్లే ఇచ్చారు
- జగన్‌ను ఎమ్మెల్యేగా ప్రజలు గెలిపించారు..
- ఎన్నికల్లో గెలిపించిన వారి తరఫున పోరాడాల్సిన బాధ్యత లేదా?
- ఎన్నికల్లో 11 సీట్లైనా ఇచ్చారు. ఆ కృతజ్ఞతైనా ఉండాలి కదా!
- మైక్ ఇవ్వరు.. మాట్లాడనివ్వరు అంటూ అసెంబ్లీకి వెళ్లకపోవడం విడ్డూరంగా ఉంది
- జగన్ అహంకారం, అజ్ఞానం బయటపడుతోంది..
- సభకు వెళ్లకపోవడమంటే ప్రజలకు వెన్నుపోటు పొడవడం కాదా?
- బడ్జెట్ ప్రవేశపెడితే వైకాపా సభ్యులు కనీసం హాజరుకాలేదు
- రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో స్పష్టత లేదు..
- సూపర్ సిక్స్ పథకాల అమలుకు దాదాపు రూ.1.20లక్షల కోట్లు కావాలనే అంచనా
- ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

2లో

**విజయవాడ:** జగన్‌కు ప్రతిపక్ష హెూదా ఇవ్వకపోవడం ఆయన స్వయంకృతాపరాధమేనని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. 151 స్థానాల్లో గెలిపిస్తే ప్రజలకు ఎన్నో మాయ మాటలు చెప్పి ఆయన మోసం చేశారని ఆరోపించారు. వైకాపా హ యాంలో జరిగిన అవి నీతి, అక్రమాలను గమనించి ప్రజలు 11 సీట్లే ఇచ్చారన్నారు. విజయవాడలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. "జగన్‌ను ఎమ్మెల్యే గా ప్రజలు గెలిపించారు. ఎన్నికల్లో గెలి పించిన వారి తరఫున పోరాడాల్సిన బాధ్యత లేదా? ఎన్నికల్లో 11 సీట్లైనా ఇచ్చారు. ఆ కృతజ్ఞతైనా ఉండాలి కదా! మైక్



## జగన్ అక్రమాస్తుల కేసు.. సుప్రీంకోర్టులో కీలక పరిణామం

**ఢిల్లీ:** వైకాపా అధ్యక్షుడు జగన్ అక్రమాస్తుల కేసు వ్యవహారంలో సుప్రీంకోర్టులో కీలక పరిణామం చోటు చేసుకుంది. తెదేపా ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు దాఖలు చేసిన పిటిషన్లపై విచారణను సీజేఐ ధర్మాసనం మరో బెంచ్‌కు మార్చింది. జగన్ బెయిల్ రద్దు చేయాలని, విచారణను హైదరాబాద్ నుంచి మార్చాలని తెదేపా ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు గతంలో వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. దీనిపై సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా ధర్మాసనం విచారణ జరిపి పిటిషన్లపై విచారణ బెంచ్‌ను మార్చింది. సీజేఐ ధర్మాసనంలో జస్టిస్ సంజయ్‌కుమార్ సభ్యుడిగా ఉన్నారు. విచారణ ప్రారంభం కాగానే.. ఈ పిటిషన్లు ఆంధ్రప్రదేశ్‌కు చెందినవి అని జగన్ తరఫు న్యాయవాది రంజిత్‌కుమార్ తెలిపారు. మారిన పరిస్థితుల నేపథ్యంలో


..2వ పేజీలో

# బూతులు మాట్లాడితే ప్రజలు... స్వాగతించరు !

## రాష్ట్రంతోపాటు కేంద్ర బడ్జెట్‌లోనూ నిధుల కేటాయింపులపై ఎమ్మెల్యేలు స్టడీ చేయాలి

- పని చేయాలనే ఆసక్తి ఉంటే ఏదైనా సాధ్యమవుతుంది
- అసెంబ్లీ కమిటీ హాల్‌లో ఎమ్మెల్యేలకు అవగాహన సదస్సు
- పార్లమెంట్ రీసెర్చ్ స్టడీస్ సభ్యులు బడ్జెట్‌పై వారికి అవగాహన
- సభలో ప్రతిపక్షం లేదు కదా.. మనకేముందని అనుకోవద్దు
- వాళ్లకు బాధ్యత లేదు.. మనం ప్రజలకు జవాబుదారీగా పనిచేద్దాం
- ప్రజలకు ఏం అవసరమో.. మనం చేసింది చెప్పడానికి అసెంబ్లీ ఒక వేదిక
- అసెంబ్లీలో తమ ప్రతినిధి ఏం మాట్లాడుతున్నారని ప్రజలు గమనిస్తూనే ఉంటారు
- బడ్జెట్ సమావేశాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలి
- ప్రభుత్వం తెచ్చే పాలసీలు, బిల్లులపై శాసనసభ్యులు తప్పకుండా అధ్యయనం చేయాలి
- పబ్లిక్ గవర్నెన్స్‌లో ఎమ్మెల్యేలనూ భాగస్వాములను చేస్తాం..
- విజన్-2047పై అందరి అభిప్రాయాలు తెలియజేయాలి :ఏపీ సీఎం చంద్రబాబు

**అమరావతి:** ఎమ్మెల్యేలు నిరంతరం నేర్చుకుంటూనే ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. రాష్ట్రంతోపాటు కేంద్ర బడ్జెట్‌లోనూ నిధుల కేటాయింపులపై ఎమ్మెల్యేలు స్టడీ చేయాలని సూచించారు. పని చేయాలనే ఆసక్తి ఉంటే ఏదైనా సాధ్యమవుతుందన్నారు. అసెంబ్లీ కమిటీ హాల్‌లో ఎమ్మెల్యేలకు అవగాహన సదస్సు జరిగింది. పార్లమెంట్ రీసెర్చ్ స్టడీస్ సభ్యులు బడ్జెట్‌పై వారికి అవగాహన కల్పించారు. సదస్సులో భాగంగా ఎమ్మెల్యేలతో సీఎం చంద్రబాబు మాట్లాడారు. "సభలో ప్రతిపక్షం లేదు కదా.. మనకేముందని అనుకోవద్దు. వాళ్లకు బాధ్యత లేదు.. మనం ప్రజలకు జవాబుదారీగా పనిచేద్దాం. ప్రజలకు ఏం అవసరమో.. మనం చేసింది చెప్పడానికి అసెంబ్లీ ఒక వేదిక లాంటిది. అసెంబ్లీలో తమ ప్రతినిధి ఏం మాట్లాడుతున్నారని ప్రజలు గమనిస్తూనే ఉంటారు. బూతులు మాట్లాడితే ప్రజలు స్వాగతించరు.. గతంలో ఇదే జరిగింది. బడ్జెట్ సమావేశాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలి. ప్రభుత్వం తెచ్చే పాలసీలు, బిల్లులపై శాసనసభ్యులు తప్పకుండా అధ్యయనం చేయాలి. పబ్లిక్ గవర్నెన్స్‌లో ఎమ్మెల్యేలనూ భాగస్వాములను చేస్తాం. విజన్-2047పై అందరి అభిప్రాయాలు తెలియజేయాలి" అని సీఎం సూచించారు.



# వైసీపీ విమర్శలకు ఎలా చెక్ పెట్టాలి.?

## వ్యూహం రడీ చేస్తున్న కూటమి నేతలు

**(మొదటిపేజి తరువాయి)** అసెంబ్లీ సమావేశాలకు హాజరుకాకుండా తమ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్న వైసీపీని ఎలా ఎదుర్కోవాలి.? ఆ పార్టీ చేస్తున్న ఆరోపణలకు ఎలా చెక్ పెట్టాలన్న దానిపై కూటమి నేతలు వ్యూహాలు రచిస్తున్నారు. ఇందులో భాగంగానే మంగళవారం నేతలు సమావేశమవుతున్నారు. ఈ సమావేశంలో పలు కీలక విషయాలపై చర్చించనున్నారు..




అమరావతిలో నేడు (మంగళవారం) కూటమి శాసనసభాపక్ష సమావేశం జరగనుంది. NDA, LP సమావేశంలో అసెంబ్లీ చర్చల్లో భాగస్వామ్యంపై ప్రధానంగా ఫోకస్ చేయనున్నారు. శాసనసభ సమావేశాలరు హాజరు రాకుండా వైసీపీ నేతలు విమర్శలు చేస్తున్న నేపథ్యంలో.. దానికి ఎలాంటి కౌంటర్ ఇవ్వాలనేదానికీ కౌంటర్ వ్యూహం రెడీ చేసుకుంటున్నారు కూటమి నేతలు. అలాగే.. ఈ సెషన్‌లో ప్రవేశపెట్టబోతున్న కీలక బిల్లులపై చర్చించనున్నట్లు తెలుస్తోంది. ఆమోదంపైనా శాసనసభాపక్ష భేటీలో ఎమ్మెల్యేలకు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ దిశా నిర్దేశం చేయనున్నారు. ఇదిలా ఉంటే ఎమ్మెల్యేలకు శిక్షణ ఇచ్చేందుకు కూడా కసరత్తు చేస్తున్నారు. ఇందుకు సంబంధించి మంగళవారం శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయనున్నారు. బడ్జెట్, శాసనసభా వ్యవహారాలపై ట్రెయినింగ్ ఇవ్వనున్నారు. తొలిసారి 84 మంది ఎమ్మెల్యేలుగా ఎన్నిక కాగా, రెండోసారి ఎన్నికైన 39 మంది ఎమ్మెల్యేలకు శిక్షణ ఇవ్వనున్నారు. అయ్యన్న నేతృత్వంలో అవగాహన తరగతులను నిర్వహించనున్నారు. అసెంబ్లీ సెషన్స్, బడ్జెట్‌పై సమగ్ర శిక్షణ అందించనున్నారు. ఇక అసెంబ్లీ, కౌన్సిల్ చీఫ్ విప్, విప్‌ల నియామకంపై కసరత్తు మొదలు పెట్టింది ప్రభుత్వం. ఇందులో భాగంగా కూటమి ప్రభుత్వం పలువురి పేర్లను పరిశీలిస్తోంది. అసెంబ్లీ చీఫ్ విప్‌లుగా దూళిపాళ్ల, జీవీ ఆంజనేయులు, కూన రవి, బెందాళం అశోక్ పేర్లను పరిశీలిస్తోంది. విప్‌లుగా జనసేన నుంచి బొమ్మిడి నాయగర్, ఆరవ శ్రీధర్, బొలిశెట్టి శ్రీనివాస్ పేర్లను పరిశీలిస్తున్నారు. మండలి చీఫ్ విప్ రేసులో పంచిమర్తి అనురాధ, రాంగోపాల్‌రెడ్డి ఉండనున్నట్లు సమాచారం. ఇక అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ కోసం కాల్వ శ్రీనివాసులు పేరును పరిశీలిస్తున్నారు. మంగళవారం ఇందుకు సంబంధించి అధికారిక ప్రకటన వచ్చే అవకాశాలు ఉన్నాయి. మొత్తం మీద ఈరోజు కూటమి ప్రభుత్వ నాయకులు బిజీబిజీగా గడపనున్నారు.

### ఆ విషయంలో ప్రతిపక్షాలు

# పీహెచ్‌డీ చేశాయి

**(మొదటిపేజి తరువాయి)** రాష్ట్రం వేగంగా అభివృద్ధి చెందడాన్ని ప్రజలంతా చూశారు. అత్యధిక విదేశీ పెట్టుబడులున్న రాష్ట్రం మహారాష్ట్ర. ఈ గడ్డపై 12 వందేభారత్ రైళ్లు నడుస్తున్నాయి. 100 రైల్వేస్టేషన్లను ఆధునికీకరించాం. నూతన విమానాశ్రయాలు కూడా అందుబాటులోకి వచ్చాయి" అని పేర్కొన్నారు. "ఈ అభివృద్ధిని అడ్డుకునేందుకు ప్రతిపక్షాలు ప్రయత్నిస్తున్నాయి. ఈ విషయంలో కాంగ్రెస్ డబుల్ పీహెడీ చేసింది. ఆదివాసీ కమ్యూనిటీని విచ్ఛిన్నం చేయాలని ఆ పార్టీ కోరుకుంటోంది. మీ ఐక్యతను నాశనం చేయాలని యత్నిస్తోంది. కాంగ్రెస్ యువరాజు (రాహుల్ గాంధీని ఉద్దేశిస్తూ) విదేశాల్లోనూ ఇదే విషయం చెబుతున్నారు. హస్తం పార్టీ కుట్రను భగ్నం చేసేందుకు మనమంతా ఐక్యంగా ఉండాల్సిన అవసరం ఉంది" అని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. కాగా.. రాష్ట్రంలో మరోసారి అధికారం సాధించేందుకు మహాయుతి కూటమి తీవ్రంగా యత్నిస్తుండగా..గెలిచేందుకు మహా వికాస్ అఘాడీ విశ్వ ప్రయత్నాలు చేస్తోంది. 288 మంది శాసనసభ స్థానాలు కలిగిన మహారాష్ట్రలో నవంబరు 20న ఒకేవిడతలో పోలింగ్ జరగనుంది. నవంబరు 23న ఫలితాలను ప్రకటించనున్నారు.

### జగన్ అక్రమాస్తుల కేసు..

# సుప్రీంకోర్టులో కీలక పరిణామం

**(మొదటిపేజి తరువాయి)** కౌంటర్ దాఖలు చేసేందుకు తమకు కూడా కొంత సమయం కావాలని సీబీఐ తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కోరారు. ఈ క్రమంలో జస్టిస్ సంజయ్ కుమార్ 'నాట్ బిఫోర్ మీ' అనడంతో రఘురామకృష్ణరాజు దాఖలు చేసిన పిటిషన్లను మరో ధర్మాసనానికి సీజేఐ బదిలీ చేశారు. జస్టిస్ అభయ్ ఎస్ ఓకా నేతృత్వం లోని ధర్మాసనం ముందు డిసెంబర్ 2న విచారణకు పంపాలని రిజిస్ట్రీని ఆదేశించారు.

### టోల్ ప్లాజా దగ్గర వాహన తనిఖీలు.. కారులో చెక్ చేసి కళ్లు తేలేసిన ఖాకీలు..!

వన్యప్రాణుల సంరక్షణకు ఎన్ని చట్టాలు వచ్చినా కేటుగాళ్లు వాటిని బేఖాతరు చేస్తున్నారు. మెడిసిన్ తయారీలలో, వస్తువుల తయారీ కోసమో, ఇంట్లో ఉంటే మంచిదన్న సెంటిమెంట్ కోసమో వన్యప్రాణులను బలి తీసుకుంటున్నారు. అయితే ఇటీవల వివిధ రకాల పాములను, కొండచిలువలను పెంచుకోవడం కూడా ఫ్యాషన్ అయిపోయింది. దీంతో వీటిల్లో కూడా కుక్కలు మాదిరిగా ఫారిన్ బ్రీడ్ వన్యప్రాణులను దిగుమతులు చేసుకుంటున్నారు. వీటికి మార్కెట్లో బాగా క్రేజ్ కూడా ఉంది. దీంతో అధికారుల కళ్లుకప్పి గుట్టుగా వన్యప్రాణుల అక్రమ రవాణా వ్యాపారం సాగిస్తున్నారు.

**ఎక్కడి నుంచి వన్యప్రాణులు ఎగుమతి అవుతున్నాయి?...** ఒడిశా నుండి ఇతర రాష్ట్రాలకు వన్యప్రాణుల ఎగుమతి కొనసాగుతుంది. ఒడిశాలో అడవులకు, ఎత్తైన పర్వతశ్రేణులకు కొదవ లేదు. ఎంతో విలువైన అటవీ, ఖనిజ సంపద ఇక్కడ ఉంది. అందుకే ఇక్కడ పోలీసు, నిఘా వర్గాల కళ్ళు కప్పి గంజాయి సాగుతో పాటు, వివిధ రకాల స్మగ్లింగ్ కూడా జోరుగా సాగుతూ ఉంటుంది. ఇక్కడ వన్యప్రాణులను కూడా ఇతర ప్రాంతాలకు అక్రమంగా రవాణా చేస్తూ ఉంటారు కేటుగాళ్లు. అడవిలో దొరికే వాటినే కాకుండా వివిధ రకాల ఫారిన్ బ్రీడ్ లను తెచ్చి ఒడిశాలోనే వాటిని గుట్టుగా పెంచి అమ్మకాలు జరుపుతున్నారు. శ్రీకాకుళం జిల్లా పురుషోత్తపురం టోల్ ప్లాజా వద్ద కాశీబుగ్గ అటవీ రేంజ్ అధికారులు వాహన తనిఖీలు చేస్తుండగా సోమవారం ఓ కారులో అక్రమంగా తరలిస్తున్న 20 వన్యప్రాణులను గుర్తించారు. అందులో 17 ఆఫ్రికన్ బ్రీడ్ కి చెందిన కొండచిలువ పిల్లలు, ఒక అడవి పిల్లి, రెండు తాబేళు ఉన్నాయి. వాటిని ఒడిశా నుండి కర్ణాటక రాష్ట్రంలోని బెంగుళూరుకు టయోటా ఫార్చ్యూనర్ కార్లో తరలిస్తున్నట్లు అధికారుల విచారణలో తేలింది. కారులో ఉన్న ముగ్గురిని అధికారులు అదుపులోకి తీసుకున్నారు. వన్యప్రాణి సంరక్షణ చట్టం కింద వారిపై కేసు నమోదు చేసి అధికారులు కోర్టు ముందు హాజరుపరిచారు. అక్రమ రవాణా చేస్తూ పట్టుబడిన వన్యప్రాణులను వాటి సంరక్షణ దృష్ట్యా మెజిస్ట్రేట్ ఆదేశాల మేరకు విశాఖ జూకి తరలించేందుకు అధికారులు చర్యలు తీసుకున్నారు. వైల్డ్ యానిమాల్స్ ఫారిన్ (బ్రీడ్స్) తీసుకొచ్చి ఒడిశాలో పెంచి వివిధ రాష్ట్రాల్లో అమ్మకాలు జరుపుతున్నట్లు అధికారుల దర్యాప్తులో తేలింది.

### అసెంబ్లీకి వెళ్లకపోతే...

# రాజీనామా చేయండి

**(మొదటిపేజి తరువాయి)** ఇవ్వరు.. మాట్లాడనివ్వరు అంటూ అసెంబ్లీకి వెళ్లకపోవడం విడ్డూరంగా ఉంది. జగన్ అహంకారం, అజ్ఞానం బ యటపడుతోంది. అసెంబ్లీకి వెళ్లే ధైర్యం, సామర్థ్యం లేవా?దీనికి ఆయన సమా ధానం చెప్పాలి. వైకాపా ఎమ్మెల్యేలనూ ఇవే ప్రశ్నలు అడుతున్నాం. సభకు వెళ్లకపోవడమంటే ప్రజలకు వెన్నుపోటు పొడవడం కాదా? బడ్జెట్ ప్రవేశపెడితే వైకాపా సభ్యులు కనీసం హాజరుకాలేదు. అసెంబ్లీకి వెళ్లకపోతే రాజీనామా చేయాలి. అప్పుడు ఎన్నికలకు వెళితే ప్రజలే బుద్ధి చెబుతారు"అని షర్మిల అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో స్పష్టత లేదని షర్మిల అన్నారు. సూపర్ సిక్స్ పథకాల అమలుకు దాదాపు రూ.1.20లక్షల కోట్లు కావాలనే అంచనా ఉండగా.. కనీసం పావు వంతు కూడా కేటాయింపులు చేయలేదని ఆరోపించారు. ఇది ప్రజా వంచన బడ్జెట్‌గా కాంగ్రెస్ పార్టీ భావిస్తోందన్నారు.

### ఒకేసారి 7 సర్కార్ కొలువులకు

# ఎంపికైన గిరిజన యువకుడు..

#### పేదింటి బిడ్డ విజయగాథ

**ఈ యువకుడి జర్నీ ఎందరో నిరుద్యోగులకు ఆదర్శం. మారుమూల అటవీ ప్రాంతంలో నివసించే గిరిజన తండాలో పుట్టి.. ప్రభుత్వ బడుల్లో చదివి ఎలాంటి కోచింగ్ లేకుండా స్వశక్తిపై ఆధారపడి ఒకేసారి 7 ప్రభుత్వ ఉద్యోగాలు సొంతం చేసుకున్నాడు..**

పెద్దశంకరం పేట, నవంబర్ 12: కష్టపడితే సాధించలేనిదంటూ ఏదీ ఉండదని ఓ గిరిజన పుత్రుడు రుజువు చేశాడు. ఓ వైపు పేదరికం వెంటాడుతున్నా.. ఎటుగా సాగాలో చెప్పే



దిశానిర్దేశంచేసే మార్గదర్శి లేకున్నా.. సొంత కష్టంతో లక్ష్యాలన్నీ సాధించాడా యువకుడు. అలా ఒకటి కాదు.. రెండు కాదు.. ఏకంగా 7 ప్రభుత్వ కొలువులకు సెలక్ట్ అయ్యాడు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన డీఎస్సీతోపాటు ఒకేసారి 7 ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికయ్యి అందరినీ ఆశ్చర్యపరిచాడు. తెలంగాణలోని మెదక్ జిల్లాకు చెందిన ఈ కుర్రోడి విజయగాథ మీరూ తెలుసుకోండి.. మెదక్ జిల్లా పెద్దశంకరంపేట మండలం వీరోజిపల్లి తండా గ్రామానికి చెందిన దేగావత్ చక్ర్యా, మీరాబాయి దంపతులకు ఐదుగురు కుమారులు. వీరిది వ్యవసాయ కుటుంబం. నాలుగో సంతానం దేగావత్ రాందాస్. రాందాస్ చిన్నతనం నుంచి చదువులో రాణించేవాడు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో చదివాడు. తండాలో ప్రాథమిక, ఉత్తులూరు (సిద్దిపేట), పెద్దశంకరంపేట (సంగారెడ్డి)లో ఉన్నత పాఠశాల, కళాశాల విద్యాభ్యాసం పూర్తి చేసి డిగ్రీ పట్టా పొందాడు. అనంతరం ఎలాగైనా టీచర్ అవ్వాలనే లక్ష్యంతో డీఈడీ, బీఈడీ.. రెండు డిగ్రీలు పూర్తి చేశాడు. ఇటీవల తెలంగాణ విద్యాశాఖ నిర్వహించిన డీఎస్సీ నియామక పరీక్షలో వరుసగా ఏడబ్ల్యుఈఎస్, ఎన్ఆర్ఈఐఎస్, జ్యోతిబా ఫులే గురుకులంలో లెక్కల సబ్జెక్టులో టీజీటీ ఉద్యోగాలను సాధించాడు. మరోవైపు తెలంగాణ గ్రూప్ 4 పోస్టుకు కూడా ఎంపికయ్యారు. ఇక డీఎస్సీలో ఎస్జీటీలో జిల్లాలో 11వ ర్యాంకు, స్కూల్ అసిస్టెంట్ గణితంలో 6వ ర్యాంకు, హాస్టల్ వార్డెన్ ఫలితాల్లో జోన్ 3లో కేటగిరిలో మొదటి ర్యాంకు సాధించాడు. ఇలా రాందాస్ మొత్తం 7 ప్రభుత్వ ఉద్యోగాలకు ఏకకాలంలో ఎంపికై యువతకు ఆదర్శంగా నిలిచాడు. రాందాస్ ప్రస్తుతం పాపన్నపేట మండలం చీకోడ్-లింగాయపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్‌గా విధుల్లో చేరారు. సంగారెడ్డిలోని గ్రంథాలయానికి రోజూ వెళ్లి చదువుకునేవాడు. రాందాస్ ప్రస్తుతం తమ్ముడిని డిగ్రీ చదివిస్తున్నాడు. బోధనా రంగం అంటే తనకు ఎంతో ఇష్టమని, అందుకే దానిపై ప్రత్యేక దృష్టి పెట్టి చదివానని రాందాస్ చెబుతున్నాడు. పేద కుటుంబానికి చెందిన తాను ఎలాంటి శిక్షణ లేకుండానే ప్రభుత్వ ఉద్యోగం సాధించగలగడం సంతోషంగా ఉందని రాందాస్ తెలిపాడు.


### గురుకులాలు, వసతిగృహాల్లో మౌలిక వసతులకు

# భారీగా బడ్జెట్ కేటాయింపు..

#### కూటమి సర్కార్ దూకుడు

**రాష్ట్రంలోని బీసీ గురుకులాల్లో మౌలిక వసతుల రూపకల్పనకు కూటమి సర్కార్ భారీగా నిధులు కేటాయించింది. నిన్న జరిగిన బడ్జెట్ సమావేశంలో ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ఈ మేరకు నిధుల కేటాయింపు వివరాలను అసెంబ్లీలో వెల్లడించారు..**

**అమరావతి, నవంబర్ 12:** కూటమి ప్రభుత్వం వెనుకబడిన తరగతుల విద్యార్థులు చదువుతున్న గురుకులాలు, వసతిగృహాల్లో వసతి సౌకర్యాలు కల్పించేందుకు బడ్జెట్‌లో భారీగా నిధులు కేటాయించింది. బీసీ గురుకులాలకు ఆర్థిక చేయూత కోసం రూ. 361.64 కోట్లు, గురుకులాల భవనాల నిర్మాణానికి రూ.10 కోట్లు, వసతిగృహాల్లో మౌలిక వసతులకు



రూ.25 కోట్లు, కళాశాల వసతి గృహాలకు మరో రూ. 117.75 కోట్లు కేటాయించింది. బీసీ భవన్, కమ్యూనిటీ భవనాల నిర్మాణానికి రూ. 10.12 కోట్లు కేటాయించింది. అలాగే 2014-19 మధ్య చంద్రబాబు హయాంలో చేపట్టి పురోగతిలో ఉన్న 3 బీసీ భవన్‌లు, కమ్యూనిటీ భవనాల నిర్మాణాలను ఈ నిధులతో పూర్తి చేయనున్నట్లు పేర్కొంది. బీసీ స్టడీ సర్కిళ్ల పునరుద్ధరణకు రూ. 8 కోట్లు, విదేశీ విద్యాదరణ పథకానికి రూ. 36.11 కోట్లు బడ్జెన్‌ను కేటాయించారు. కాగా రాష్ట్రంలోని పలు జిల్లాల్లోని గురుకులాల్లో కనీస వసతి సౌకర్యాలు లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. కూటమి సర్కార్ అధికారంలోకి వచ్చిన తర్వాత గురుకులాలకు పునరుద్ధరణ పనులు పునఃప్రారంభించేలా కార్యచరణ రూపొందిస్తున్నారు.

**ఆఫీస్ ఆటోమెషిన్-కంప్యూటర్స్ అండ్ అసోసియేట్ సాఫ్ట్‌వేర్ నైపుణ్య పరీక్ష తేదీలు వెల్లడి** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో త్వరలో నిర్వహించనున్న ఆఫీస్ ఆటోమెషిన్-కంప్యూటర్స్ అండ్ అసోసియేట్ సాఫ్ట్‌వేర్ నైపుణ్య పరీక్ష రాసేందుకు దరఖాస్తు చేసినవారికి హాల్‌టిక్కెట్లను విడుదల చేసినట్లు ఏపీపీఎస్సీ తెలిపింది. దరఖాస్తు చేసుకున్న వారంతా కమిషన్ అధికారిక వెబ్‌సైట్ నుంచి హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని తెలిపింది. ఈ పరీక్ష నవంబరు 19, 20వ తేదీల్లో జరుగుతుందని వెల్లడించింది.

**డిసెంబరు 29న ఎంపీహెచ్‌ఏ రాత పరీక్ష.. త్వరలో హాల్ టికెట్లు....** తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య సేవల నియామక బోర్డు నిర్వహించే 'ఎంపీహెచ్ఏ(ఎఫ్)' కంప్యూటర్ ఆధారిత రాత పరీక్ష డిసెంబరు 29న నిర్వహించనున్నట్లు నియామక బోర్డు ఓ ప్రకటనలో తెలిపింది. ఈ పరీక్షకు సంబంధించిన హాల్ టికెట్లు త్వరలోనే జారీ చేయనున్నట్లు తెలిపింది.

### ఇంటర్ పబ్లిక్ పరీక్షల ఫీజు గడువు పొడిగించిన

# ఇంటర్ బోర్డు.. ఎప్పటి వరకంటే...

**2024-25 విద్యా సంవత్సరానికి పబ్లిక్ పరీక్షలకు హాజరయ్యే ఇంటర్ విద్యార్థులు ఎలాంటి ఆలస్య రుసుములేకుండా పరీక్షల ఫీజు చెల్లించేందుకు ఇంటర్ బోర్డు తుది గడువును పొడిగించింది. గతంలో ఇచ్చిన ప్రకటన మేరకు నవంబర్ 10వ తేదీతో ఫీజు గడువు ముగియగా.. తాజాగా దానిని...**



**అమరావతి, నవంబర్ 12:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని జూనియర్ కాలేజీల్లో చదువుతున్న విద్యార్థులు 2024-25 విద్యాసంవత్సరానికి సంబంధించి ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు హాజరయ్యేందుకు పరీక్ష ఫీజు చెల్లింపు ప్రక్రియ కొనసాగుతున్న సంగతి తెలిసిందే. అక్టోబర్ 21 నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు ప్రారంభమవగా.. తుది గడువు నవంబర్ 11వ తేదీతో ముగిసింది. అయితే తాజాగా ఈ గడువును పొడిగిస్తూ ఇంటర్ బోర్డు ప్రకటన జారీ చేసింది. ఎలాంటి ఆలస్య రుసుము లేకుండా ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర పబ్లిక్ పరీక్షల ఫీజు చెల్లింపు గడువును నవంబర్ 21వ తేదీ వరకు పొడిగిస్తూ ఇంటర్మీడియట్ విద్యామండలి కార్యదర్శి కృతిక శుక్లా ప్రకగన జారీ చేశారు. రూ.100 ఆలస్య రుసుముతో డిసెంబర్ 5వ తేదీ వరకు ఫీజు చెల్లించొచ్చని తెలిపారు. మొదటి లేదా రెండో ఏడాది చదివే విద్యార్థులు జనరల్ థియరీ సబ్జెక్టులకు రూ. 600, సెకండ్ ఇయర్ ప్రాక్టికల్ పరీక్షలకు రూ. 275, బ్రిడ్జి కోర్సు సబ్జెక్టులకు రూ. 165 చొప్పున ఫీజు చెల్లించాలని వెల్లడించారు. మొదటి, రెండో ఏడాదికి కలిపి థియరీ పరీక్షలకు రూ. 1200 చెల్లించాలని ఆమె సూచించారు. హాజరు మినహాయింపు కోరేవారు ప్రైవేటు అభ్యర్థులుగా పరీక్షలు రాసేందుకు అవకాశం ఉంటుందని, వీరు నవంబరు రూ. 1500 ఫీజు చెల్లించాలని పేర్కొన్నారు. ఇక ఇంటర్మీడియల్ పబ్లిక్ పరీక్షలు మార్చి 1 నుంచి నిర్వహించే అవకాశం ఉంది. ఫిబ్రవరి రెండోవారంలో ప్రాక్టికల్స్ ఉంటాయి. వీటితోపాటు నైతికత, మానవ విలువలు, పర్యావరణ పరీక్షలు కూడా నిర్వహించే అవకాశం ఉంది.

**నవంబర్ 23న ఎస్‌బీఐ ఎస్ఓ నియామక రాత పరీక్ష.. త్వరలో అడ్మిట్‌కార్డులు విడుదల...** స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఎస్‌బీఐ)లో రెగ్యులర్ ప్రాతిపదికన స్పెషలిస్ట్ కేడర్ ఆఫీసర్ పోస్టులకు సంబంధించిన నియామక రాత పరీక్ష తేదీ విడుదలైంది. ఈ మేరకు ఎస్‌బీఐ అధికారిక ప్రకటనను విడుదల చేసింది. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు నవంబర్ 23వ తేదీన ఆన్‌లైన్ రాత పరీక్ష నిర్వహించనున్నారు. ఈ నోటిఫికేషన్ కింద అసిస్టెంట్ మేనేజర్ పోస్టులను భర్తీ చేయనున్నారు. ఈ పరీక్షకు సంబంధించిన హాల్ టికెట్లు త్వరలోనే విడుదలకానున్నాయి. రాత పరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తారు.

### ఆర్టీసీ ఎండీ సజ్జనార్ హృదయాన్ని కదిలించిన అంధ యువకుని పాట..

#### కిరవాణి గారూ ఒక్క ఛాన్స్ ఇవ్వండి!

యువకుడి టాలెంట్‌ను చూసి బస్సులో ఉన్న ప్రయాణికులంతా మెచ్చుకున్నారు. కాగా అంధ యువకుడు పాడిన ఈ పాటను ఆ బస్సులో ఓ ప్రయాణికుడు వీడియో తీసి సోషల్ మీడియాలో షేర్ చేశాడు. ఈ వీడియో కాస్త వైరల్ అయ్యింది. ఈ వీడియోను చూసిన ప్రతి ఒక్కరిలో ఏదో ఒక టాలెంట్ ఉంటుంది. అది అప్పుడప్పుడు బయటపడుతుంటుంది. అందుకే టాలెంట్ ఎవరి సొత్తు కాదని అంటుంటారు. కొందరి టాలెంట్‌ను చూస్తే ఆశ్చర్యపోయేలా ఉంటుంది. టాలెంట్‌కు అంగవైకల్యం అడ్డుకాదని ఈ యువకుడు నిరూపిస్తున్నాడు. కొందరికి టాలెంట్ ఉన్నప్పటికీ అది బయటపడకుండా లోలోపలే దాచుకుంటున్నారు. అద్భుతమైన టాలెంట్ ఉన్నవారు సోషల్ మీడియా వేదికగా ప్రూ చేసుకుంటారు. సోషల్ మీడియా అనేది అలాంటి వారికి మంచి వేదిగా మారుతోంది. ఈ సోషల్ మీడియా వేదికగా ఎందరో తమ టాలెంట్‌ను బయటపెట్టుకుంటున్నారు. అంగవైకల్యం ఉన్న వారు కూడా తమ టాలెంట్‌తో అందరిని ఆశ్చర్యపోయేలా చేస్తున్నారు. తాజాగా తెలంగాణ ఆర్టీసీ బస్సులో ఓ యువకుడు కళ్లు లేకపోయినా అద్భుతమైన పాటలో అందరికి ఆకట్టుకున్నాడు. అంధుడైనప్పటికీ పాటతో అందరిని కట్టిపడేశాడు. ఇందుకు సంబంధించిన ఓ వీడియో సోషల్ మీడియా వేదికగా వైరల్ అయ్యింది. అయితే ఈ అంధ యువకుడు పాడిన పాట తెలంగాణ ఆర్టీసీ ఎండీ సజ్జనార్ కంట పడింది. ఎప్పుడు సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండే సజ్జనార్ ఈ వీడియోను తన ఎక్స్ ఖాతాలో పంచుకున్నాడు. ఆ యువకుడికి ఒక్క ఛాన్స్ ఇవ్వండంటూ ప్రముఖ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణిని కోరారు. వివరాల్లోకి వెళితే.. ఓ అంధ యువకుడు ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్నాడు. అతనికి చూపు లేదు. కానీ అతనికి అద్భుతమైన గొంతు ఉంది. ఆ గొంతులో అధ్బుతమైన మాధుర్యం ఉంది. కళ్లు లేని ఆ యువకుడు శ్రీ ఆంజనేయం సినిమాలోని రామ రామ రఘురామ పాట పాడుతూ అందరి హృదయాలను గెలుచుకున్నాడు.

# మెడికల్ మిరాకిల్..! చనిపోయిన బిడ్డలో కదలికలు..

**శిశువు మృతి చెందినట్లు కేజీహెచ్ వైద్యులు నిర్ధారించడంతో తీవ్ర విషాదంతో తరలించేందుకు సిద్ధమయ్యాడు తండ్రి వెంకట్ రావు. అంత్యక్రియలు జరిపించేందుకు తండ్రి బరువెక్కిన గుండెతో ఇంటికి బయలు దేరాడు. అప్పుడే ఆశ్చర్య ఘటన చోటు చేసుకుంది.**

ఓ తల్లి తనకు పుట్టబోయే బిడ్డ కోసం గంపెడాశతో ఎదురు చూసింది.. దంపతులిద్దరూ తమ శిశువు రూపాన్ని కళ్ళ ముందు తలచుకుని సంబరపడ్డారు.. పురిటి నొప్పులను భరించి ఆ తల్లి ఎట్టకేలకు శిశువు జన్మనిచ్చింది. ఇంతలోనే గుండె పగిలే వార్త.. ఆ శిశువుకు ఊపిరి లేదు. వైద్యులు గంటల తరబడి శ్రమించారు.. అయినా చలనం లేదు. బరువెక్కే హృదయంతో ఖననం చేసేందుకు సిద్ధమయ్యారు.. ఇంతలో ఓ అద్భుతం.. శిశువులో కదలికలు. హుటా హుటినా మళ్లీ ఆసుపత్రికి తెచ్చాడు తండ్రి.. వైద్యులంతా షాక్.. అరుదైన ఘటనతో ఇప్పుడు కేజీహెచ్‌లో ఆ శిశువు కోసం నిరంతరం శ్రమిస్తుంది వైద్య బృందం. వివరాల్లోకి వెళితే.. అనకాపల్లి జిల్లా చీడికాడ మండలం కండివరం గ్రామానికి చెందిన రమ్య గర్భిణి. ప్రసవం కోసం కేజీహెచ్‌లో చేరింది. కాస్త ఆరోగ్య పరిస్థితులు సహకరించకపోవడంతో గత మంగళవారం నాడు గైనిక్ వార్డులో అడ్మిట్ అయింది. వారాలు పూర్తి కాకపోవడం.. ఆరోగ్యం సహకరించకపో




వడంతో 25 వారాలకే ప్రీ మెచ్యూర్ బేబీకి జన్మనిచ్చింది ఆ తల్లి . శనివారం ఉదయం నాలుగు గంటలకు మగ బిడ్డ పుట్టాడు. 912 గ్రాముల బరువుతో తక్కువగా ఉండడంతో అవసరమైన వైద్య సేవలు అందించారు. అయితే ఆ ఆనందం ఎంతోసేపు లేదు ఆ కుటుంబానికి. ఎందుకంటే పుట్టిన ఆ శిశువులో చలనం లేదు.

### ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని మర్యాదపూర్వకంగా

# ఆశీర్వాదం తీసుకున్న కిడారి

**పాడేరు నవంబర్ 12 సూర్య న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని విజయవాడలో రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్' కిడారి శ్రావణ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదం తీసుకుంటున్నారు. ఈ సందర్భంగా కిడారి శ్రావణ్ కుమార్ మీడియాతో ఫోన్లో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు నా మీద నమ్మకంతోఇచ్చిన పదవిని వమ్ము చేయకుండా రాష్ట్ర గిరిజన కో ఆపరేటివ్ కార్పొరేషన్ ను ప్రగతి పథంలో నడిపించడానికి కృషి చేస్తానని, జీసీసిద్వారా అటవీ ఉత్పత్తుల ను కొనుగోలు చేస్తూ గిరిజనుల ఆర్థిక అభివృద్ధి కి కృషి చేస్తానని అన్నారు.అరకు కాపి పై మరింత దృష్టి పెట్టి అంతర్జాతీయ స్థాయికి మరింత పేరు ప్రఖ్యాతలు వచ్చేదిశగా చర్యలు తీసుకొంట నాని అన్నారు.




### భక్త కనకదాసు జయంతిని

# అధికారికంగా నిర్వహించాలి

పరసల ఉమేశ్ డిమాండ్

**ఆలూరు నవంబర్ 12 సూర్య న్యూస్** వీరుపాపురం లో మంగళవారం విలేకరుల సమావేశం అవ్వడం జరిగింది.జాతీయ సంగొళ్ళి రాయణ్ణ సేన ఆలూరు తాలూకా అధ్యక్షుడు పరసల ఉమేశ్, మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో కురువల ఆరాధ దైవమైన భక్త కనకదాసు జయంతి మహోత్సవాన్ని ఈ నెల 18న ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం అధికారికంగా నిర్వహించి,భక్త కనకదాసు కార్యక్రమాన్ని కర్నూల్ జిల్లా లోనే నిర్వహించాలన్నారు.అన్ని ప్రభుత్వ సంస్థలలో కనకదాసు జయంతిని ఒక పండుగలా జరపాలని, కర్నాటక రాష్ట్రంలో భక్త కనకదాసు జయంతి రోజును సెలవు దినంగా ప్రకటించిందన్నారు.అలాగే మన తెలుగు రాష్ట్రం లో కూడా ప్రభుత్వం భక్త కనకదాసు జయంతిని సెలవుగా ప్రకటించి,ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయాలని భక్త కనకదాసు భవనము,మ్యూజియం, విద్యాసంస్థలను,కర్నూలు జిల్లాలో మరియు ఆంధ్రప్రదేశ్లో ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో కమిటీ సభ్యులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



### ప్రజా సమస్యలపై 14వ తేదీన...

# తాసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా

విజయవంతం చేయండి- సిపిఎం

**రాయదుర్గం నవంబర్ 12 సూర్య న్యూస్** ప్రజా సమస్యలపై సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజా పోరు పోస్టర్లు విడుదల చేశారు. మంగళవారం రాయదుర్గం పట్టణంలోని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మాట్లాడుతూ. ఈనెల 14వ తేదీన జిల్లా వ్యాప్తంగా మండల తాసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమానికి పార్టీలకు అతీతంగా ప్రజల సంఘాలు వివిధ రాజకీయ పార్టీల నాయకులు విద్యార్థి సంఘాలు యువజన సంఘాలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పులుపునిచ్చారు. తాసిల్దార్ కార్యాలయం వద్ద పోస్టర్లు విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం ప్రాంతీయ కమిటీ సభ్యులు మధు, తిమ్మరాజు,చెప్పే స్వామి నాయకులు రాజు, మారెన్న, రామాంజనేయులు, శివ, రాజా, అంజని నరేష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



### రైతులను అన్యాయం చేస్తున్న

# రాష్ట్ర బడ్జెట్

ఏపీ రైతు సంఘం మండల కమిటీ - ఎం మల్లికార్జున

**రాయదుర్గం నవంబర్12 సూర్య న్యూస్** రైతులను అన్యాయం చేస్తున్న రాష్ట్ర బడ్జెట్ మంగళవారం డి హీరేహళ్ మండలం ఏపీ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు మల్లికార్జున మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ సోమవారం అసెంబ్లీలో 2024. 25 ప్రవేశపెట్టిన బడ్జెట్లో రైతులకు నిరాశ కలిగించింది కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో సూపర్ సీక్స్ హామీ రైతులకు పెట్టబడి సాయం 20,000 వేల రూపాయలు ఇస్తామని ప్రకటించి అధికారంలోకి వచ్చిన కానీ సోమవారం ప్రవేశపెట్టిన బడ్జెట్లో కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న పీఎం కిషన్ సన్మానిది తొ 14 వేల రూపాయలు మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుందని ప్రకటించడం దుర్మార్గం ఇప్పటికే రాయలసీమ ప్రాంతంలో పంటలు పెట్టుబడి ఖర్చులు పెరిగి రైతుల అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారని తెలిపారు రాష్ట్ర ప్రభుత్వమే పెట్టుబడి సాయం 20వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు అనంతపురం జిల్లాను. హార్టికల్చర్ అబ్ చేస్తామని చెప్పడం చాలా తప్పు బడ్జెట్లో ప్రత్యేకంగా నిధులు కేటాయింపు చేయలేదు విత్తనాలు సబ్సిడీకి తక్కువ మొత్తంలో నిధులు కేటాయించడం సాగునీటి ప్రాజెక్టులు హెచ్ ఎల్ సి లైనింగ్ పూర్తి చేయుటకు హంద్రీనీవా కాలువ వెడల్పు చేయడానికి పూర్తిస్థాయిలో నిధులు కేటాయించకపోవడం జిల్లా రైతాంగాన్ని తెలుగుదేశం కూటమి ప్రభుత్వం దాకా చేయడమే కావున బడ్జెట్లో సాగునీటి ప్రాజెక్టులకు పూర్తిస్థాయిలో నిధులు కేటాయించి రైతులు పెట్టబడులు ఖర్చు తగ్గించి కరువు నివారణకు ప్రత్యేకంగా నిధులు కేటాయించి జిల్లాలో ఉన్న రైతులు కూలీలను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు.



### బహుజన సమాజ్ పార్టీ గుంతకల్లు నియోజకవర్గం...

# ఇంచార్జిగా బైనేని శ్రీనివాసరాజు ఎంపిక

**గుంతకల్లు నవంబర్ 12 సూర్య న్యూస్ :** పట్టణానికి చెందిన బహుజన సమాజ్ పార్టీ ప్రస్తుత జిల్లా ప్రధాన కార్యదర్శి బైనేని శ్రీనివాసరాజు ని గుంతకల్లు నియోజకవర్గం ఇన్చార్జిగా తిరిగి 5 వ సారి ఎంపిక చేయడం జరిగిందని అధికారికంగా నియామక ఉత్తర్వులను అందజేసిన జిల్లా అధ్యక్షులు గద్దల నాగభూషణం కి ఇందుకు సహకరించిన జిల్లా ఉపాధ్యక్షులు ఎం.వెంకటయ్య కి, జిల్లా మాజీ అధ్యక్షులు ప్రస్తుత రాప్తాడు ఇంచార్జ్ తూర్పింటి ఓబులేసు కి, పార్టీ సీనియర్ నాయకులు బి.వెంకట కొండయ్య కి, విజయ్ కి కృతజ్ఞతలు తెలియజేశారు.జిల్లా అధ్యక్షులు గద్దల నాగభూషణం ఆదేశాల మేరకు గుంతకల్లు నియోజకవర్గం కమిటీతోపాటు గుంతకల్లు, గుత్తి, పామిడి పట్టణ మరియు మండల కమిటీలను రద్దు చేస్తూ త్వరలో కొత్త కమిటీలను వేసి నియోజకవర్గంలో పార్టీ అభివృద్ధికి మరింత కృషి చేస్తానని ఆయన తెలియజేశారు. ప్రస్తుతం జరుగుతున్న పార్టీ సభ్యత్వ కార్యక్రమం పూర్తి కాగానే గుంతకల్లు నియోజకవర్గం కమిటీతోపాటు గుంతకల్లు, గుత్తి, పామిడి పట్టణ మరియు మండల కమిటీలను పూర్తి చేస్తామని, మీ మీ స్థాయిలో పదవిని ఆశించేవారు నియోజకవర్గ ఇన్చార్జి బైనేని శ్రీనివాసరాజు కి దరఖాస్తు సమర్పించుకోవాలని కార్యకర్తలకు పిలుపునివ్వడం జరిగింది.



# పంచాయతీ స్థలం కజ్జ..!

గిరిజనేతర కట్టడాలకు గిరిజనులు బినామీలు..!

**పాడేరు నవంబర్ 12సూర్య న్యూస్:** పాడేరు పట్టణ నడిబొడ్డున డివిజనల్ పంచాయతీ అధికారి కార్యాలయనికి ఆనుకొని ఉన్న పంచాయతీ స్థలాన్ని ఓ గిరిజనేతరా మహిళ




ఆక్రమించి నిర్మాణం చేస్తున్న సంబంధిత అధికారులకు చలనం లేదు. గతంలో ఇదే స్థలానికి నిర్మాణం చేస్తున్న సందర్భంలో నేరుగా గిరిజన సంఘులు జిల్లా కలెక్టర్ కి పిర్యాదు చేయగా అగా మెగలుగా రెవిన్యూ అధికార్లు జె సి బి తీసుకొని వెళ్ళి పిల్లర్లు పడగొట్టారు. అక్కడితో ఆగిపోయింది అనుకొంటే.. కొత్త ఎత్తుగడ వేసి ఓ గిరిజన మహిళ కు రంగంలో దించి.. ఇ స్థలం నాదని గిరిజనేతరులది కాదని నేనే నిర్మిస్తానని ఎవరు అడ్డుకోవద ని చెప్పించడం కోసమేరుపు... ఇలా పాడేరు పట్టణంలో బినామీ వ్యవస్థ రోజు రోజుకు ఎక్కువయ్యిపోతుంది. అడ్డుకట్ట పడేదెప్పుడో...? అధికార్లు చర్యలు తీసుకొనేది ఎప్పుడో వేచిచూడాల్సిందే...!

## పాడేరు పట్టణంలో పారిశుధ్య పనులు ప్రారంభం

**పాడేరు నవంబర్ 12 సూర్యన్యూస్:** పట్టణంలో జిల్లా కలెక్టర్, పీవో ఆదేశాల మేరకు మంగళవారం నుండి పారిశుధ్య పనులు ప్రారంభం అయింది.ఇందులో భాగంగా మొదటి



రోజు స్థానిక శ్రీనివాస్ లాడ్జి ముందు చాలా రోజులు నుండి పేరుకుపోయిన వ్యర్థాలను సూపర్ సర్పంచ్ కొట్టగుళ్ళి సుబ్బారావు పర్యవేక్షణలో పూడిక తీత పనులు చేశారు.ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ... పట్టణమంతా పారిశుధ్య పనులు ప్రారంభం అయిందనీ, దీంతో పాటు రోజువారీ పారిశుధ్య పనులు కూడా యదావిధిగా చేస్తున్నామని , అయితే పట్టణ ప్రజలు కూడా చెత్త చెదరం ఇష్టమొచ్చినట్లు ఎక్కడ బడితే అక్కడ పడేస్తున్నారని , దీని వల్ల పట్టణమంతా పారిశుధ్య చెత్త కురుకుపోతుందని అన్నారు పొడిచేత్త. తడి చెత్త వేసేందుకు పంచాయతీ ద్వారా డెస్ట్ బీన్స్ ఇచ్చిన పూర్తి స్థాయిలో వినియోగించడం లేదని చైతన్యం తెచ్చుకొని పంచాయతీ కార్మికులకు సహకరించాలని కోరారు.



### గోరంట్ల నాలుగవ వార్డులో జోరుగా

# టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం

**గోరంట్ల నవంబర్ 12 సూర్య న్యూస్** రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ ఆదేశాల మేరకుగోరంట్ల పట్టణ కేంద్రంలోని నాలుగవ వార్డులో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి మండల కన్వీనర్ సోమశేఖర్ మాట్లాడుతూ సభ్యత్వ నమోదు తో ఐదు లక్షల వరకు ప్రమాద బీమా కల్పిస్తూ వారి కుటుంబానికి అండగా ఉంటుందని తెలుపుతూ టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం లో ప్రతి ఒక్కరూ భాగస్వాములై సద్వినియోగం చేసుకోవాలని సభ్యత్వ నమోదును నిర్వహించారు, సంక్షేమ పథకాలతో పాటు ప్రమాద భీమా తదితర ప్రయోజనాల పట్ల నాయకులకు కార్యకర్తలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలోమండల కన్వీనర్ సోమశేఖర్, పట్టణ కన్వీనర్ కక్కల రఘునాథ్ రెడ్డి, మైనారిటీ కార్యదర్శి అజంతుల్లా,బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గిరిధర్ గౌడ్, జిల్లా కార్యదర్శి బీరే వేణుగోపాల్ రాయల్, మహిళా నాయకురాలునాగమణి, వాల్మీకి సోము, ముని, ఐ టి డి పి శ్రీశైలం శ్రీనివాసులు, మామిడికాయల హరిప్రసాద్, చైతన్య, ఉస్మాన్ మాజీ వార్డు సభ్యులు,సోమశేఖర్,రఫిక్, నబి రసూల్, నబిసాబ్,బాబా వలి,సైఫుల్లా,జాఫర్ వలి,తదితరులు పాల్గొన్నారు.



### రైతుల ధాన్యం కొనుగోలు కేంద్రాలను

# జిల్లా అడిషనల్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**మహబూబాబాద్ నవంబర్ 12 సూర్య న్యూస్:** బయ్యారం మండలంలోని కొత్తపేట,బయ్యారం రైతు వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్ర సెంటర్లను మహబూబాబాద్ జిల్లా అడిషనల్ కలెక్టర్ లెనిన్ వత్సల టోపో మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రం సెంటర్లలో రైతులకు మౌలిక వసతులు మంచినీరు నీడ టాయిలెట్లు సౌకర్యాలు కల్పించి రైతులకు ఎక్కడ అసౌకర్యం కలగకుండా దాన్యం విక్రమ్ చేయాలని అధికారులను సూచించారు. ముందస్తు జాగ్రత్తగా అనుకోకుండా అకాల వర్షాలు,తుఫాన్ లు పడే అవకాశం ఉన్నందున, రైతులకు వరి ధాన్యంపై టార్పాలిన్ లు సమకూర్చి ధాన్యం తడవకుండా జాగ్రత్తలు పాటించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో తాహశీల్దార్ బి.విజయ ,వ్యవసాయ అధికారి రాంజీ , ఎంపీడీవో విజయలక్ష్మి,రైతు సహకారం సంఘం సిబ్బంది సిఇఓ,అపర్ణ ,సతీష్ ,సురేష్ ,రైతులు తదితరులు పాల్గొన్నారు.



## 13 న జరిగే మహా సత్సంగానికి అందరూ ఆహ్వానితులే..

ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి యస్ నారాయణరెడ్డి

**ప్రకాశం /గిద్దలూరు నవంబర్ 12 సూర్య న్యూస్** పట్టణంలోని అక్కిపుల్లారెడ్డి స్వగృహమునందు వేగనాటి ఓ సూరారెడ్డి బెస్తవారిపేట మండల అధ్యక్షులు చేతులమీదుగా గోడ పత్రాలు విడుదల చేయడం జరిగినది 13 వ తేదీ సాయంత్రం విజయవాడలోని బబ్బూరి గ్రౌండ్స్ పున్నమిఘాట్ భవానిపురం విజయవాడ నందు మహా సత్సంగం నిర్వహిస్తున్నారు. అందరూ ఆహ్వానితులేనని ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి య స్ నారాయణరెడ్డి సంఘ సేవకులు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్ట్ ఆఫ్ లివింగ్ వ్యవస్థాపకులు సద్గురువులు పరమ పూజ్య శ్రీ శ్రీ రవిశంకర్ గురూజీ హాజరై గానము జ్ఞానము ధ్యానము చేపిస్తారు పాల్గొనే ప్రతి ఒక్కరు ఆశీర్వాదాలు పొందాలన్నారు కనివిని ఎరుగని రీతిలో జరుగుతుంది గిద్దలూరు నుండి పాల్గొనే ఆర్ట్ ఆఫ్ లివింగ్ సభ్యులు ప్రజలు పాసుల కోసం ఈ సెల్ 9441932390 నెంబర్ కు ఫోన్ చేయాలని బి యస్ నారాయణ రెడ్డి తెలిపారు.




# ఆకస్మికంగా మద్యం షాపును తనీఖి చేసిన ఎస్ ఐ.రమేష్ బాబు

మద్యం తాగి అల్లరి చేస్తే తాటా తీస్తా

**సోమందేపల్లి నవంబర్ 12 సుర్య న్యూస్** మండల కేంద్రంలోని,వాల్మికి సర్కిల్ లో ఉన్న ప్రభుత్వ మద్యం షాపును తనీఖీ చేసారు ఎస్ ఐ రమేష్ బాబు,మంగళవారం మద్యం షాపును ఆకిస్మికంగ తనీఖి చేశారు.రోజు మద్యం ఎంత అమ్ముతున్నారు? సమస్యలు ఎమున్నాయని షాపు మేనేజర్ తో అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా మద్యం తాగి రోడ్లపైన పడుకున్న,వ్యాపారస్థులను ఇబ్బంది పెట్టిన ఉపేక్షించేది లేదని, గుడులు, మసీదులు, చర్చులు, పాఠశాల వంటి ప్రదేశాలలోగాని, వాటికి సమీపంలో గాని మద్యం తాగితే కేసులు నమొదు చేస్తామని మందు బాబులకు హెచ్చరిక జారీ చేసారు.ఈ తనీఖీలలో సిబ్బంది జగన్ నాయక్,చంద్రా పాల్గోన్నారు. కానీ అదే మద్యం షాపులు ఎక్సైజ్ శాఖ అధికారులు పర్మిషన్ ఇచ్చేటప్పుడు దేవాలయాల ఎదురుగా? దేవాలయాల పక్కన? విగ్రహాల పక్కన? ఇవ్వవచ్చా? అని గ్రామంలో సర్వత్ర విమర్శలు లేకపోలేదు. మరి సంబంధిత అధికారులు వీటికి సమాధానం చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందనని సర్వత్ర విమర్శలు లేకపోలేదు, ఏది ఏమైనాప్పటికీ సంబంధిత అధికారులే వీటికి సమాధానం చెప్పాలి మరి??వేచి చూద్దాం.



# సర్వసభ్య సమావేశం వాయిదా

**విడవలూరు నవంబర్ 12 సూర్య న్యూస్** విడవలూరు మండల ప్రజా పరిషత్ సర్వ సభ్య వాయిదా వేసినట్లు విడవలూరు ఎంపీడీవో నగేష్ కుమారి చెప్పారు. మంగళవారం నాడు సర్వసభ్య సమావేశం నిర్వహించగా అధికారులు పంచాయతీ కార్యదర్శులు హాజరుకాగా ప్రజా ప్రతినిధులు హాజరు కాకపోవడంతో సమావేశాన్ని జరపాలంటే కోరం లేకపోవడంతో సమావేశాన్ని వాయిదా వేసినట్లు ఎంపీడీవో తెలిపారు. తదుపరి సమావేశం ఎప్పుడు జరిపేది తెలియజేస్తామని అన్నారు.

## కెవిపిఎస్ మండల ప్రధాన కార్యదర్శిగా
# నరసింహులు ఎన్నిక

**నందవరం నవంబర్ 12సూర్య న్యూస్** కెవిపిఎస్ నందవరం మండల కార్యదర్శిగా నరసింహులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్ దేవసహాయం, ఎండి ఆనంద్ బాబు తెలియజేశారు. మంగళవారం నందవరం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో జరిగిన జనరల్ బాడీ సమావేశంలో వారు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఉన్న అన్ని గ్రామాలలో దళితులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంతోపాటు దళిత వాడల, అన్ని రకాల దళిత వృత్తిదారుల సమస్యల పరిష్కారం కోసం శక్తి వంచన లేకుండా కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. సమావేశం అనంతరం కెవిపిఎస్ నూతన మండల కార్యదర్శిగా నాగలదిన్నె నరసింహులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. సమావేశంలో కెవిపిఎస్ మండల నాయకులు జయరాజు, దేవరాజు, చిన్న రాజు, స్వామిదాసు, దేవదాసు, బొజ్జన్న, మార్క్ తదితరులు పాల్గొన్నారు.



# కుక్కల బెడద తొలగించేందుకు ఆదేశాలు

**ఇలాంటి సంఘటన జరగటం దురదృష్టకరం: ఎంపి కేశినేని శివనాథ్**

**ఎన్టీఆర్ బ్యూరో నవంబర్ 12 సూర్య న్యూస్** జగ్గయ్యపేట నియోజకవర్గం పెనుగంచిప్రోలు గ్రామంలో తుఫాన్ కాలనీలో వీధి కుక్కలు దాడిలో రెండేళ్ల బాలుడు ప్రేమకుమార్ మృతి చెందిన విషయం తెలిసి తీవ్ర దిగ్భ్రాంతికి గురి అయినట్లు విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ సోమవారం విడుదల చేసిన ప్రకటన లో తెలిపారు. మృతి చెందిన ప్రేమకుమార్ తల్లిదండ్రులకు తన సానుభూతి తెలియపర్చారు. ఇలాంటి సంఘటన జరగటం చాలా దురదృష్టకరమన్నారు. ఈ విషయం తెలిసిన వెంటనే మున్సిపల్ శాఖ పంచాయతీ అధికారులకు గ్రామాల్లో కుక్కల బెడద తొలగించాలని ఆదేశించారు. ఇక పై ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా వుండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. వెటర్నరీ జిల్లా వైద్యాధికారులతో సమిష్టి నిర్ణయం తీసుకుని చర్యలు తీసుకోవాల్సిందిగా ఎంపి కేశినేని శివనాథ్ కోరారు.



## అనంత జనసేనాని టిసి వరుణ్ కు
# అహుడ చైర్మన్ ఇవ్వడం హర్షనీయం

**నియోజకవర్గం జనసేన నేత వాసగిరి మణికంఠ**

**గుంతకల్లు/గుత్తి నవంబర్ 12 సూర్య న్యూస్ :** గుత్తి పట్టణం స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు గుంతకల్లు నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయ బాద్యుడు వాసగిరి మణికంఠ ఆధ్వర్యంలో పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనంతపురం – హిందూపురం అర్బన్ డెవలప్మెంట్ ఆధారిటీ చైర్మన్ పదవి టిసి వరుణ్ కు కేటాయించడం హర్షనీయమని నవసమాజ నిర్మాణానికి నడుంబిగించిన కొణిదెల పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా 15 సంవత్సరాలుగా సుదీర్ఘ రాజకీయ ప్రయాణం చేసినా ఉమ్మడి అనంతపురం జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు టిసి వరుణ్ నీ గుర్తించి అహుడా చైర్మన్ పదవిని ఇవ్వడం శుభ పరిణామం అని పేర్కొన్నారు. యువ నాయకుడిగా ప్రజా రాజ్యం పార్టీలో అడుగుపెట్టి రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించి 2019 ఎన్నికలలో అనంతపురం అర్బన్ ఎమ్మెల్యేగా పోటీ చేసి, ఓడిపోయిన కృంగిపోకుండా తర్వాత 2024 ఎన్నికల్లో సీటు ఇవ్వకపోయినా పవన్ కళ్యాణ్ ఆదేశాలను శిరసావహిస్తూ కూటమి విజయానికి దోహదపడి, మరి ముఖ్యంగా ఆయన విలాసవంతమైన జీవితాన్ని వదిలేసి ఎన్నో కష్టనష్టాలను భరించి, మరి వాటిని అధికమించి ఈరోజు అహుడా చైర్మన్ గా ఎన్నికవ్వడం మాకు ఎంతో సంతోషంగా ఉందని ముఖ్యంగా ఈనెల 14 వ తారీఖున ఉదయం 10:30 గంటలకు గుత్తి బాటలో సుంకులమ్మ ఆలయం నుండి వయా గుత్తి పట్టణం మీదుగా అనంతపురం పట్టణం వరకు భారీ ర్యాలీ నిర్వహిస్తున్నామని తెలుగుదేశం, బిజెపి, జనసేన కుటుంబ సభ్యులందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ గుత్తి మండల, పట్టణ అధ్యక్షులు పోతురాజుల చిన్న వెంకటేశులు, పాటిల్ సురేష్ జిల్లా కార్యక్రమాల నిర్వహణ కమిటీ సభ్యుడు పవర్ శేఖర్ గుత్తి సీనియర్ నాయకులు నాగయ్య రాయల్, అశ్వ నాగప్ప, అఖండు భాష, ధను, మిద్దె ఓబులేసు, హసన్, రమేష్ గుంతకల్ నాయకులు కసాపురం నంద, గాజుల రాఘవేంద్ర, సుబ్బయ్య, అమర్, సుంకర నాగరాజు, లారెన్స్ తదితరులు పాల్గొన్నారు.




## కనక శ్రీ ఆశ్రమము, కమ్యూనిటీ హాల్ కొరకు
# స్థలాన్ని కేటాయించాలి

**కురువ మాదాసి/మాదారి సంఘం డిమాండ్**


**హొళగుంద నవంబర్ 12 సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని స్థానిక సర్వే నంబరు 373 నందు గతంలో చూపిన విధంగా విస్తీర్ణం 0.30 సెంట్లు భూమిని కురువ మాదాసి మాదారి సంఘానికి మంజూరు చేయాలని స్థానిక కురువ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మంగళవారం తాలూకా ప్రధాన కార్యదర్శి పెద్దహ్యాట మల్లయ్య స్థానిక కురువ సంఘం నాయకులతో కలిసి తహసిల్దారు సతీష్ కు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలోని స్థానిక సర్వే నంబరు 373 లో గల 30 సెంట్ల స్థలాన్ని మండల మాదాసి మాదారి సంఘానికి కేటాయించాలని కోరారు. అలాగే ఈ స్థలంలో కురువ సంఘం తరఫున ఆశ్రమాన్ని అలాగే కమ్యూనిటీ హాలు ఏర్పాటు కోసం అలాగే సంఘ అభివృద్ధి కోసం అభివృద్ధి కార్యక్రమాలను మున్ముందు చేపడుతామని వారు తెలిపారు. కావున సంఘ అభివృద్ధికిని పరిగణన లోనికి తీసుకొని సదరు అధికారులు స్థలాన్ని కేటాయించి మాదాసి మాదారి కురువలకు చేయూతను అందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండల కురువ సంఘం కార్యదర్శి పంపావతి, నాయకులు గాదిలింగ, నెరనికి సోము, తదితరులు పాల్గొన్నారు.



## కష్టంతో కాకుండా ఇష్టపడి చదవండి
# అత్యున్నత శిఖరాలు అధిరోహించండి


**కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామి దేవస్థానం డిప్యూటీ కమిషనర్ వాణి ,గుంతకల్లు టూ టౌన్ సీఐ ఏపీ.మస్తాన్**

**గుంతకల్లు నవంబర్ 12 సూర్య న్యూస్ :** పట్టణంలోని శ్రీ సరోజినీ నాయుడు గర్ల్స్ హైస్కూల్ నందు జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని వ్యాసరచన పోటీలు మరియు డ్రాయింగ్ పోటీలు నిర్వహించడం జరిగింది. ఇందులో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి ఎస్.హరి ప్రసాద్ యాదవ్ సభా అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా పాల్గొన్న శ్రీ నెట్టి కంటి ఆంజనేయస్వామి దేవస్థానం డిప్యూటీ కమిషనర్ వాణి గుంతకల్లు రెండవ పట్టణ సీఐ ఏపీ మస్తాన్ మాట్లాడుతూ.... నేటి పోటీ ప్రపంచంలో చదువే ప్రతి ఒక సమస్యకు పరిష్కారం చూపుతుందని పట్టుదల ఏకగ్రత ఆత్మవిశ్వాసాలతో లక్ష్యసాధన వైపు దూసుకెళ్లినప్పుడే అత్యున్నత శిఖరాలు అధిరోహిస్తారని బట్టి చదువులకు స్వస్తి పలకాలని సృజనాత్మకంగా ఆలోచించాలని ముఖ్యంగా ఫేస్బుక్,వాట్సప్ సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సెయింట్ ఫీటర్ స్కూల్ , మాంటిసోరి స్కూల్ , విజ్ఞానజ్యోతి స్కూల్,ప్రతిభా వికాస్ స్కూల్, రైల్వే స్కూల్ అరుణ జ్యోతి స్కూల్, గర్ల్స్ హైస్కూల్, మిలీనియం స్కూల్ విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ పుట్ బాల్ అసోసియేషన్ స్పోర్ట్స్ కోఆర్డినేటర్ ఆర్ఎన్. శ్రీనివాస్, స్కూల్ విద్యా కమిటీ చైర్మన్ దామోదర్ ,జనవిజ్ఞాన వేదిక జిల్లా నాయకులు చంద్రశేఖర్, చిట్టిబాబు, వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




## ఎంపీడీవోలపై కలెక్టర్ కు ఫిర్యాదు-బి ఎస్ పి నాగరాజు

**రాయదుర్గం నవంబర్ 12 సూర్య న్యూస్** ఫీల్డ్ అసిస్టెంట్లను విధుల్లోకి తీసుకోవాలని అనంతపురం కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి చిందనూరు నాగరాజు రాయదుర్గం మండలంలో ఉపాధి హామీ పథకం కింద ఫీల్డ్ అసిస్టెంట్లుగా పనిచేస్తున్న కొంతమంది ఎస్సీ ఎస్టీ బీసీలను ఫీల్డ్ అసిస్టెంట్ లను కొంతమంది అధికారులు ఎంపీడీవో రిజైన్ చేయమని ఒత్తిడికి గురి చేయడం జరుగుతోందని నాగరాజు మండిపడ్డారు. హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చినప్పటికీ హైకోర్టు ఆదేశాలను తుంగలో తొక్కుతూ అధికార పార్టీకి తుత్తుగా వ్యవహరిస్తున్న ఎంపీడీవోల పై కలెక్టర్ చర్యలు తీసుకోవాలి ఫిర్యాదు చేశామన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్లను వెంటనే వర్క్ తగిన విధులు కేటాయించాలని కోరారు. హైకోర్టు ఉత్తర్వులు దిక్కరించినందుకు కోర్టు ధిక్కరణ చేసిన అధికారులపై హైకోర్టుకు వెళ్లి కోర్టు ధిక్కరణ కేసును నమోదు చేస్తామని హెచ్చరించారు. త్వరలో నిర్ణయము తీసుకోకపోతే ఉద్యమ రూపంలో సమాధానం చెబుతామని బహుజన సమాజ్ పార్టీ హెచ్చరిస్తున్నట్లు తెలిపారు.



## మార్కెట్ చెస్ కట్టకుండా వ్యాపారులు
# సరుకు తరలిస్ధే చర్యలు తప్పవు


**:వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి సుచిత్ర**

**మహబూబాబాద్ నవంబర్ 12 సూర్య న్యూస్:** ఇల్లందు వ్యవసాయ మార్కెట్ పరిదిలో వ్యాపారం చేసే వారు మార్కెట్ చెస్ ఫీజు చెల్లింపు లేకుండా ధాన్యం సరుకు అక్రమ రవాణా చేస్థే చర్యలు తప్పవని మార్కెట్ శాఖ కార్యదర్శి సుచిత్ర అన్నారు. మంగళ వారం బయ్యారం మండ లంలో వ్యవసాయ మార్కెట్ చెక్ పోస్టును ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం నకు చెస్ చెల్లించకుండా అక్రమ మార్గంలో రవాణా చేస్థూ పట్టు బడితే వారిపై మార్కెట్ శాక చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుందని అన్నారు. రైతు సరుకు ను వ్యాపారం చేసే గమనించాలని ,లైసెన్స్ వ్యాపారులకు ఈ విషయం తెలియచేసినప్పటికి వారు వక్రమార్గంలో సరుకును తరలిస్థున్నట్లు మాదృష్టికి వచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో చెక్ పోస్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ని మర్యాదపూర్వక కలిసిన
# నూతన జిసిసి చైర్మన్ కిడారి. శ్రావణ్ కుమార్

**పాడేరు నవంబర్ 12 సూర్య న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం నియమించబడిన గిరిజన కోఆపరేటివ్ ఆపరేషన్ చైర్మన్ నియమితులైన కిడారి శ్రావణ్ కుమార్ మంగళవారం విజయవాడ లో రాష్ట్ర విద్య శాఖ మాత్యులు నారా లోకేష్ బాబుని మర్యాదపూర్వకంగా కలిసి పూల బొక్కే ఇచ్చి దుస్సలువతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ తనకు అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తానని, జీసీసీ ని ప్రగతి పథంలో నడిపిస్తానని, గిరిజనులకు మరింత అండగా ఉంటానని, గిరిజనులకు ఆర్థికంగా ఎదగడానికి కృషి చేస్తానని జీసీసీ ఉత్పతులు అన్ని వర్గాలకు చేరువ చేయడానికి నా వంతు కృషి చేస్తానని, రాష్ట్రంలో 26 జిల్లాలకు జీసీసీ ముడి సరుకులు ఉత్పత్తి చేయడానికి ,జీసీసీ అభివృద్ధి బాటలో నడిపించడానికి నా వంతు కృషి చేస్తానానీ లోకేష్ బాబు తో స్పష్టం చేశారు.



## పుట్టినరోజు సందర్భంగా రక్తదానం

**ప్రొద్దటూరు నవంబర్ 12 సూర్య న్యూస్** పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో శాసనసభ్యులు నంద్యాల వరద రాజుల రెడ్డి పుట్టినరోజు సందర్భంగా రామాపురం బోనం గురివి రెడ్డి ఆధ్వర్యంలో రక్తదానం కార్యక్రమం చేపట్టారు. మూలవారి పల్లె బాలయ్య, పొట్టి పార్టీ సురేష్, శివ ప్రేమ్ తరుణ్ శ్యామ్ తదితరులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరెంట్ ఆనంద్ రావు , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## రైతులు వైరుశెనగ పంపిణీ కార్యక్రమము
# సద్వినియోగం చేసుకోండి- ఏ ఈ మహేంద్ర

**రాయదుర్గం నవంబర్ 12 సూర్య న్యూస్** రబి 2024 సంవత్సరమునకు సంబంధించి వేరుశనగ విత్తన పంపిణీ చేయడం జరుగుతుందని రైతులు సేవ కేంద్రాలను సంప్రదించి రిజిస్ట్రేషన్ చేయించుకోవాల్సి ఉంటుందని బుధవారం మహేంద్ర ఓ ప్రకటనలో పేర్కొన్నారు రాయదుర్గం పట్టణంలోని ఏ. ఈ మహేంద్ర మాట్లాడుతూ. రైతు సేవా కేంద్రానికి వెళ్ళినప్పుడు ఆధార్ కార్డు తీసుకొని రావాలని సూచించారు. అర్ధ ఎకర ఉన్న రైతుకు 30 కేజీల బ్యాగు ఒకటి ఒక ఎకరా ఉన్న రైతులకు 30 కేజీల బ్యాగులు రెండు మరియు ఎకరా పై పొలం ఉన్న రైతులకు 30 కేజీల బ్యాగులు మూడు రాయితీపై ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వ్యవసాయ శాఖ తరపున 40% రాయితీతో వేరుశనగ విత్తన పంపిణీ చేయడం జరుగుతుంది ఒక క్వింటాలు పూర్తి ధర 9600/- రూపాయలు 40 శాతం రాయితీ 3840/- రూపాయలు ఇక రైతు వాట 5760/- చెల్లించాల్సి వస్తుంది అని తెలిపారు.




## ఆరోపణలు వద్దు ఆధారాలతో
# ఫిర్యాదు చేయండి

**పామిడి నవంబర్ 12 సూర్య న్యూస్** పట్టణంలో ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రం నందు మంగళవారం శివ కార్తీక్ రెడ్డి ఆధ్వర్యంలో పాత్రికేయులు సమావేశం నిర్వహించారు అనంతరం శివ కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ కొంతమంది పామిడి పట్టణంలో మా ప్రభుత్వ వైద్యశాల పనిచేసే సిబ్బందిపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారు ఆరోపణలు కాదు ఆధారాలతో ఫిర్యాదులు తీస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది కచ్చితంగా శిక్షిస్తామన్నారు కామెడీ పట్టణంలో కొంతమంది ఏ మాత్రం దయ దక్షిణాన లేకుండా మా వైద్య సిబ్బందిపై అనవసరంగా కలెక్టర్ కు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేస్తూ మా సిబ్బందిపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు ఇలాంటివి చేస్తే మీకు మంచిది కాదు మా వైద్య సిబ్బంది ఎక్కడ గాని డబ్బులు తీసుకుని వైద్యం చేస్తున్నట్లు సర్టిఫికెట్లు చేస్తున్నట్లు నిరూపిస్తే వారిపై చర్యలు తీసుకుంటాము గాని ఇప్పటికైనా లేనిపోని ఆరోపణలు మానుకొని పనిచేసే వైద్య సిబ్బందికి సహకరించండి తెలియజేశారు ఈ కార్యక్రమంలో డాక్టర్స్ మహేష్,కమలాదర్ ,రార్ఘువ,కిరాణ్ మాయి తదితరులు పాల్గొన్నారు.



# కార్యకర్తలకు అండగా వుండే పార్టీ వైయస్ఆర్ పార్టీ బుట్టా రేణుక

**నందవరం నవంబర్ 12సూర్య న్యూస్ :** కార్యకర్తలకు అండగా వుండే పార్టీ వైయస్ఆర్ పార్టీ అని,వైయస్ఆర్ సిపి ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇన్చార్జ్ ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆనాడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పార్టీ బలోపేతానికి కృషి చేసిన వైయస్ఆర్ సిపి వార్డు కన్వినర్/గృహ సారదుల శ్రేయస్సు కొరకు 5 లక్షల రూపాయల భీమాని కన్వినర్/గృహ సారదుల పేరున భీమా చెయ్యడం జరిగిందిని. అన్నారు. అందులో భాగంగానే ముగతి గ్రామ వైయస్ఆర్ సిపి గృహ సారథి సత్య రెడ్డి గారు అనారోగ్యంతో 26.02.2024 తేదిన మృతి చెందిన సత్య రెడ్డి కుటుంబ సభ్యుల ఖాతాలో 5 లక్షల రూపాయలు భీమా నగదు జమ కావడం జరిగిందని తెలిపారు. అందుకే సత్య రెడ్డి కుటుంబసభ్యులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి కి ధ్యవాదములు తెలిపారు. బుట్టా రేణుక కు మంగళవారం పార్టీ కార్యాలయంలో ముగతి గ్రామానికి చెందిన వైయస్ఆర్ సిపి గృహ సారథి సత్య రెడ్డి సతీమణి సామేశ్వరమ్మ, కుమారుడు హరికృష్ణ పార్టీ కార్యాలయం నందు వైయస్ఆర్ సిపి ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇన్చార్జ్ బుట్టా రేణుక కు శాలువా కప్పి పోష్పగుచ్చం ఇచ్చి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్ర్యమంలో నియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షులు వీరుపాక్షీ రెడ్డి, మాజి ఎల్ ఎల్ సి డైరెక్టర్ గడ్డం నారాయణ రెడ్డి,నందవరం మండల వైయస్ఆర్ సిపి పార్టీ ప్రధాన కార్యదర్శి పేట శ్రీనివాస్ రెడ్డి,పొనకలదిన్నె సర్పంచ్ నాగరాజు,రాఘవరెడ్డి,తారక్,ఉరుకుందప్ప,సోమనాథ్,నాయక ులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## పార్టీ కోసం ప్రాణం ఉన్నంతవరకు పనిచేస్తా

**మాజీ ఎంపీటీసీ నల్లబోతుల శ్రీనివాసులు**

**పామిడి నవంబర్ 12 సూర్య న్యూస్** తెలుగుదేశం పార్టీ స్థాపించినప్పటి నుంచి ఇప్పటివరకు తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం అధికారంలో ఉన్న ప్రతిపక్షంలో ఉన్న పార్టీ కోసం పని చేస్తామని మాజీ ఎంపీటీసీ నల్లబోతుల శ్రీనివాసులు మంగళ వారం 18 వ వార్డు నందు గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యుడు గుమ్మలూరు జయరాం మండల ఇన్చార్జి ఈశ్వర్ ఆదేశాల మేరకు 18 వ వార్డు నందు స్వంత ఖర్చులతో 50 సభ్యత్వ నమోదు చేయించారు. అనంతరం నల్లబోతుల శ్రీనివాసులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న ప్రతిపక్షంలో ఉన్న ప్రాణం ఉన్నంతవరకు తెలుగుదేశం పార్టీలో కొనసాగడం ఖాయం గతంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు చేయించుకోవాలంటే ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కార్యకర్తలు చాలా ఇబ్బందులు పడ్డారు ఇప్పుడు అధికారం వచ్చిన తర్వాత ఎంతో ఉత్సాహంగా ముందుకు వచ్చి సభ్యత్వ నమోదు చేయించుకుంటున్నందుకు చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 18వ వార్డు సభ్యులు కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



### ఎంటీవో లోన్స్ ని సీకేసీసీ లోన్ కి మార్చుటకు

## ఋణం మంజూరు చేయండి

**ఖమ్మం డీసీసీబీ చైర్మన్ కి వినతిపత్రం అందజేసిన సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి**

**మహబూబాబాద్ నవంబర్ 12 సూర్య న్యూస్:** ఖమ్మం జిల్లా సెంట్రల్ బ్యాంకులో మంగళవారం డీసీసీబీ చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర్ రావు ని కలిసి ఎం.టీ.వో లోన్స్ ని సీకేసీసీ లోన్ కి మార్చుటకు ఋణం మంజూరు చేయాలని బయ్యారం సింగిల్ విండో చైర్మన్ మూల మధుకర్ రెడ్డి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఓవర్ డ్యూ అయినా లోన్లను సీకేసీసీ లోన్ క్రిందకు హార్హులైన సభ్యులను మార్చుటకు కొంత ఋణం మంజూరు చేశారు.కానీ ఆ సమయంలో రైతులెవ్వరు ముందుకు రాలేదని ప్రస్తుతం బయ్యారం సంఘంలో డైరీ లోన్స్ 44 మంది రైతులకు 47,31,410/- ఓవర్ డ్యూ అప్పు ఉందని, టూ వీలర్ లోన్స్ 94 మంది రైతులకు 72,94,157/- ఓవర్ డ్యూ అప్పు ఉందని, ఎల్.టీ లోన్స్ 23 మంది రైతులకు 14,47,661/- ఓవర్ డ్యూ అన్నీ లోన్స్ కలిపి మొత్తం అప్పు 1,34,73,228/- ఓవర్ డ్యూ ఉన్నందున రైతులు తిరిగి వారి లోన్లను సికేసిసి లోన్లకు మార్చుకొనుటకు ముందుకు వస్తున్నారు. కాబట్టి సెంట్రల్ బ్యాంకు నుండి కొంత ఋణం మంజూరు చేయాలని కోరారు.వారితో పాటు సంఘ సీఈవో ఉన్నారు.



### దళిత నాయకునికి కూతురు వివాహానికి తాళి పట్టుబట్టలు మరియు

## ఆర్థిక సహాయం చేసిన రంగయ్యదంపతులు

**మాదిగ బిడ్డలు మా ఇంటి ఆడపడుచులు - విజయలక్ష్మి**

**మాల మాదిగలమధ్య పరస్పర సహాయ సహకారాలు చాలా అవసరం - రంగయ్య**

**ఎమ్మిగనూరు నవంబర్ 12 సూర్య న్యూస్** పట్టణం లో దళిత నాయకుడు రంగన్న అలియాస్ అంథోని కూతురు వివాహానికి సమతా సైనిక్ దళ్ రాష్ట్ర అధికార ప్రతినిధి రంగయ్య దంపతులు కలిసి పట్టుబట్టలు మరియు తాళిబొట్టు కొంత నగదు ని ఇచ్చి శు భాకాంక్షలు తెలిపారు. ప్రతీ దళిత బహుజనులకు సమతా సైనిక్ దళ్ ఎప్పుడు అండగా ఉంటుంది అని తెలిపారు.బాబాసాహెబ్ సహాయం గా పేదలను ఆదుకోవడం చాలా సంతోషం గా ఉందని రంగయ్య గారు తెలిపారు. ఆంథోనీ అలియాస్ రంగన్న దళిత పోరాటాలలో నిత్యం ఉండే మంచి వ్యక్తి అని కొనియాడారు.మాదిగలు మా ఇంటి ఆడపడుచులుగా భావిస్తాం అని సమతా సైనిక్ దళ్ మహిళా కన్వీనర్ విజయలక్ష్మి తెలిపారు. పరస్పరం మాల మాదిగలు ఒకరికి ఒకరు అన్యోన్యత తో సహాయ సహకారాలు అందించుకునే సంప్రదాయం ఇలాగే మన దళితులలో కొనసాగాలని ఆశించారు.కార్యక్రమం లో సీనియర్ నాయకులు కనకవీడు నాగప్ప, పేటయ్య, రాయలసీమ నాయకులు మల్లేష్ పరమేష్ జిల్లా నాయకులు నల్లన్న బలరాం రాముడు పాల్గొన్నారు.





### గ్రంథాలయ వారోత్సవాలను

## విజయవంతం చేయండి

**రుద్రవరం నవంబర్ 12 సూర్య న్యూస్** రుద్రవరంలోనిగ్రంథాలయంలో ఈనెల 14 నుంచి 20 వరకు జరిగే 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను విజయవంతం చేయాలని గ్రంథాలయ అధికారి జి సౌరెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ బాలల దినోత్సవం రోజు అయిన నవంబర్ 14న జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభమవుతాయ న్నారు. 15న పుస్తక ప్రదర్శన, మాదక ద్రవ్యాల పై అవగాహన, పుస్తక పఠనం ప్రాముఖ్యత ,16న గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్న ప్రముఖులు యస్. ఆర్. రంగనాధన్, పాతూరి నాగభూషణం, అయ్యంకి వెంకటరమణయ్య తదితరులను స్మరించుకోవడం, 17న కవి సమ్మేళనాలు, సెమినార్లు రచయితల సందేశాలు ఉంటాయన్నారు.18న విద్యార్థినీ, విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాస రచన, వక్తృత్వ, క్విజ్, క్రీడల పోటీలు నిర్వహిస్తామన్నారు.19న మహిళలకు వివిధ కార్యక్రమాల్లో పోటీలు నిర్వహించుట రంగవల్లిక, అల్లికలు నిర్వహిస్తామన్నారు. 20న డిజిటల్ గ్రంథాలయాల పై విద్యార్థులకు అవగాహన, సామూహిక స్వీయ పఠనం, గ్రంథాలయాల వారోత్సవాల ముగింపు వేడుకలు ఉంటాయన్నారు. పాఠకులు, ప్రజలు, అధికారులు గ్రంథాలయ వారోత్సవాలను విజయవంతం చేయాలని ఆయన కోరారు.



# అభివృద్ధి సంక్షేమాల సమతుల్యం ఆర్థిక వ్యవస్థకు కొత్త ఊపిరులూదేలా బడ్జెట్

**ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను**

**ఎన్టీఆర్ బ్యూరో నవంబర్ 12 సూర్య న్యూస్** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ సారధ్యంలో ఏర్పడిన కూటమి ప్రభుత్వంలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశ పెట్టిన బడ్జెట్ పై సామినేని ఉదయభాను మాట్లాడుతూ రాష్ట్ర పునర్ నిర్మాణం, ఆర్థిక వ్యవస్థకు కొత్త ఊపిరులూదడమనే ద్విముఖ వ్యూహంతో 2024-25 బడ్జెట్‌కు రూపకల్పన చేసిందని ఏపీని అభివృద్ధి వైపు నడిపించాలన్న అఖిలాంధ్ర ప్రజల ఆశలు నింపే సదాశయంతో పక్కా లెక్కలతో పటిష్టమైన ప్రణాళికలతో 6 కోట్ల ఆంధ్రుల భవిష్యత్ ను బంగారుమయం చేసే సిసలైన కార్యాచరణతో భవిష్యత్తు పై ఆశలు చిగురింపజేస్తూ జనరంజకంగా బడ్జెట్‌ను తీర్చిదిద్దిందని ప్రజా రాజధాని అమరావతి నిర్మాణానికి బడ్జెట్‌లో ఇతోధికంగా నిధులిచ్చిన ప్రభుత్వం వడివడిగా పనులు సాగేందుకు బాటలు పరిచింది. కేంద్రం ఇస్తున్న రూ.15,000ల కోట్ల నిధుల గురించి ప్రస్తావించడం హర్షణీయం. ప్రజా సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ రూ.70,000ల కోట్ల కేటాయింపులలో కూటమి ప్రభుత్వ హామీలలో మేనిఫెస్టోలో ప్రకటించిన తల్లికి వందనం పథకానికి రూ.6487 కోట్లు కేటాయించింది. ప్రతి మహిళకు



నెలకు రూ.1500 ఇస్తామన్న హామీ అమలుకు రూ.3341కోట్లు కేటాయించింది. షెడ్యూల్ కులాల సంక్షేమం కోసం రూ.18,497కోట్లు, షెడ్యూల్ తెగల కోసం రూ.7557కోట్లు, బీసీ సంక్షేమానికి రూ.39,007కోట్లు, అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమానికి రూ.4376కోట్లు కేటాయించారని. అలాగే, అత్యంత ప్రాధాన్యత రంగమైన వ్యవసాయానికి రూ.43,402 కోట్ల భారీ మొత్తంతో వ్యవసాయ బడ్జెట్‌ను రైతులకు ఉపయోగ పడే విధంగా జలవనరుల శాఖకు రూ.16,705కోట్ల కేటాయింపు చేయగా, గ్రామ స్వరాజ్య కలలను నిజం చేస్తూ పంచాయితీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖలకు రూ.16,739కోట్లను కేటాయించారు. ఇల్లు లేని పేదలకు కొరకు గృహనిర్మాణానికి ఈ బడ్జెట్ లో రూ.4012 కోట్లు కేటాయింపు జరిగాయని. ఆరోగ్య శాఖకు ఎన్నడూ లేని విధంగా రూ.18,421 కోట్లు కేటాయింపు చేసి వైద్య రంగానికి కొత్త ఊపిరి తీసుకువచ్చారని. ఆంధ్ర రాష్ట్రంలోని ప్రతి వర్గాన్ని సంతృప్తి పరిచే విధంగా, ప్రతి ప్రభుత్వ శాఖకు కేటాయింపులు జరిగిన ఈ బడ్జెట్ అసలైన ప్రజా బడ్జెట్ అని ఒక ప్రకటనలో తెలిపారు.

### పశువులను తనిఖీ చేసిన

## పశు గణన అధికారులు

**రాయదుర్గం నవంబర్ 12 సూర్య న్యూస్** 21వ అఖిల భారత పశు గణన కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ ఉరవకొండ డాక్టర్ జి వెంకటేష్ పేర్కొన్నారు మంగళవారం రాయదుర్గం మండలంలోని 74 ఉడేగోళం గ్రామం. వద్రహొన్నూర్, ఆవులదట్ల మరియు మారేంపల్లి గ్రామాలను సందర్శించి తనిఖీ చేశారు. పశు గణన చేసే అధికారులు పశువుల జాతులు మరియు వయసు తప్పులు లేకుండా సరిగా గుర్తించి రాయాలన్నారు. ఎన్యుమరేటర్లు కనీసం రోజు 20 గృహాలను సందర్శించి పశుగణన ని ఆన్లైన్ నందు అప్లోడ్ చేయవలెను అని ఆదేశించారు. పశుగనన జరపడం ద్వారా బడ్జెట్ వివిధ పథకాలను రూపొందించవచ్చు అని తెలిపారు. ఆవులదట్ల హాస్పిటల్ ను, 74 ఉడే గోళం రైతు సేవా కేంద్రాన్ని, పశు వ్యాధి నిర్ధారణ కేంద్రాన్ని పూర్తి తనిఖీ చేశారు. ఈ సంద్భంగా ఆయన మాట్లాడుతూ గడ్డి పెంపక క్షేత్రాల కోసం దరఖాస్తులను ఆహ్వానించమని పశువైద్య సిబ్బందిని ఆదేశించారు. ఆధార్కార్డ్, జాబ్ కార్డు, 1బి అడంగల్, బ్యాంక్ పాస్బుక్, రేషన్ కార్డు 5 ఎకరాల లోపు ఉన్న రైతులు, ఎస్సీ. ఎస్టీ. వారు 5 ఎకరాల లోపు ఉన్న వారు కనిష్టంగా 10 సెంట్ల నుంచి గరిష్ఠంగా 50సెంట్ల వరకు ఉపాధిహామీ పథకం ద్వారా పశుగ్రాస క్షేత్ర లను పెంచుకోవచ్చు. అన్నారు అప్లికేషన్ ను మండల పశువైద్యాధికారి కి ఇవ్వాలని తెలియజేశారు. ఈ పశుగ్రాసం క్షేత్ర పెంపక పథకాన్ని మరియు 21 వ అఖిల భారత పశుగనను అందరు పాడి రైతులు, గొర్రెల కాపర్లు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ నగలింగేశ్వర రెడ్డి , పశువైద్యులు డాక్టర్ నవీన్ కుమార్, డాక్టర్ శిరీష, డాక్టర్ సూర్యనారాయణ రెడ్డి మరియు పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## నేత్రదానం చేసిన రాంపర్తి సైదులు

**మణుగూరు నవంబర్ 12 సూర్య న్యూస్:** పట్టణంలోని ఐలమ్మ నగర్ కు చెందిన రిక్షా కార్మికుడు రాంపర్తి సైదులు (40) అనారోగ్యంతో మంగళవారం ఉదయం మృతి



చెందారు. కుటుంబ సభ్యులు లయన్స్ క్లబ్ ఆఫ్ మణుగూరు అధ్యక్షులు, జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ నలగట్ల సత్యప్రకాష్ కు సమాచారం అందించడంతో వెంటనే భద్రాచలం ఏరియా హాస్పిటల్ వైద్యులను సంప్రదించారు. కుటుంబ సభ్యుల అనుమతితో సంబంధించిన వైద్యులు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఐ బాల్స్ కలెక్ట్ చేసుకున్నారు. మరణించి నేత్రదానం చేసిన ఆయనకు లయన్స్ క్లబ్ తరుపున ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. అనంతరం కుటుంబ సభ్యులకు దహన సంస్కారాల కోసం లయన్స్ క్లబ్ ఆఫ్ మణుగూరు అధ్యక్షులు సత్యప్రకాష్ రూ.2 వేలు, మేము సైతం మిత్ర మండలి చారిటబుల్ ట్రస్ట్ సంస్థ రూ.3 వేలు ఆర్థిక సాయం అందించి సంతాపం తెలిపారు.

## క్రీడా పోటీలకు ఏర్పాటు సిద్ధం చేశాం

**ప్రిన్సిపాల్ జస్మిత్ కౌర్**

**కర్నూలు స్పోర్ట్స్ నవంబర్ 12సూర్య న్యూస్** బాలల దినోత్సవ సందర్భంగా ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో అంతర్ పాఠశాలల క్రీడా పోటీలకు సంబంధించి ఏర్పాట్లు సిద్ధం చేశామని ఆ స్కూల్ ప్రిన్సిపాల్ జస్మిత్ కౌర్ తెలిపారు. చిన్న టేకూరు వద్ద ఉన్న ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ లో ఏర్పాటు చేసిన ఆర్గనైజింగ్ కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడారు. జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ సహకారంతో పాఠశాల విద్యార్థులకు ఫుట్ బాల్, చెస్, హ్యాండ్ బాల్, రైఫిల్ షూటింగ్, వాలీబాల్, త్రో బాల్ క్రీడాంశాల్లో పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 13వ తేదీన ఫుట్బాల్, చెస్ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే 14వ తేదీన హ్యాండ్ బాల్, రైఫిల్ షూటింగ్, త్రో బాల్ , వాలీబాల్ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విజేతలకు ట్రోఫీలతో పాటు ప్రోత్సాహ బహుమతులను అందజేసి ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు రామాంజనేయులు మాట్లాడుతూ క్రీడల పట్ల బాలలను ఆసక్తి కలిగించే విధంగా ఈ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.



### నియోజక శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు

## పుట్టినరోజు వేడుకలు

**దేవరపల్లి నవంబర్ 12 సూర్య న్యూస్** 14న తేదిన గోపాలపురం నియోజకవర్గ శాసనసభ్యులు మద్దిపాటి వెంకట రాజు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడానికి వచ్చే వారెవరు కూడా దయచేసి ఎటువంటి గిఫ్ట్స్/బహుమతులు తీసుకురావద్దని మనవి. దయచేసి వచ్చిన గౌరవ ఎమ్మెల్యే ఆశీర్వదించి, ఏర్పాటు చేయబడిన విందుని స్వీకరించి వెళ్ళవలసిందిగా మనవి.



### నేడు ఉమ్మడి కర్నూలు జిల్లా వ్యాప్తంగా నాలుగు కేంద్రాలలో

## మంగళ కైసిక ద్వాదశి వేడుకలు

**గోవిందుడు అందరివాడు అని తెలుపుటకే మంగళకైశిక ద్వాదశి వేడుకలు**

**నంద్యాల నవంబర్ 12సూర్య న్యూస్** భగవంతుడు జాతి, కుల, మత, వర్ణ, వర్గ, లింగ, ప్రాంత భేదాలకు అతీతుడని, ఆయన భక్త సులభుడని, నిర్మలమైన హృదయం ఎక్కడ ఉంటుందో అక్కడ ఉంటాడని తెలుపుటకే తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో మంగళకైశిక ద్వాదశి వేడుకలు నిర్వహిస్తున్నదని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి తెలిపారు. ఉమ్మడి కర్నూలు జిల్లా వ్యాప్తంగా నంద్యాల మండలం పొన్నాపురం, ఆళ్ళగడ్డ ఎస్సీ కాలనీ, గూడూరు ఎస్సీ కాలనీ, కల్లూరు మండలం పర్ల లోని ఎస్సీ కాలనీలలో బుధవారం ఉదయం 9 గంటల నుండి శ్రీ వేంకటేశ్వర స్వామి హోమం, సహస్రనామార్చన, నామ సంకీర్తన, మాల దాసరి వృత్తాంతం కధాగానం, భక్తులందరికీ తీర్థ ప్రసాద వినియోగం మొదలైన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.



# రైతుకు అదనపు అదాయంతోనే సుస్థిరత

**జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్**

**పాడేరు నవంబర్ 12సూర్య న్యూస్:** రైతుకు అదనపు ఆదాయంతోనే సుస్థిరత ఉంటుందని, ఆ దిశగా ప్రభుత్వ, ప్రైవేటు, స్వచ్ఛంద సంస్థలు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ సూచించారు. మంగళవారం స్థానిక పిఎంఆర్ సి సమావేశ మందిరంలో జరిగిన సెల్లర్స్ అండ్ బయ్యర్స్ మీట్ లో ముఖ్య అతిథిగా పాల్గొన్న కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి రైతు ఎఫ్ పిఓ లో చేరాలని తద్వారా రైతు శక్తి పెరుగుతుందని, సమైక్యంగా ఉంటె వారు అనుకున్న ధర సాధించగలరని పేర్కొన్నారు. వ్యవసాయ రంగంలో సౌకర్యాలు కల్పిస్తున్నప్పటికీ మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించట్లేదన్నఅపవాదు ఉందని దానిని రూపుమాపాలని, మధ్యవర్తుల ప్రమేయాన్ని అరికట్టాలని సూచించారు. జిల్లాలో మూడు వేల ఎఫ్ పి ఓలు ఉన్నాయని, రైతులు ఎఫ్ పి ఓలుగా ఏర్పడాలని సూచించారు. మంచి ప్రణాళికలుతో ఎఫ్ పిఓలు విజయవంతంగా సాగాలని, అందుకు స్టేక్ హోల్డర్స్ సహకరించాలని కోరారు. ఎఫ్ పిఓ లు బయ్యర్స్ మార్కెట్ గా కాక సెల్లర్స్ మార్కెట్ గా ఎదగాలని అప్పుడే పంట బాగా నాణ్యవంతంగా పండించ



గలరని తెలిపారు. ప్రతి రైతు ఒక పారిశ్రామికవేత్తగా ఎదగాలని ఆకాంక్షించారు. రైతు ఆదాయమే ముఖ్యమని అందుకు అన్ని విధాల సహకరిస్తామని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమములో పెరటి కోళ్ళు, వివిధ వ్యవసాయ మరియు అనుబంధ ఉత్పత్తులు, మార్కెట్ ట్రెండ్‌లు, మరియు విలువ అందించే ఉత్పత్తుల గురించి వివిధ కొనుగోలుదారులతో చర్చించడంతో పాటు వివిధ కొనుగోలు దారులు, అమ్మకముదారులు/ఆఫ్ పి ఓ ల మధ్య పలు ఒప్పందాలు జరిగాయి. ఈ కార్యక్రమం రైతుల ఆదాయాన్ని పెంచడానికి, సమర్థవంతమైన మార్కెట్ లింకేజీలను సృష్టించడానికి గల అవకాశాలను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషించింది. ఈ కార్యక్రమంలో హైఫర్ ఇంటర్నేషనల్ ప్రోగ్రామ్ డైరెక్టర్ డా. కట్టా శ్యాం, వ్యవసాయ, ఉద్యాన శాఖల జిల్లా అధికారులు ఎస్ బి ఎస్ నంద్, పి. రమేష్ కుమార్ రావు, డ్వామా పిడి ఎం. శివయ్య, నవజీవన్ సంస్థ అధ్యక్షులు సహదేవయ్య, వివిధ ప్రాంతాల నుండి పలువురు రైతులు, కొనుగోలుదారులు, ఆఫ్ పి ఓ లు మరియు ఎన్జిఓస్ లు పాల్గొన్నారు.

సూర్య
బుధవారం 13 నవంబర్, 2024

### 71వ అఖిలభారత సహకార వారోత్సవాలు

# విజయవంతంగా నిర్వహించండి

**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

**కర్నూలు నవంబర్ 12 సూర్య న్యూస్** జిల్లాలో 71వ అఖిలభారత సహకార వారోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా







సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో 71వ అఖిలభారత సహకార వారోత్సవాలు" వాల్ పోస్టర్లను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో "71వ అఖిలభారత సహకార వారోత్సవాలు" నవంబర్ 14 నుండి 20వ తారీకు వరకు నిర్వహించు కుంటున్నామన్నారు. వికసిత్ భారత్ నిర్మాణంలో సహకార సంఘాల పాత్ర ఎంతో ముఖ్యమన్నారు. నవంబర్ 14 న సహకార మంత్రిత్వ శాఖ యొక్క కొత్త కార్యక్రమాల ద్వారా ఉద్యమమును బలోపేతం చేయు కార్యక్రమాలు,15 న సహకార సంఘాలలో నూతన ఆవిష్కరణలు, సాంకేతికత మరియు సుపరిపాలన కార్యక్రమాలు, 16 న వ్యవస్థాపకత, ఉపాధి కల్పన మరియు నైపుణ్య అభివృద్ధిని పెంపొందించడంలో సహకార సంఘాల పాత్ర కార్యక్రమాలు, 17 న సహకార సంస్థలు వ్యాపార ప్రయోజత సంస్థలుగా రూపాంతరం కార్యక్రమాలు, 18 న సహకార సంఘాల మధ్య సహకారాన్ని పెంపొందించుట కార్యక్రమాలు,19 న మహిళలు, యువత మరియు బలహీన వర్గాల కొరకు సహకార సంఘాలు కార్యక్రమాలు, 20 న సుస్థిర అభివృద్ధి లక్ష్యసాధనలో మరియు మెరుగైన ప్రపంచన్ని నిర్మాణములో సహకార సంఘాల పాత్ర తదితర కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య,డిసిఓ రామాంజనేయులు, సీఈవో విజయ్ కుమార్,డివిజనల్ కోఆపరేటివ్ అధికారి జఫ్రిన్, సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## 108 మంది మహిళలతో భగవద్గీత పారాయణం

**జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన ఆర్యవైశ్య సేవా సంఘం అధ్యక్షులు కొత్త కొండబాబు**

**కాకినాడ బ్యూరో /జగ్గంపేట నవంబర్ 12 సూర్య న్యూస్** పవిత్ర కార్తీక మాసం ఏకాదశి పురస్కరించుకుని జగ్గంపేట శ్రీ రుక్మిణి సమేత రాజగోపాల స్వామి ఆలయంలో యతి



రాజమండలి జగ్గంపేట శాఖ ఆధ్వర్యంలో 108 మంది మహిళలు భగవద్గీత పారాయణం నిర్వహించారు. ముందుగా జగ్గంపేట ఆర్య వైశ్య సేవా సంఘం అధ్యక్షులు కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు) మాధురి రత్న ఆండాలు దంపతులచే జ్యోతి ప్రజ్వలన చేసి గీతా పారాయణం ప్రారంభించారు. ఉదయం నుండి భక్తులు ఆలయానికి పోటెత్తి దీపారాధన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పవిత్ర కార్తీక మాసం పురస్కరించుకుని ఏకాదశి పర్వదినం సందర్భంగా 108 మంది మహిళల చే భగవద్గీత పారాయణం నిర్వహించామని అన్నారు. అనంతరం భక్తులందరికీ తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో కొత్త కొండబాబు, మానేపల్లి బంగార్రాజు, కొత్త నాగ పండు, ముమ్మిడివరపు సురేష్, బండా రంగ, కొత్త చంద్రిక, బొండా సుభద్ర, మానేపల్లి స్వాతి, ధారా లక్ష్మి, అధిక సంఖ్యలో మహిళలు భక్తులు పాల్గొన్నారు.

### విద్యార్థులు సత్ప్రవర్తనతో,విధ్యాభివృద్ధిలో

## మంచిగా రాణించాలి

**-ఎస్సై బాల నరసింహులు**

**హొళగుంద నవంబర్ 12 సూర్య న్యూస్:** విద్యార్థులు విద్యాభివృద్ధి తో పాటు సత్ప్రవర్తనతో అన్ని విషయాలలో మంచిగా రాణించాలని ఎస్సై బాల నరసింహులు



అన్నారు. ఈ సందర్భంగా మంగళ వారం ఆయన స్థానిక కస్తూర్బా గాంధీ గురుకుల బాలికల పాఠశాలను సందర్శించి విద్యార్థులకు విద్య మరియు తల్లిదండ్రుల పట్ల విద్యార్థులు ఏ విధంగా ఉండాలి అన్న విష యంపై విద్యార్థులకు అవగా హనను కల్పించారు. విద్యార్థులు చదువు యొక్క ప్రాధాన్యతను తెలుసుకోవాలని అలాగే భవిష్యత్తు బాగుండాలంటే విద్యార్థులు మంచి అలవాట్లతో పాటు వారి తల్లిదండ్రులు, గురువుల పట్ల ప్రేమ, సద్భావన సద్భావం తదితర అంశాలతో, సమాజం పట్ల మంచి భావనను కలిగి ఉండాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. అలాగే పిల్లల భవిష్యత్తు బాగుండాలని మాత్రమే తల్లిదండ్రులకు ప్రేమ బాధ కష్టంగా ఉన్న కూడా వారు తమ పిల్లల భవిష్యత్తును ఆలోచించి ఇంటికి దూరంగా హాస్టల్లో ఉంచి వారికి మంచి నడవడిక మంచి విద్య అందేలా వారికి దూరంగా ఉండి చదువు చదివించేలా చర్యలు తీసుకుంటారని, ప్రతి ఒక్కరూ చదువుపై ధ్యాస ఉంచి బాగా చదువుకొని తల్లిదండ్రుల కష్టాన్ని మరిచి పోయి గర్వంగా చెప్పుకునేలా మంచి అలవాట్లు మంచి ఉత్తీర్ణతను సాధించి ఉన్నత స్థాయికి ఎదగాలని విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థుల కొరకు తల్లిదండ్రులు పడే కష్టం గురించి అర్థమయ్యేలా విద్యార్థులకు వివరించారు. అదేవిధంగా గుడ్ టచ్ మరియు బ్యాడ్ టచ్ ల భావనను గూర్చి విద్యార్థులకు వివరించటంతో పాటు పరీక్షలలో మంచి మార్కులు సాధించి విద్యార్థిలు ఉన్నత లక్షణాలతో లక్ష్యాలను సాధించాలని అలాంటి వారికి తమ వంతుగా ప్రోత్సాహక బహుమతులతో పాటు వారికి మంచి ప్రోత్సాహాన్ని కూడా అందివ్వటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల ఎస్ఓ,ఉపాధ్యాయునిలు,విద్యార్థినీలు, మరియు సిబ్బంది పోలీసులు పాల్గొన్నారు.

## తిరుమలగిరి దేవస్థానంలో వేలం పాటలు వాయిదా

**జగ్గయ్యపేట నవంబర్12 సూర్యన్యూస్** మండలంలోని తిరుమలగిరి గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానములకు సంబంధించిన వివిధ లైసెన్స్ హక్కులకు




మంగళవారం ఉదయం వేలం పాటల కోసం నిర్ణయించారు. అయితే నందిగామ డివిజన్ దేవదాయ శాఖ ఇన్స్పెక్టర్ పవన్ కళ్యాణ్ సమక్షంలో బహిరంగ వేలం నిర్వహించగా ఏ ఒక్కరు డిపాజిట్ చెల్లించుటకు ముందుకు రానందున,వేలం పాటకు హాజరుకానందున బహిరంగ వేలమును వాయిదా వేశామని ఆలయ సహాయ కమిషనర్ మరియు కార్య నిర్వహణ అధికారి ఎంకెటిఎన్ వరప్రసాద్ తెలియజేసారు.

# శాస్త్రీయ విద్యా సాధనకై పోరాడుదాం

**ఏ ఐ ఫ్ డి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున**

**మిర్యాలగూడ టౌన్ నవంబర్ 12 సూర్య న్యూస్ :** మిర్యాలగూడ పట్టణ యాదగిరిపల్లి గ్రామంలో ఏ ఐ ఫ్ డి ఎస్ కార్యాలయంలో ఏ ఐ ఫ్ డి ఎస్ నల్లగొండ జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు పోతుగంటి కాశి అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది. శాస్త్రీయ విద్య సమ సమాజ స్థాపనకై,ఆధిపత్య,అనువాద విద్యా కాషాయకరణను వ్యతిరేఖంగా పోరాడాలని విద్యార్థిలోకానికి పిలుపునిచ్చారు. ఈసమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున హాజరై మాట్లాడారు. విద్యాలయాల్లో విద్యార్థుల సమస్యలు పరిష్కరించుటకై, సమాజంలో ఉన్న అసమానతలు తొలగిపోవాలని,సమ సమాజ స్థాపనకై, ప్రైవేటు, కార్పొరేట్ విద్యా వ్యాపారీకరణకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. దోపిడి పీడన లేని సమాజానికై కుల,మత, లింగ భేదాలు లేని సమాజానికై ఉద్య మించాలన్నారు .విద్య, ప్రజా వ్యతిరేక విధానాలు




అవలంబిస్తున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా పోరాడాలన్నారు. అదేవిధంగా పాఠశాలల్లో, కళాశాలల్లో, యూనివర్సిటీలో, వసతి గృహాలలో నెలకొన్న సమస్యలు పరిష్కారం కావాలంటే పోరాటమే మార్గమన్నారు. స్కాలర్ షిప్స్ రియంబర్స్ మెంట్, ఫెలోషిప్స్ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాలంటే విద్యార్థి ఉద్యమాలను ఉధృతం చేయాలని వారు అన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ సంక్షేమ హాస్టల్స్ కి సొంత భవనాలు నిర్మించి, పెంచిన కాస్మోటిక్ మెస్ చార్జీలను తక్షణమే అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సంక్షేమ హాస్టల్స్ లొ సందర్శనలు చేయాలనీ,ఏ ఐ ఫ్ డి ఎస్ సభ్యత్వం పూర్తి చేయాలనీ నిర్ణయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి వస్కుల సైదమ్మ ఏ ఐ ఫ్ డి ఎస్ జిల్లా కార్యదర్శి వస్కుల భరత్, జిల్లా కమిటీ సభ్యులు ఇమనియల్, సందీప్,వెంకటేష్,చరణ్ తదితరులు పాల్గొన్నారు.

### వికలాంగుల పెన్షన్ 6000

## వెంటనే ఇవ్వాలి: కొత్త వెంకన్న

**వేములపల్లి నవంబర్ 12 సూర్య న్యూస్** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన వికలాంగుల పెన్షన్ 6000 వెంటనే ఇవ్వాలని విహెచ్ పిఎస్ రాష్ట్ర



ఉపాధ్యక్షులు కొత్త వెంకన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, మంగళవారం వేములపల్లి మండల కేంద్రంలో మిర్యాల గూడ నియోజకవర్గ ఇన్చార్జి పాల్వాయి సుధాకర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వికలాంగుల హక్కుల పోరాట సమితి ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు, కాంగ్రెస్ ప్రభుత్వ ఆరు గ్యారెంటీల అమలులో వికలాంగులకు మొదటి ప్రధాన్యత ఇవ్వాలనిఅన్నారు ఈనెల 26న హైదరాబాదులో పెన్షన్ల సాధన కోసం మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ చేపట్టిన మహాసభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో వి హెచ్ పి ఎస్ రాష్ట్ర నాయకులు హైమద్ ఖాన్, నల్గొండ జిల్లా మహిళ అధ్యక్షురాలు చైతన్య, సీనియర్ నాయకులు శీలం సైదులు, వెంకన్న, సైదులు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉల్లాసంగా కోరమాండల్ వన సమారాధన

**కాకినాడ బ్యూరో నవంబర్ 12 సూర్య న్యూస్** స్థానిక అచ్చంపేట జంక్షన్ నన్నయ యూనివర్సిటీ ప్రాంగణంలో కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ ఆధ్వర్యంలో వన



సమారాధన కార్యక్రమం ఉల్లాసంగా, ఉత్సాహంగా సాగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి స్థానిక కర్మాగార ముఖ్యఅధికారి సిహెచ్. శ్రీనివాసరావు మాట్లాడుతూ పచ్చని చెట్లు, ఆహ్లాదకరమైన వాతావరణంలో ఫ్యాక్టరీ అధికారులు, సిబ్బంది కుటుంబ సభ్యులతో కలసి విందు స్వీకరించడంతోపాటు ఆట, పాట, కబుర్లతో ఈ వన సమారాధన చక్కటి వేదికగా రూపొందింది అని అన్నారు. ఇటువంటి వన సమారాధనలు జీవితాంతం తీపి గుర్తులుగా ఉంటాయని అన్నారు. అధికారులకు, సిబ్బందికి ఇటువంటి వన సమారాధనలు ఆటవిడుపుగా ఉండటంతో పాటు కుటుంబ సభ్యుల మధ్య స్నేహ సౌభ్రాతృత్వం మరింత పటిష్టంగా ఉంటుందని శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా పేద మహిళల ఆర్థిక అభివృద్ధికి కుట్టు మిషన్లు, అంగన్వాడీ కేంద్రాలకు సీలింగ్ ఫ్యాన్లు, బాలుడి వైద్య చికిత్స నిమిత్తం 15 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ పద్మనాభం, మహిళా సంక్షేమ సంఘ అధ్యక్షురాలు వెంకట దుర్గావతి, కార్యదర్శి మల్లీశ్వరి, కోశాధికారి శ్రీదేవి, సభ్యులు లక్ష్మీ సృజన, మోహిని కుమారి, లక్ష్మి, ప్రభ, రత్నం,తదితరులు పాల్గొన్నారు.

### పందుల పెంపకం యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

**చిలమత్తూరు (రూరల్) నవంబర్ 12 సూర్య న్యూస్** మండల పరిధిలోని దేమకేతేపల్లి పంచాయతీ గాద్రాళ్లపల్లి గ్రామం లో పందులు విచ్చలవిడిగా గ్రామంలో తిరుగుతూ గ్రామస్తులకు తీవ్ర



ఇబ్బందికి గురిచేస్తున్నాయి వాటిని గ్రామస్తులు వెల్లగొట్టేందుకు ప్రయత్నిస్తే వారిపై ఎదురుదాడి చేస్తున్నాయి ఆహారం కోసం గుంపులు గుంపులుగా వచ్చి చెత్త కుప్పలు డస్ట్ బిన్లు దగ్గర సంచరిస్తూ చెత్తాచెదారం ఇతర వ్యర్థాలను ఇళ్ల మధ్యలోకి తీసుకొస్తూన్నాయి. పందుల పెంపకం యాజమాన్యానికి గంగాధరప్ప %o/శీ% బాలప్ప అనువారికి ఎన్నిసార్లు పందుల ఇబ్బంది గురించి తెలియజేసిన ఆయన ద్వారా ఎటువంటి స్పందన రాలేనందున అధికారుల వారు మా యొక్క సమస్యపై దృష్టి పెట్టాలని మా సమస్యకు పరిష్కరించే విధంగా పందుల యజమానిపై తగిన చర్యలు తీసుకోవాలని గాద్రళ్లపల్లి గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.

## రాష్ట్ర అభివృద్ధికి అద్దం పట్టేలా బడ్జెట్

**ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య**

**జగ్గయ్యపేట నవంబర్12 సూర్యన్యూస్** ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్ర బడ్జెట్ ఉందని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) వ్యాఖ్యానించారు. సోమవారం ఏపీ అసెంబ్లీ వేదికగా ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ పై ఆయన స్పందించారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే తాతయ్య మాట్లాడుతూ కూటమీ ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రవేశపెట్టిన మొట్టమొదటి వార్షిక బడ్జెట్ లో కేటాయింపులు ప్రాధాన్యాలుగా చూస్తే విద్య, వైద్య, వ్యవసాయ రంగాలకు మంచి కేటాయింపులు చేశారని ఆరోగ్య రంగానికి రూ 19 వేల కోట్లు, వ్యవసాయ రంగానికి రూ 43.500 కోట్లు కేటాయించడం హర్షనీయమన్నారు. పంచాయతీరాజ్



గ్రామీణ అభివృద్ధి కోసం రూ 17 వేల కోట్లు గ్రామ అభివృద్ధి కోసం ప్రభుత్వం చిత్త శుద్ధితో పనిచేస్తుందన్నారు. రోడ్లు, భవనాలకు సంబంధించి దాదాపు రూ. 10 వేల కోట్లు కేటాయించడం సంతోషించదగ్గ విషయం అన్నారు. బిసి, ఎస్సి, ఎస్టి సంక్షేమానికి దాదాపు రూ 55 వేల కోట్లు కేటాయించడం ఈ వర్గాల పట్ల ముఖ్యమంత్రికి వారి పట్ల ఉన్న ప్రేమకు నిదర్శనం అన్నారు. బడ్జెట్ కేటాయింపుల్లో అటు ప్రాజెక్టులకు, పరిశ్రమలకు, క్రీడలకు నైపుణ్య అభివృద్ధికి చేయూతనిచ్చే విధంగా ఉందని ఎమ్మెల్యే తాతయ్య వ్యాఖ్యానించారు.

### జాతీయ స్థాయి జిమ్నాస్టిక్ పోటీలకు కర్నూలు జిల్లా నుండి నలుగురు క్రీడాకారులు ఎంపిక కావడం

## మన జిల్లాకు ఎంతో గర్వకారణం

**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

**కర్నూలు నవంబర్ 12 సూర్య న్యూస్** జాతీయ స్థాయి జిమ్నాస్టిక్ పోటీలకు కర్నూలు జిల్లా నుండి నలుగురు క్రీడాకారులు ఎంపిక కావడం మన జిల్లాకు ఎంతో గర్వకారణం అని జిల్లా



కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో ఈనెల 7 నుండి10 వ తేది వరకు కాకినాడ లో నిర్వహించిన ఇంటర్ డిస్ట్రిక్ట్ జిమ్నాస్టిక్స్ కాంపిటీషన్స్ లో గోల్డ్ మెడల్ సాధించిన నలుగురు క్రీడాకారులు, బ్రాంజ్ మెడల్ సాధించిన ఒక క్రీడాకారిణి ని కలెక్టర్ అభినందించి సర్టిఫికెట్లను అందజేశారు. ఈనెల 7 వ తేది నుండి 10 వ తేది వరకు ఎస్ జి ఎఫ్ ఇంటర్ డిస్ట్రిక్ట్ జిమ్నాస్టిక్స్ కాంపిటీషన్స్ కాకినాడ లో నిర్వహించిన రాష్ట్రస్థాయి జిమ్నాస్టిక్స్ పోటీలలో అండర్ 19 కింద గోల్డ్ మెడల్ సాధించిన కనిష్క, హేమంత్ కుమార్, వర్షిత, వినీల,అండర్ 14 లో బ్రాంజ్ మెడల్ గిరీష్మా దేవి సాధించారని, వారిని కలెక్టర్ అభినందించారు. డిసెంబర్ నెలలో కలకత్తాలో జరిగే జాతీయ స్థాయి జిమ్నాస్టిక్ పోటీలకు కర్నూలు జిల్లా నుండి నలుగురు క్రీడాకారులు ఎంపిక కావడం మన జిల్లాకు ఎంతో గర్వకారణం అని కలెక్టర్ అభినందించారు. కార్యక్రమంలో డిఎస్డిఓ భూపతి, జిమ్నాస్టిక్ కోచ్ టి. పవన్ కుమార్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో అనాధికారికి నిర్మాణాలు..!

**విజనరికె విజన్ చూపిస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు..?**

**విశాఖపట్నం/గోపాలపట్నం నవంబర్ 12 సూర్య న్యూస్ :** జీవీఎంసీ జోన్8,95,97, కృష్ణరాయపురం, చిన్నముసిడివాడ, సచివాలయం సంఖ్య: 499,507, లో అనాధికారిక అక్రమ నిర్మాణాలు జరిగాయి, వీరి నిర్మాణాలకు టౌన్ ప్లానింగ్ అధికారులు పూర్తి సహాయ సహకారాలు అందించి,లక్షల రూపాయలు ముడుపులు తీసుకున్నారు అని స్థానికులు వాదన,పది అడుగుల రోడ్లో లేని ఈ ప్రాంతంలో బహులంతస్తుల,అధిక యూనిట్లు గలిగి అదనపు అక్రమ నిర్మాణంలో జరగడం స్థానికులను కలవరపెట్టే అంశంగా మారింది టౌన్ ప్లానింగ్ జెడ్.సి,ఏసిపి,టిపిఓ,ప్రధాన పాత్రలు పోషిస్తున్నారని, ఫిర్యాదులు ఇచ్చినప్పటికిని స్పందించకుండా, లంచాలు ఇచ్చిన బిల్డర్లకు సలాం కొడదు, అక్రమ నిర్మాణంలో కొమ్ముకాస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టేస్తున్నారు, ఇప్పటికే జోన్8 లో అనేకమైన ఫిర్యాదులు పెండింగ్లో ఉన్నాయి, స్పందన ఫిర్యాదులు వచ్చిన,ఆర్టిఏ, ఫిర్యాదు వచ్చిన, వీరిలో ఎటువంటి స్పందన ఉండదు,అవినీతికి సహకరిస్తున్నారనే అవయోగాలు జోనెట్లో ఉన్నాయి,జీవీఎంసీ కమిషనర్,సీసీపి,డీసీపీ,ఉన్నారు




అని చెప్పుకోవడం తప్పించి వీరికి ఫిర్యాదు చేసిన ఎటువంటి స్పందన లేదంటే కూటమి ప్రభుత్వంలో అధికారులు తీరు ఎలా ఉందో, ప్రజలు గమనిస్తూనే ఉన్నారు, అవినీతిపరులకు మేలు చేయడంలో ఈ అధికారులు సహకరిస్తున్నారే గాని, అక్రమాలను ఆపాలని వీరు ప్రయత్నం ఏ మటుకు లేదని స్థానికులు అధికారులపై మండిపడుతున్నారు, ఉన్నతా ధికారులే నిమ్మకు నీరు ఎట్టినట్టు వ్యవహరిస్తే, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ప్రజలు రోడ్ల మీదకు రావాల్సి ఉంటుంది అని, అవినీతి నిర్మాణాలు వలన ప్రజలు అనేకమైన ఇబ్బందులు పడుతున్నారని, అధికారులకు సూటిగా ప్రజలు ప్రశ్నిస్తున్నారు,ఇప్పటికైనా జీవీఎంసీ కమిషనర్ ఈ అక్రమ నిర్మాణాలపై సహకరించిన అధికారులపై శాఖ పరిమళ చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ ఆదాయానికి గండి పడకుండా,ప్రభుత్వానికి సహకరించాలని, అధికారులను స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

### ఓపెన్ టెన్త్ /ఇంటర్ అడ్మిషన్ ఫీజు చెల్లింపు

# గడువు పెంచండి

**జగ్గయ్యపేట నవంబర్12 సూర్యన్యూస్** ఓపెన్ టెన్త్ ,ఇంటర్ అడ్మిషన్ ఫీజు చెల్లింపు గడువు పెంచాలని,రిజెక్ట్ చేయబడిన అడ్మిషన్లు కన్ఫామ్ చేయమని ఆంధ్రప్రదేశ్ ఓపెన్



స్కూల్ డైరెక్టర్ కు, పిటియల్ఎఫ్ జిల్లా అధ్యక్షులు కరిసే మధు వినతి పత్రం అందజేసినట్లుగా తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న ఓపెన్ టెన్త్ మరియు ఇంటర్ 2024–25 సంవత్సరానికి సంబంధించిన అడ్మిషన్ల విషయంలో సమయానుకూలం దాటడంతో తిరస్కరించిన అడ్మిషన్లు మరియు రిజిస్ట్రేషన్ అయిన అడ్మిషన్లు ఎక్కువ మొత్తంలో ప్రతి జిల్లా నుంచి ఉండటం మూలంగా,విద్యార్థుల యొక్క భవిష్యత్తును ఆలోచించి వాటిని పూర్తిస్థాయిలో పరిశీలించి, అడ్మిషన్ ఫీజు కట్టుకోవడానికి అవకాశం కొనసాగించేలా వెంటనే స్పందించి అనుమతించాలని కోరుతూ వినతిపత్రం అందించినట్లుగా మధు తెలిపారు.

## చిన్నారి పై అత్యాచారానికి పాల్పడిన నిందితుడికి జీవిత ఖైదు

**గోరంట్ల నవంబర్ 11 సూర్య న్యూస్**

ఐదేళ్ల వయసు గల చిన్నారిపై అత్యాచారానికి పాల్పడిన కామాంధుడికి జీవిత ఖైదు వెయ్యి రూపాయలు జరిమానా విధిస్తూ పోక్సో కోర్టు న్యాయమూర్తి రాజ్యలక్ష్మి తీర్పు



వెలువరించారు. బాధితురాలకి నేరస్తుడు 10 లక్షల నష్ట పరిహారం చెల్లించాలని ఆదేశించారు. స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఈశ్వరమ్మ కథనం మేరకు... శ్రీ సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం నార్సింపల్లి గ్రామానికి చెందిన బాధిత ఐదు సంవత్సరాల వయసు గల చిన్నారి 18/11/2020 వ తేదీ మధ్యాహ్నం 12 గంటల సమయంలో తల్లిదండ్రులు కూలి పనులకు వెళ్లి ఉండగా బాధిత చిన్నారి వారి ఇంటి వద్ద ఆడుకుంటుండగా అదే గ్రామానికి చెందిన గొల్ల ఆదినారాయణ చిన్నారికి మాయమాటలు చెప్పి తన ఇంటిలోకి పిలుచుకుని పోయి మానభంగం చేశాడని బాధిత చిన్నారి తల్లి ఫిర్యాదు మేరకు అప్పటి గోరంట్ల పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ జయ నాయక్ కేసు నమోదు చేసి అనంతరం అప్పటి అనంతపురం దిశా మహిళా డిఎస్పి ఏ శ్రీనివాసులు కేసును దర్యాప్తు చేసి దర్యాప్తు అనంతరం కోర్టులో చార్జి సీటు దాఖలు చేశారు. పోక్సో కోర్టు ప్రత్యేక న్యాయమూర్తి రాజ్యలక్ష్మి పదిమంది సాక్షులు విచారించి నేరం రుజువైనందున 12/11/2024 వ తేదీన ముద్దాయికి జీవిత ఖైదు జైలు శిక్ష మరియు 1000 రూపాయల జరిమానా విధించి బాధితరాలకు 10 లక్షల రూపాయల పరిహారం చెల్లించాలని న్యాయమూర్తి తీర్పునిచ్చినట్టు వెలివరించారు. ఈ కేసుకు సంబంధించి శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు గోరంట్ల సిఐ శేఖర్ పర్యవేక్షణలో కోర్టు లైజర్ ఆఫీసర్ ఏఎస్ఐ శ్రీనివాసులు కోర్టు హెడ్ కానిస్టేబుల్ వివి నాయక్ కోర్టు కానిస్టేబుల్ పి సుధాకర్ వై కరుణాకర్ రెడ్డిలు సాక్షులను సకాలంలో కోర్టులో హాజరు పరిచి నిందితులకు శిక్ష పడేలా చేయడంతో జిల్లా ఎస్పీ రత్న సిబ్బందిని అభినందించారు.

## కుక్కల దాడిలో మృతి చెందిన బాలుడు

**కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే తాతయ్య**

**జగ్గయ్యపేట నవంబర్ 12 సూర్యన్యూస్** పెనుగంచిప్రోలు మోడల్ కాలనీలో బాలతొట్టి గోపాలరావు, నాగరాణి ల కుమారుడు రెండేళ్ల బాలుడు ఆరుబయట ఆడుకుంటున్న



సమయంలో వీధి కుక్కలు దాడి చేసి చంపేశాయి. ఈ సంఘటన సోమవారం జరిగింది. విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) మంగళవారం ఉదయం పెనుగంచిప్రోలు కు వెళ్లి మృతి చెందిన రెండేళ్ల బాబు భౌతిక దేహాన్ని సందర్శించి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ ఘటన చాలా బాధాకరమని, వెంటనే ఈ ఘటనను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి తగు చర్యలు తీసుకుంటామని అదే విధంగా ప్రభుత్వం నుండి వారిని అన్ని విధాలా ఆదుకుంటామని ఎమ్మెల్యే బాలుని కుటుంబసభ్యులకు తెలియజేసారు. వారిని ఓదార్చారు.

### ట్రూ ఆఫ్ చార్జీలు రద్దు చేయాలి అని

## రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో నిరసన

**హిందూపురం నవంబర్ 12సూర్య న్యూస్ :** ట్రూ ఆఫ్ చార్జీలు రద్దు చేయాలి పెరిగే విద్యుత్ ఛార్జీలను నుంచివినియోగదారులకు విముక్తి కల్పించాల అనిజిల్లా లోని 31



మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలిఅని మంగళవారం తహసీల్దార్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పురం రాజకీయ పార్టీల ఐక్యవేదికఆధ్వర్యంలో నిరసన అనంతరం వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్యామ్ కిరణ్,హనుమంత రాయుడు, కలేం,షాహిద్,ఫిరోజ్,సలాం,సుభాన్ ,ఆర్ ఎస్ పి జిల్లా కార్యదర్శి ఏ శ్రీనివాసులు,ఎంఐ మున్నా,సమాజవాది పార్టీ షౌకత్, ఏ పి ఆర్ ఎస్ పార్టీ నాయకులు నౌషాద్, ఎమ్మెస్ ఎఫ్ రవి కుమార్,సమైక్య నాయకులు నారాయణ,జై భీమ్ భారత్ పార్టీ నాయకులు నాగరాజ్,బీఎస్పీ పార్టీ హరి, హనుమంతరాయుడు,తిప్పన, తదితరపార్టీల నుండి కార్యకర్తలు పాల్గొనడం జరిగింది. విద్యుత్ చార్జీల పెంపు ట్రూ ఆఫ్ చార్జీలు విధింపు స్మార్ట్ మీటర్ల ఏర్పాటు,వంటి వాటిపై విద్యుత్తు చార్జీల పెనుబారాలను విరమించుకోవాలని విద్యుత్ చార్జీల బాధడు నుండి ప్రజలకు విముక్తి కలిగించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆర్ఎస్పీ పార్టీ కోరుతున్నది కేంద్రం తీసుకొచ్చిన విద్యుత్ సంస్కరణలను అమలు చేయడం గత ప్రభుత్వం లాగానే నేడు కూటమి ప్రభుత్వం కూడా అమలుకు కోరుకుంటున్నాది గతంలో ప్రభుత్వము కేంద్ర మాట మేరకు అప్పటి ప్రభుత్వం 50 వేల కోట్లు భారం మోపింది స్మార్ట్ మీటర్ల అమర్చడం కోసం మరో 17 వేల కోట్లు భారం రాష్ట్ర ప్రజలపై బాధింది ఆ ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తున్నాం ప్రజలపై ఎటువంటి భారాలు వ్యయం ఎటువంటి చార్జీలు పెంచమని అనేక హామీలు ఇచ్చిన కూటమి ప్రభుత్వం నాలుగు నెలలు తిరగకనే తక్షణం 8114 కోట్లు రాష్ట్ర ప్రజలపై భారాలు మోపడానికి సిద్ధం చేస్తున్నది దీనివల్ల సామాన్య ప్రజలతో మొదలుకొని విద్యుత్తు వాడు కన ప్రతి ఒక్కరి పై భారం అనేది పడుతుంది. అంతేకాకుండా పరిశ్రమల కోసం అనేక పథకాలు పెడుతూ పెడుతున్నామని పెట్టుబడులు పెట్టమని చెప్పి ప్రభుత్వం కోరుతున్నది ఇలా విద్యుత్ ఛార్జీలు పెరగడంతో పరిశ్రమలు మూతపడతాయి వచ్చే పరిశ్రమలు రాకుండా పోతాయి ఉన్న పరిశ్రమలు పనిచేస్తున్న వారికి ఉపాధి కోల్పోతుంది వీటన్నింటి పట్ల రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించకుండా ట్రూ ఆఫ్ చార్జీలు పేరు మీద విద్యుత్ ఛార్జీలు పెంచడం చాలా బాధాకరమైన విషయం తక్షణం ట్రూ ఆఫ్ చార్జెస్ పెంచకుండా ఉపసంహరించుకోవాలని శ్రీ సత్య సాయి జిల్లాలో 31 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నాం.

# కార్తీక మాసం ఏకాదశి పర్వదినం వ్రతాలు

**గణపతి పూజ,కుంకుమ పూజలు భజనలు**

**దేవరపల్లి నవంబర్ 12 సూర్య న్యూస్** మండల పరిధిలో ని పల్లంట్ల గ్రామంలో శ్రీశ్రీశ్రీ రాజరాజేశ్వరి సమేత శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానంలో కార్తీక మాసం ఏకాదశి పర్వదినం సందర్భంగా ఆలయం వద్ద సామూహికంగా అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించబడినవి ఆలయ ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ వై. సుజనా శర్మ, మొక్కపాటి శ్రీనివాసరావు శర్మ, రామకృష్ణ శర్మ ఆధ్వర్యంలో గణపతి పూజ, కుంకుమ పూజ, సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించినారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు బలుసు సత్యనారాయణ మాట్లాడుతూ ఎటువంటి రుసుము లేకుండా ఉచితంగా సామూహికంగా అన్నవరం శ్రీ వీర వేంకట సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహిస్తున్నాము మరియు పెద్ద వయసు వారికి టేబుల్స్ మరియు కుర్చీలు ఏర్పాటు చేసినాము మరియు వ్రతంలో కూర్చున్న భక్తులకు అందరికీ స్వామివారి ప్రతిమ మరియు తీర్థప్రసాదాలు



అందించినాము అని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కొయ్యలమూడి సురేంద్ర, అరుణ దంపతులు, ఈదుపుగంటి శివరాం ప్రసాద్, విజయలక్ష్మి దంపతులు, యాల్లమాటి చిన్న రామారావు, వెంకటలక్ష్మి దంపతులు, మేడికొండ త్రిమూర్తులు దంపతులు, కొయ్యల మూడి సత్యనారాయణ, చంద్రమ్మ దంపతులు, కొయ్యలమూడి కాశీ విశ్వనాథం, గీత దంపతులు ఈదుపుగంటి బాబ్జి దంపతులు, బిక్కిన వెంకట కృష్ణ దంపతులు నల్లమాటి బాలకృష్ణ దంపతులు, తీగల రామ్మూర్తి , మర్యాదల సత్యనారాయణ, బలుసు విజయలక్ష్మి, మద్దిపాటి బిందు భజన సమాజం సభ్యులు, మరియు మహిళ భక్తులు, గ్రామ పెద్దలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మరియు ఆలయానికి విచ్చేసిన భక్తులు అందరికీ ఆలయ కమిటీ తీర్థ ప్రసాదాలు అందించినారు.

### ప్రజలందరూ సేవా గుణమును

# అలవర్చుకోవాలి

**ప్రధానోపాధ్యాయురాలు గౌరమ్మ**

**ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు స్టీల్ ప్లేట్లు పంపిణీ**

**నందవరం నవంబర్ 12 సూర్య న్యూస్** ప్రజలందరూ తమకున్న దానిలో కొంత ఇతరులకు సహాయం చేసే సేవా గుణమును అలవర్చుకోవాలని కనక వీడు జిల్లా పరిషత్





ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గౌరమ్మ తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని కనకవీడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు 35 వేల రూపాయలు విలువచేసే 400 స్టీల్ ప్లేట్లను అదే పాఠశాలలో గణితం ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న నాగేంద్ర కుమార్ విద్యార్థులకు ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు గౌరమ్మ చేతుల మీదుగా స్టీల్ ప్లేట్లను విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. దానగుణం చాలా గొప్పదని డబ్బులు ఉండగానే సరిపోదు అని సేవ చేసే మనసు ఉండాలని నాగేంద్ర కుమార్ చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా గణితం ఉపాధ్యాయుడు నాగేంద్ర కుమార్ మాట్లాడుతూ మానవసేవయే మాధవసేవ దృక్పథంతో పేద విద్యార్థులకు సేవ చేస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది జ్ఞాన ప్రకాష్,శివశంకర్, రామాంజినే యులు, వెంకటేష్, రామ్, నాగరాజు, మీనాక్షి, ఈరన్న,రాజశేఖర్,దవళేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

### విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో

# విజిలెన్స్ దాడులు

**సుమారు నాలుగు లక్షలు జరిమానా**

**ఎన్టీఆర్ బ్యూరో నవంబర్ 13 సూర్య న్యూస్** మైలవరం నియోజకవర్గం ఎ.కొండూరు మండలంలో విద్యుత్ వినియోగదారులు గృహాలు వాణిజ్య సముదాయాలపై విద్యుత్ శాఖ



విజిలెన్సు అధికారులు మంగళ వారం ఆకస్మిక తనిఖీ నిర్వహిం చారు. విజిలెన్స్ ఎస్ ఈ అల్లున్స్ మరియు ఈ ఈ కే.వెంకటేశ్వర్లు ఆధ్వర్యం లో అధికారులు 43 బృం దాలుగా ఏర్పడి 1670 గృహ సర్వీసులు 319 వాణిజ్య సముదాయాలు మరియు 14 ఇతర సర్వీసులను తనిఖీ చేసినారు. వాటిలో 135 సర్వీసు లకు అదనపులోడు 206%ఖఔ% మొత్తానికి %=ం% 4,12,000/- విధించడం జరిగింది మరియు మీటర్ లేకుండా అనదికారంగా వాడుచున్న తొమ్మింది మందికి 8465/- రూపాయలు జరిమానా విధించారు. విద్యుత్ చౌర్యం సామాజిక నేరమని, విద్యుత్ చౌర్యం చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపినారు. ఎక్కడైనా విద్యుత్ చౌర్యం జరిగి నట్లయితే ఈ క్రింది9440812362. 9440812363, 8331014951 సమాచారం ఇవ్వాల్సిందిగా కోరినారు. ఈ విద్యుత్ విజిలెన్స్ తనిఖీలలో నూజివీడు ఈఈ ఏ. సత్యనారాయణ, తిరువూరు డిఈఈ పి.రామకృష్ణ,కంభంపాడు ఏఈ. పి.నాగరాజు మరియు నూజివీడు డివిజన్ పరిధిలోని డి ఈ ఈ లు ఏఈలు, జేఈ లు తదితరులు పాల్గొన్నారు.

## ముగ్గురు మోటార్ సైకిళ్ళు దొంగలు అరెస్ట్

**6 మోటార్ సైకిళ్ళు స్వాదినం**

**తాడపత్రి నవంబర్ 12 సూర్య న్యూస్:** పట్టణంలో మోటార్ సైకిలను దొంగతనం చేస్తున్న దొంగలను మంగళవారం ఉదయము 8:30 గంటలకు చుక్కలూరు బ్రిడ్జ వద్ద తాడిపత్రి



టౌన్ సిఐ పి.సాయి ప్రసాద్ తన సిబ్బందితో పాటు వాహనాలు చెక్ చే స్తూ ఉండగా పట్టుకోవడం జరిగిందని తెలియజేశారు. సీఐ నిందితుల వివ రాలు తెలియజేస్తూ 1. తలారి నారా యణ, వయస్సు 30 సం,, తండ్రి లేట్ రాముడు డోర్ నెంబర్ 1/639-25, సిపిఐ కాలనీ, తాడిపత్రి టౌన్ ప్రస్తుతం శివాలయం వీధి, తాడిపత్రి టౌన్ 2). ముచ్చుకోట పెద్దన్న ఏ చిన్నా, వయస్సు 24 సం,, తండ్రి లేట్ పెద్దన్న, హరిజనవాడ, తాడిపత్రి టౌన్ 3). దూదేకుల తెలికి రఫీ, వయస్సు 22 సం,, తండ్రి వన్నప్ప, బాపనపల్లి గ్రామము అను వారు రాగ వారిని అరెస్ట్ చేసి వారి స్వదినములో వున్న తాడిపత్రి టౌన్ లో వివిధ ప్రాంతములో దొంగిలించబడిన 6 మోటార్ సైకిల్ ల్లను స్వాధీన పరుచుకోనడ మైనది. వారిని అరెస్ట్ చేసి కేసునమోదు చేసి రిమాండ్ పంపడమైనది

## వాలీబాల్ పోటీల్లో ప్రతిభ కనపర్చిన పాడవ నవీన్ కుమార్

**దేవరపల్లి నవంబర్ 12 సూర్య న్యస్** వాలీబాల్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన దుద్దుకూరు జడ్పీ హైస్కూల్ విద్యార్థులు తూర్పుగోదావరి జిల్లా దేవరపల్లి మండలం దుద్దుకూరు జడ్పీ



హైస్కూల్లో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి పావడ నవీన్ కుమార్ ఇటీవల విజయనగరం జిల్లా భోగాపురంలో జరిగిన. 68వ అండర్ 14 రాష్ట్ర స్థాయి వాలీబాల్ ఛాంపియన్షిప్ పోటీల్లో దుద్దుకూరు హై స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు. ప్రతిభ కనబరిచారు. బాలురు నాలుగవ స్థానం బాలికలు తృతీయ స్థానాల్లో గెలుపొందారు దుద్దుకూరు గ్రామానికి చెందిన పైడిమల్ల హనీ బ్రాంజ్ మెడల్ సాధించింది మరొక విద్యార్థి పావడ నవీన్ కుమార్ వాలీబాల్ పోటీలో ప్రత్యేకమైన ప్రతిభ కనబరచడంతో జాతీయస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికయ్యాడు డిసెంబర్ 10వ తేదీ నుండి 14 వ తేదీ వరకు వారణాసిలో జరిగే జాతీయస్థాయి వాలీబాల్ పోటీల్లో పాల్గొంటున్నాడు ప్రభుత్వ స్కూళ్లలో చదువుతూ క్రీడల పట్ల ఆసక్తి కలిగిన విద్యార్థిని విద్యార్థులను ప్రభుత్వ ప్రోత్సాహం ఉంటే మరింత రాణిస్తారని తల్లిదండ్రులు భావిస్తున్నారు పోటీల్లో ప్రతిభ కనపరిచి జాతీయ స్థాయికి వెళ్లిన విద్యార్థి నవీన్ కుమార్ ను మెడల్ సాధించిన హనీ ని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్వర్ణకుమారి పీడి రాంకుమార్ గ్రామ పెద్దలు తదితరులు అభినందించారు.

### రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో

# అవగాహన కార్యక్రమం

**గుత్తి నవంబర్ 12 సూర్య న్యూస్** మండలం లోని గురుకుల పాఠశాలలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ,జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ సంస్థ వారు ఆంధ్రప్రదేశ్ గురుకుల



పాఠశాల గుత్తి నందు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ముందుగా ఐ సి టి సి కౌన్సిలర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈ అవగాహన కార్యక్రమం లో హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది, ఎలా వ్యాపించదు, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్న చూపు లేకుండా ఎలాగా సమాజములో కలిసి జీవించాలి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్, క్షయ వ్యాధి సంబందం గూర్చి, సుఖ వ్యాధులు మరియు చికిత్స గూర్చి,కండోమ్ యొక్క ఉపయోగము గూర్చి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ ఏక్ట ఏ ఆర్ టి మందులు ఏపీ ఎస్ ఏ సి ఎస్ వ్యాప్ ,టోల్ ఫ్రీ నెంబర్ 1097 గూర్చి తెలియజేయడం జరిగింది నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో హ్యాండ్స్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్టు మేనేజర్ రమేష్ మరియు కవిత హ్యాండ్స్ సిబ్బంది, సందీప్ కుమార్ ఆర్ డబ్ల్యూ, కృష్ణవేణి లావణ్య జోస్న , మరియు స్కూల్ అధ్యాపకులు పాల్గొనడం జరిగింది.

### జాతీయ రహదారి నిర్మాణానికి. గ్రామస్తులు

# సహకరించాలి: ఆర్డీవో రాణి సుస్మిత

**గోపాలపురం నవంబర్ 12 సూర్య న్యూస్:** జాతీయ రహదారి జీలుగుమెల్లి నుండి కొవ్వూరు వరకు నిర్మాణానికి మధ్యలో దొండపూడి గ్రామస్తులకు నష్టం వాటిల్లకుండా తగిన చర్యలు తీసుకుంటామని ఆర్డిఓ డాక్టర్ రాణి సుశ్మిత అన్నారు. మంగళవారం మండల తహసిల్ ల్దార్ కార్యాలయంలో దొండపూడి గ్రామస్తుల తో కొవ్వూరు ఆర్ డి ఓ రాణి సుష్మిత మాట్లాడుతూ గోపాలపురం మండలం, దొండపూడి గ్రామం మీదుగా కొవ్వూరు వరకు రోడ్డు నిర్మాణం దొండపూడి గ్రామంలో జాతీయ రహదారి నిర్మాణానికి 22 మీటర్లు వెడల్పు రోడ్డు నిర్మాణం చేపట్టాల్సి ఉండగా, గ్రామస్తులు రోడ్డు నానుకొని చిరు వ్యాపారస్తులు ఉన్నామని, 18 మీటర్ల వెడల్పు రోడ్డు విస్తరణ చేస్తే కొంతమేరకు నష్టం వాటిల్లుతుందని, 22 మీటర్లు వెడల్పు అయితే పూర్తిగా




నష్టపోవాల్సి వస్తుందని గ్రామస్తులు కలెక్టర్ వారికి ఫిర్యాదు చేశారు. కలెక్టర్ వారి ఆదేశాల మేరకు, దొండపూడి గ్రామస్తులతో ఆర్డిఓ మాట్లాడారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం, గ్రామస్తులకు తగు న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకుంటామని, గ్రామస్తులు సహకరించాలని కోరారు. స్వయంగా దొండపూడి గ్రామం లో రోడ్డు పక్కన ఉన్న చిరు వ్యాపారస్తుల పరిస్థితులను పరిశీలించి, నష్టపరిహారాలను అంచనావేసి ప్రభుత్వ నిబంధనలు మేరకు తగిన నివేదికను ఉన్నతాధికారులు అందిస్తాన ని అన్నారు.

సూర్య

బుధవారం 13 నవంబర్, 2024

### సిడబ్లుసి మెంబర్ డా.రఘువీరారెడ్డిని మర్యాద పూర్వకంగా కలసిన

# డిసిసి అధ్యక్షులు ఇనాయతుల్లా



**హిందూపురం నవంబర్ 12 సూర్య న్యూస్** మాజీ మంత్రి,సిడబ్ల్యూసి మెంబర్ డాక్టర్ రఘువీరారెడ్డిని మంగళవారం నీలకంఠాపురంలోని ఆయన నివాసంలో శ్రీ సత్య సాయి జిల్లా డిసిసి అధ్యక్షులు యం.యచ్. ఇనాయతుల్లా మర్యాదపూర్వకంగా కలిశారు. రఘువీరా రెడ్డి ని దుస్సాలువ, కాంగ్రెస్ ఖండువా కప్పి పుష్ప గుచ్ఛా%శీ% అందించి సన్మానించారు. ఆయనతోపాటు కోటా సత్యం, అనంతపురం జిల్లా డిసిసి అధ్యక్షులు మధుసూదనరెడ్డి కలసిన వారిలో వున్నారు.ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లాలలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం గురించి చర్చిండం జరిగిగిందని ఇనాయతుల్లా తెలిపారు.

# అంతర్జాతీయ గణకదినోత్సవం

**రాయదుర్గం నవంబర్ 12 సూర్య న్యూస్** వాణిజ్య శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ గణక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మంగళవారం రాయదుర్గం




మండలం 74.ఉడేగోళం గ్రామం లో ఉన్న కే.టీ.ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా. ఆర్. రఘురామమూర్తి మాట్లాడుతూ. శాస్త్రం మన నిత్యజీవితంలో చాలా అవసరమని,గణక శాస్త్ర విషయాలపై పట్టు సాధించడం విద్యార్థులను ఉన్నత స్థాయికి చేరుస్తుందని సూచించారు.ఈ సమావేశానికి ప్రధాన అతిథిగా విచ్చేసిన సి.ఏ. విరుపాక్షి రెడ్డి చార్టెడ్ అకౌంటెంట్ మాట్లాడుతూ, గణక శాస్త్రం క్లిష్టమైనదేమీ కాదని,గణక శాస్త్రంలో ప్రతి ఒక్కరూ నైపుణ్యాలను సాధించవచ్చునని తెలియపరచారు. విశిష్ట అతిథి ఏ. రాధాకృష్ణ వాణిజ్య శాస్త్ర అధ్యాపకులు మాట్లాడుతూ గణక శాస్త్ర సంబంధిత ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉన్నాయని,విద్యార్థులు గణక శాస్త్రం నైపుణ్యాలను పెంచుకున్నట్లయితే అవి ఉన్నత స్థాయికి చేరుస్తాయని తెలియపరచారు వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్.ఎస్.శ్రీనివాసులు మాట్లాడుతూ , గణక శాస్త్రం అన్ని రంగాల వారికి అవసరమని తెలిపారు. ఈ సమావేశంలో కంప్యూటర్ శాస్త్ర విభాగ అధ్యాపకురాలు హెచ్. ఫరీసా ఫిర్దోస్ మరియు వాణిజ్య శాస్త్ర విభాగ అధ్యాపకులు ఎం.పాండురంగ ఈ.వినోద్ కుమార్ సి.హరి కుమార్, ఎస్.లీలావతి పాల్గొన్నారు.

# స్వర్గీయ కళ్ళే లలిత ఆశయాలకు కృషి చేస్తా

### అన్నసమారాధన చేస్తున్న కళ్ళే కుటుంబసభ్యులు

**విజయవాడ నవంబర్ 12 సూర్య న్యూస్** విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం అజిత్ సింగ్ నగర్ స్వర్గీయ కళ్ళే లలిత వీధిలో పేదలకు అన్నసమారాధన ఈ కార్యక్రమంలో





కళ్ళే లలిత ట్రస్ట్ డైరెక్టర్లు కళ్ళే సీతామహాలక్ష్మి ,జయదుర్గ, మేఘవాణి పాల్గొని స్వర్గీయ కళ్ళే లలిత చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షులు కళ్ళే నాగేశ్వరరావు పాల్గొని పేదలకు అన్నసమారాధన నిర్వహించారు.ఈ సందర్భంగా కళ్ళే నాగేశ్వరరావు మాట్లాడుతూ స్వర్గీయ కళ్ళే లలిత భౌతికంగా దూరమైన నాటి నుండి ప్రతి నెల 12వ తేదిన క్రమం తప్పకుండా గత 33నెలలు నుండి పేదలకు సింగ్ నగర్ ప్రాంతంలోని కళ్ళే లలిత వీధి వద్ద అన్నసమారాధన కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు.ఐతే బుడమేరు వరద ముంపు అందరిని బాధితులను చేసిందని అన్నారు. తనకు కలిగిన ఆర్థిక స్థోమత బట్టి పేదలకు, వరద బాధితులకు ఆహారాన్ని అందజేయడం జరిగిందని అన్నారు.కళ్ళే లలిత బ్రతికి ఉన్న రోజులలో పేదలకు అన్నసమారాధన చేయాలని తెలపడం జరిగిందని అందుకే ప్రతి నెల పేదలకు బోజనాలను ఏర్పాటు చేయడం జరిగిందని కళ్ళే నాగేశ్వరరావు అన్నారు.రానున్న రోజులలో కళ్ళే లలిత ట్రస్ట్ సేవలు కొనసాగిస్తాని ట్రస్ట్ అధ్యక్షులు కళ్ళే నాగేశ్వరరావు అన్నారు.ట్రస్ట్ డైరెక్టర్ కళ్ళే సీతామహాలక్ష్మి,జయదుర్గా,మేఘవాణి ముప్పూరి హరీష్, ఎమ్.జశ్విన్,జి. ధ్రువన్ స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# వర్జినియ పొగాకు రైతులు పంట నియంత్రణ పాటించాలి

### రీజనల్ మేనేజర్ ప్రసాద్

**గోపాలపురం నవంబర్ 12 సూర్య న్యూస్:** వర్జినియ పొగాకు రైతులు బోర్డు సూచించిన మేరకే పొగాకు పంట వేయాలని, పంట నియంత్రణ పాటించాలని, రాజమహేంద్రవరం



రీజనల్ మేనేజర్, జి ఎల్ కే ప్రసాద్ సూచించారు. మంగళవారం మండలంలోని వేలం కేంద్రం నందు రైతులకు పంట నియంత్రణ, అంతర్జాతీయ పొగాకు ఉత్పత్తులపై, ప్రత్యమ్నయ పంటల సాగుపై, అవగాహన సదస్సు, వేలం నిర్వహణ అధికారి అముల్. ది. శ్యామ్ అధ్యక్షతన నిర్వహించారు. రీజినల్ మేనేజర్ ప్రసాద్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా వర్జినియ పొగాకు ఉత్పత్తుల వినియోగం పెరగలేదని, పొగాకు పండించు దేశం లలో కూడా అధిక ఉత్పత్తి ఉందని, పొగాకు డిమాండ్ సప్లై పై ఆధారపడి ఉంటుందని, పొగాకు ప్రధాన వాణిజ్య పంట అని తెలిపారు. రైతులకు పొగాకు బోర్డు వారు అనుమతించిన పంట 4100 కేజీలు మాత్రమేనని తక్కువ విస్తీర్ణంలో నాణ్యమైన పొగాకు పండించాలని, గిట్టుబాటు ధర సాధించుకోవాలని సూచించారు.2024-25 సంవత్సరానికి అధిక పంట పండించిన ఎడల, అధికంగా సర్వీస్ చార్జీలు విధించబడునని తెలిపారు. అనుమతి లేకుండా బ్యారన్ నిర్మాణం చేపట్టవద్దని సూచించారు. రైతులు పంట స్వీయ నియంత్రణ పాటించి, ప్రత్యామ్నాయ పంటలు, మొక్కజొన్న మినుములు వేరుశనగ పంటలు వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐటీసీ కోట్రీస్, పి ఎస్ ఎస్ రఘు, జిపిఐ రవి, రైతు సంఘం అధ్యక్షులు.విల్లురి.రాంబాబు, పిన్నమనేని .మధు, ప్రత్తిపాటి. సత్యనారాయణ, పరిమి జగదీష్,రైతు నాయకులు పాల్గొన్నారు.

### ఇళ్ల స్థలాల సాధనకు సిపిఐ పోరాటం....

# కూటమి ప్రభుత్వ ఎన్నికల హామీని నెరవేర్చాలి

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే.రామకృష్ణ డిమాండ్

**ఎన్టీఆర్ బ్యూరో నవంబర్ 12 సూర్య న్యూస్** ఇళ్ల స్థలాల సాధన కోసం సీపీఐ చేపట్టిన పోరాట కార్యక్రమానికి లబ్దిదారులు ముందుకు రావాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ పిలుపు ఇచ్చారు. సీపీఐ విజయవాడ నగర కార్యవర్గ సమావేశం మంగళవారం సాయంత్రం హనుమాన్ పేట దాసరి భవన్లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన కే రామకృష్ణ మాట్లాడుతూ ఇళ్ల స్థలాల లబ్దిదారుల్లో 90శాతం దళితులు గిరిజనులు మైనార్టీలు వెనుకబడిన తరగతుల వారే ఉన్నారని చెప్పారు. గతంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఒక్కో కుటుంబానికి ఒక్క సెంటు స్థలం కేటాయించి, ఇంటి నిర్మాణానికి లక్షా ఎనభ్కైవేలు మాత్రమే ఇచ్చిందన్నారు. చాలా చోట్ల ఇళ్ల స్థలాల లే అవుట్లు అసంపూర్తిగా ఉన్నాయని కొన్ని ప్రాంతాల్లో ఇళ్ల నిర్మాణం మధ్యలోనే ఆగిపోయిందన్నారు. ఇళ్లు లేక పేదలు అనేక ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ఇసుక ఇటుక ఇనుము కంకర ధరలు పెరిగిన కారణంగా ప్రతి ఇంటి నిర్మాణానికి రూ.5లక్షలు ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు పేదలకు పట్టణాల్లో 2 సెంట్లు గ్రామాల్లో 3 సెంట్లు నివేశన స్థలాలు కేటాయించాలని కోరారు. పేదలకు ఇళ్ల స్థలాల సాధన కోసం సీపీఐ బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ఈ నెల 18వ తేదిన ఇళ్ల




లబ్దిదారులతో సచివాలయాల్లో అర్జీ సమర్పించేలా రాష్ట్ర వ్యాప్తంగా సీపీఐ శ్రేణులు సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు. ఇంటింటి సర్వే నిర్వహించి అర్హుల్కైన పేదల జాబితా రూపొందించాలని సూచించారు. లబ్దిదారులను భారీ ఎత్తున సమీకరించిన అన్ని సచివాలయాల్లో పెద్ద సంఖ్యలో అర్జీలు సమర్పించేలా సీపీఐ నాయకత్వం బాధ్యత తీసుకోవాలన్నారు. అర్జీలు రాయటం, వాటిని సచివాలయాల్లో సమర్పించేందుకు అవసరమైన సహాయ సహకారాలు అందించే బాధ్యత పార్టీ పట్టణ, నగర నాయకత్వాలు తీసుకోవాలన్నారు. గతంలో టీడీపీ ప్రభుత్వం హయాంలో నిర్మించిన టిడ్కో ఇళ్ళకు సంబంధించి వైసీపీ ప్రభుత్వం కంట్రాక్టర్లకు డబ్బులు చెల్లించని కారణంగా ఇళ్లను లబ్దిదారులకు కేటాయించలేదన్నారు. బ్యాంకు రుణాలు తీసుకున్న కారణంగా ఇంటిలోకి వెళ్లకుండానే బ్యాంకు యాజమాన్యం నుంచి రుణాలు చెల్లించాలంటూ లబ్దిదారులకు డిమాండ్ నోటీసులు వస్తున్నాయని చెప్పారు. గ్రామాల్లో కంటే పట్టణాల్లో ఇళ్లలేని పేదలు అధిక సంఖ్యలో ఉన్నారని చెప్పారు. ఈ పరిస్థితుల్లో ఇళ్లు, ఇంటి స్థలాల లబ్బిదారులను సమీకరించి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్, నగర కార్యదర్శి జి కోటేశ్వరరావు, పాల్గొనగా కార్యవర్గ సభ్యులు లింగా బత్తిన శివకుమార్ సమావేశానికి అధ్యక్షత వహించారు.

### రాష్ట్ర స్థాయి క్రీడల్లో పాల్గొన్న

# విద్యార్థీలకు అభినందనలు

### హర్షం వ్యక్తం చేసిన ఉపాధ్యాయ బృందం

**మంత్రాలయం నవంబర్ 12 సూర్య న్యూస్** రాష్ట్ర స్థాయి క్రీడల్లో పాల్గొన్న విద్యార్థీలకు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. మంగళవారం స్థానిక జిల్లా పరిషత్



ఉన్నత పాఠశాల ఆవరణంలో ఇంచార్జీ ప్రధానోపాధ్యాయులు విటోబ రావుతో పాటు ఉపాధ్యాయినీ ఉపాధ్యా యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఇంచార్జీ ప్రధానోపాధ్యాయు లు విటోబరావు మాట్లాడుతూ రాష్ట్రస్థాయి అండర్ 19 ఎస్జీఎఫ్ ఫుట్బాల్ జట్టుకు తమ పాఠశాల విద్యార్థినులు ఎంపిక కావడం జరిగిందని చెప్పారు. పాఠశాలలో 9 వ తరగతి చదువుతున్న విద్యార్థీనీలు బి.రాధమ్మ, కె. ధనశ్రీ ఈ నెల 7వ తేదీన జిల్లా కేంద్రంలోని కర్నూల్ లోని అవుట్డోర్ స్టేడియంలో జరిగిన అండర్ 19 ఫుట్బాల్ ఎస్జీఎఫ్ కర్నూలు జిల్లా జట్టుకు ఎంపిక కావడం జరిగిందన్నారు. మళ్లీ కర్నూల్ జట్టు తరఫున అక్కడనుండి రాష్ట్రస్థాయి పోటీలకు ఈ నెల 8,9,10 వ తేదీ ల్లో గుంటూరు జిల్లా సత్తెనపల్లి లో జరిగిన రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొని తమ పాఠశాలకు గుర్తింపు తెచ్చారని పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయి క్రీడల్లో పాల్గొనే విధంగా విద్యార్థీలకు శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులనుబసవరాజునరసింహరాజులను ఆయనతో ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు చంద్రశేఖర్, రాజశేఖర్, అన్వర్ భాష, ఈరన్న, సుల్తానా మేడం, పుష్పలత, ఉమామహేశ్వరి, సంధ్యారాణి, క్రీడాకారులు పాల్గొన్నారు.

# ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజలు

**పామిడి నవంబర్ 12 సూర్య న్యూస్** ఏకాదశి సందర్భంగా పట్టణంలో ఉన్నటువంటి శ్రీ అనంత గజా గరుడ లక్ష్మీనారాయణ స్వామి దేవాలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సుదర్శన చక్ర యాగం విష్ణు సహస్ర పారాయణం శ్రీదేవి భూదేవి విగ్రహాలు పల్లకిలో కమిటీ ఆధ్వర్యంలో ఆలయం చుట్టూ ప్రదక్షణ చేశారు అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ప్రధాన అర్చకుడు మాట్లాడుతూ ప్రతి ఏకాదశి ఈ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం మానవాతిగా వస్తుంది ఏకాదశి రోజు స్వామివారిని దర్శించుకుంటే వారి కుటుంబాలు ఆరోగ్యంగా ఉంటూ అన్ని రకాల అభివృద్ధి చెందడం ఖాయమని భక్తాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు భక్తాదులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### సీఎం చంద్రబాబు నాయుడు చేతులు మీదుగా

# ప్రిన్సిపాల్ నాగరాణికి ఉత్తమ టీచర్ అవార్డ్

### వృత్తినే దైవంగా బావించి సేవలందిస్తున్నా ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ నాగరాణి

### అవార్డు గ్రహీతకు అభినందనలు తెలిపిన అధ్యాపక బృందం

**చిన్నగొట్టిగల్లు నవంబర్ 12 సూర్య న్యూస్** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ చేతులు మీదుగా చిన్నగొట్టిగల్లు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ డాక్టర్ నాగరాణి విశిష్ట సేవలకు స్టేట్ బెస్ట్ టీచర్ అవార్డును గౌరవ పురస్కారంతో అందించి సత్క రించారు.




మంగళవారం చిన్న గొట్టిగల్లు స్థానిక విలేకరుల సమావేశంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ డాక్టర్ నాగరాణి మాట్లాడుతూ వృత్తినే దైవం గా బావించి విద్యార్థుల భవి ష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. సీఎం చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చేతులు మీదుగా అవార్డు ను అందుకోవడం నా జీవిత కాలంలో మరపురాని తీపి జ్ఞాపకం గా మిగులుతుందన్నారు.వారికి కృతజ్ఞతలు తెలిపారు.2012 వ సంవత్సరంలో ఏపీపీఎస్ ద్వారా రాజనీతి అధ్యాపకురాలుగా తంబళ్లపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేసిన ఆమె,ఏపిడిఆర్ సితో ఎంతోమంది విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు నిచ్చానన్నారు.2015లో పీలేరు ప్రభుత్వ బాలికల కళాశాలకు బదిలీపై వచ్చి విద్యా బోధనలో మంచి తర్ఫిదునిచ్చి విద్యార్థుల భవిష్యత్తుకు ఉన్నతంగా కృషి చేసినట్లు తెలిపారు.2021వ సంవత్సరంలో చిన్నగొట్టిగల్లు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు బదిలీపై వచ్చిన డాక్టర్ నాగరాణి ఎంతోమంది విద్యార్థుల భవిష్యత్తుకు మార్గదర్శకంగా నిలిచింది. కళాశాల లో విద్యార్థులకు కనీస అవసరాలు లేక శిథిలావస్థకు చేరుకున్న కళాశాలను,సామజిక స్పృహతో దాతల సహకారాన్ని కోరి నూతన భవన నిర్మాణాలు చేపట్టేలా కృషి చేయడంలో ఆమె పాత్ర అభినందనీయం.నిరుపేదల విద్యార్థులకు కావలసిన పుస్తకాలు యూనిఫామ్ వగైరా వంటి వితరణలను దాతల సహకారంతో సమకూర్చి విద్యార్థుల అవసరాలను తీర్చిన ఘనత ప్రిన్సిపాల్ డాక్టర్ నాగరాణి కే దక్కుతుంది . విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు ఆమె అందించిన సేవలు,మరోవైపు కళాశాల అభివృద్ధికి అందించిన తోడ్పాటుతో కళాశాలను ప్రగతి వైపు నడిచేలా చేసాయి.ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ నాగరాణి విశిష్ట సేవలను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం ఆమెను స్టేట్ బెస్ట్ టీచర్ అవార్డును గౌరవ పరిష్కారంగా అందించి సత్కరించడం అభినందనీయమని పలువురు అధ్యాపకులు ఆమెకు తమ అభినందనలు తెలియజేశారు.

# వైఎస్ ఆర్‌సిపి తీర్మానం పట్ల హర్షం

### ద్వారంపూడి నిర్ణయం అభినందనీయం

**కాకినాడ బ్యూరో నవంబర్ 12 సూర్య న్యూస్** ఐదు నెలల్లో కాకినాడ ఎన్నికలు జరగకుంటే వచ్చే ఏడాది నిధులు కూడా దక్కవుఅని సామాజికవేత్త దూసర్లపూడి రమణరాజు అన్నారు. పొరుగునఉన్న పంచాయతీల విలీనంతో కాకినాడ నగరపాలక సంస్థ ఎన్నికలు నిర్వహించాలని బాధ్యతాయుత ప్రధానప్రతిక పక్షంగా వైఎస్ఆర్ కాంగ్రెస్'పార్టీప్రజా హిత తీర్మానం చేయడంపట్ల పౌరసంక్షేమ సంఘం కన్వీనర్ సామాజికవేత్తదూసర్లపూడి రమణరాజు హర్షంవ్యక్తం చేశారు. మాజీ శాసనసభ్యులు ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి నిర్ణయం పట్ల ప్రజలు సంపూర్ణ హర్షంవ్యక్తం చేశారు.2004లో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు పరిసర గ్రామాల విలీనం పై చర్యలు వహించారని వాటిని నగరంలో కలిపే పూర్తి స్థాయి విధి విధానాలు అమలు చేయకపోవడం వలన కోర్టు వ్యాజ్యాల కు కారణమైందన్నారు. 2016లో మరోసారి తెదేపా హయాం నందు ప్రభుత్వ గెజిట్ ద్వారా తూరంగి ఇంద్రపాలెం చీడిగ వాకలపూడి వలసపాకల రమణయ్యపేట స్వామి నగరం టీచర్స్ కాలనీ విలీనం పై గవర్నర్ ఆర్డినెన్స్ చర్యలు చేసినప్పటికి దస్త్రాల ను కార్పొరేషన్ కు అప్పగించకుండా అప్పటి కలెక్టర్ నీతూ కుమారి ప్రసాద్ అజమాయిషితో వెనక్కివ్వడం వలన బేతాళుడు తిరిగి చెట్టెక్కిన చందంగా విలీనం తంతు సగంలోనే నిలిచిపోయిందన్నారు. 2017లో ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ ప్రకటించడంతో సాంకేతిక సమస్యలు ఎదురయ్యి అప్పటికే స్మార్ట్ సిటీ నిధులు 20 కోట్లు వెచ్చించి అభి వృద్ధి చేసిన స్వామి నగరం టీచర్స్ కాలనీ కలపరాదని కోర్టు వ్యాజ్యం వేయించి పంచాయతీల



విలీనం జరగకుండా ఉద్దేశ్యపూర్వకంగా అడ్డుపడ్డారన్నారు. ఫలితంగా 48 డివిజన్లకే హైకోర్టు తీర్పుతో అత్యయిక పరిస్థితుల నడుమ ఎన్నికలు జరిగాయి.జిల్లా కలెక్టర్ రాష్ట్ర ప్రభుత్వానికి సమచితమైన నివేదిక ఇచ్చారని రెండేళ్లుగా కార్పొరేషన్ ఎన్నికలు లేకుండా ఉన్నాయని 14 ఏళ్లుగా విలీన గ్రామాలు పంచాయతీ పాలన లేకుండా ఉన్నందున జనాభా ప్రాతిపదిక నిధులు ఆర్థిక సంఘం ద్వారా రావడంలేదని తక్షణం వాటికి ఎన్నికలు నిర్వహించాల్సిన అవసరం ఆవశ్యకత ఉందని తెలిపిన నివేదికలో గత లోపాలు అన్ని బహిర్గతం చేయడం జరిగిందన్నారు. పంచాయతీ రాజ్ చట్టం నుండి 8 గ్రామాల ను వేరు చేసిన తర్వాత తిరిగి చేర్చుకునే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి లేదన్నారు. ఉపాధి హామీ పథకం మాత్రమే అమలులో ఉందన్నారు. ఆర్థిక సంఘం స్టాంప్ డ్యూటీ నిధులు రాకపోవడం వలన 140 కోట్ల రూపాయల అభివృద్ధి కనుమరుగయ్యిందన్నారు. అర్బన్ డెవలప్మెంట్ అథారిటీకి భవన నిర్మాణాల ఫీజులు తరలిపోతున్నాయన్నారు.కాకినాడ నగరానికి 2010 నుండి 16 వరకు గతంలో 60 కోట్ల రూపాయలు గత రెండు ఏళు ్లగా 20 కోట్ల రూపాయలు రాకపోవడం వలన ఆర్థిక మాంద్యం ఏర్పడిందన్నారు.14ఏళ్ల దీర్ఘకాలికంగా పంచాయతీల విలీనప్రతిష్టంభన కాకినాడకే ఎదురయ్యిం దన్నారు. 2025-26 ఆర్థిక సంఘం నిధులు సక్రమంగా రావాలంటే 5నెలల్లో ఉగాది నాటికి పొరుగు పంచాయతీల విలీనంతో కాకినాడ కార్పొరేషన్ ఎన్నికలు నిర్వహించాల్సిన బాధ్యత కూటమి ప్రభుత్వంపై ఉందన్నారు.అత్యవసర ప్రాతిపదిక గా విలీన పంచాయతీల దస్త్రాలు కార్పొరేషన్ కు స్వాధీనం చేయిస్తే ఐదున్నర లక్షల జనాభా గా 65 డివిజన్లు ఏర్పడి ఎన్నికల కమిషన్ స్థానిక ఎన్నికలను నిర్వహించే అవకాశం ఉంటుందన్నారు. సిటీఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వర రావు, రూరల్ఎమ్మెల్యే పంతం వెంకటేశ్వరరావు, జిల్లా మంత్రి ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, ఇన్చార్జ్ మున్సిపల్ మంత్రి పొంగునూరు నారాయణ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,సకాలంలో స్థానిక ఎన్నికలకు ప్రత్యేక శ్రద్ధ చేస్తేనే వచ్చే ఏడాదికి ఆర్థిక సంఘం నిధులు రాగలవన్నారు. జిల్లా యంత్రాంగం చేపట్టాల్సిన చర్యలను ఇప్పటికే కలెక్టర్ సగిలి షాన్ మోహన్ నిబద్ధతతో పూర్తి చేశారని రాష్ట్ర ప్రభుత్వం వహించే చర్యల మీదనే కాకినాడ భవిష్యత్తు ఆధారపడి ఉందని నగర రూరల్ ప్రాంతాల పాత్రికేయుల కు వెల్లడించారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## ర్యాలీ కేశవ స్వామి కి భక్తులు విరాళం

**ఆత్రేయపురం నవంబర్12 సూర్య న్యూస్:** ర్యాలీ కేశవ స్వామికి భక్తులు విరాళం అందజేశారు.5 బుధవారాలు చేస్తే చాలు కోరిన కోర్కెలు తీర్చే ప్రముఖ పుణ్యక్షేత్రం



ముందు పురుషరూపం వెనుక స్త్రీ రూపం కలిగిన స్వయంభు ర్యాలీ జగన్మోహిని కేశవ స్వామి అన్నదాన అభివృద్ధికి పెనుమంట్ర మండలం ఆలమూరు గ్రామానికి చెందిన ఇందుకూరు బాల బంగార్రాజు స్వాతి దంపతులు ఇద్దరూ కలిసి 12000 రూపాయలు ఆలయ అధికారులకు అందజేశారు. ఆలయ దాతలకు కార్య నిర్వహణ అధికారి భాగవతుల వెంకటరమణమూర్తి, అసిస్టెంట్ శ్రీను అర్చక స్వాములు స్వామివారి చిత్రపటం అందజేసి శేషా వస్త్రంతో సత్కరించారు.

## కాపవరం గ్రామంలో జనవాణి
# ప్రజా సమస్యల పరిష్కార వేదిక

**సమస్యలను వినతుల రూపంలో బత్తుల వెంకటలక్ష్మి అందజేసిన ప్రజలు**

**తూర్పుగోదావరి/కోరుకొండ నవంబర్ 12 సూర్య న్యూస్:** ప్రజా సంక్షేమమే ధ్యేయంగా రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ అడుగులు వేస్తున్నారు.ప్రజా సమస్యల





పరిష్కారానికి జనవాణి కార్యక్రమాన్ని కోరుకొండ మండలం, కాపవరం గ్రామంలో సోమవారం ఉదయం 10 గంటల నుంచి ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ సతీమణి బత్తుల వెంకటలక్ష్మి కోరుకొండ మండలంలోని వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన ప్రజల వద్ద నుంచి అర్జీలు స్వీకరించారు.గత ప్రభుత్వం పథకాల పేరుతో ప్రజలను మోసం చేసి భారీగా కోట్ల రూపాయల అవినీతి అక్రమాలు జరిగిన ఇల్లు, ఇళ్ల స్థలాలు, రేషన్ కార్డులు, పెన్షన్లు, వీధి లైట్లు వంటి సమస్యలతో ప్రజలు వినతి పత్రాలు అందించారు. వీటితోపాటు పంటలు దెబ్బతిన్న రైతులు, రోడ్ల డ్రైనేజీ సమస్యలతో ఇబ్బంది పడుతున్న ప్రజలు తమ సమస్యలను అర్జీల రూపంలో శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మికి అందించారు.ఈ కార్యక్రమంలో జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొంతమూరులో నాబార్డు ద్వారా గ్రామీణ
# గిరిజన ఉత్పత్తుల అమ్మక కేంద్రం ప్రారంభం

**మహిళలను స్వయం శక్తివంతులుగా**

**పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి: నాబార్డ్ ఏజీఎం డాక్టర్ వైఎస్ నాయుడు**

**రాజమహేంద్రవరం (రూరల్) నవంబర్ 12 సూర్య న్యూస్:** కొంతమూరు గ్రామంలో గ్రామీణ గిరిజన ఉత్పత్తుల అమ్మక కేంద్రం (రూరల్ మార్ట్) ను శ్రీ శక్తి స్వయం





సహాయక సంఘం ద్వారా ఏర్పాటుచేసిన రూరల్ మార్ట్ ను ప్రారంభించినారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వయం సహాయక బృందాల ద్వారా తీసుకుని రాబడిన ఉత్పత్తులను ఈ మార్ట్ అమ్మి లాభాలను సమకూరుస్తుందని తెలిపారు. మహిళలను స్వయం శక్తివంతులుగాను, పారిశ్రామికవేత్తలు గాను రూపొందించుకు ఈ మార్ట్ వారికి తోడ్పాటు నిస్తుందన్నారు.స్వయం సహాయక సంఘాల మహిళల అభివృద్ధికి వివిధ కార్యక్రమముల ద్వారా వారి అవసరమగు శిక్షణనిచ్చి ప్రోత్సహించుటకు “నాబార్డు' పూర్తిగా సహకరిస్తుందని తెలిపారు. కొంతమూరులో ప్రారంభించిన ఈ రూరల్ మార్ట్ విభాగము ‘%ూూూ్రాజు-చీ+ూ%, రాజమహేంద్రవరం” వారి పర్యవేక్షణలో నడుపబడుతుందని తెలియజేసారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కో-ఆర్డినేటర్ పి. విజయ్ కుమార్, డ్వాక్రా గ్రూప్ లీడర్ బి. సుగణ, శ్రీ శక్తి స్వయం సహాయక సంఘ సెక్రటరీ పి. రమాప్రభ, ఉప్పలపాటి మోహనరావు తదితరులు పాల్గొనినారు

## జిల్లాలో 318 మందిపై ఓపెన్ డ్రింకింగ్ కేసులు నమోదు

**రాజమహేంద్రవరం (సిటీ) నవంబర్ 12 సూర్య న్యూస్:** మద్యం సేవించి వాహనాలు నడిపిన, ఓపెన్ డ్రింకింగ్ చేసిన అట్టి వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు



తీసుకుంటామని తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ ఆదేశాల మేరకు ఎన్ఫోర్స్మెంట్ వర్క్ మరియు రోడ్డు ప్రమాదాల నివారణ కొరకు జిల్లా అంతట డ్రంక్ అండ్ డ్రైవ్ మరియు ఓపెన్ డ్రింకింగ్ బుక్ చేసేలా ట్రాఫిక్ జిల్లా పోలీస్ యంత్రాంగం నియమించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో ప్రతిరోజు అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ మరియు ఓపెన్ డ్రింకింగ్ చేసిన వారిపై కేసులు పెడతామని, అట్టి వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని, వారిని కోర్టు ముందు హాజరు పరుస్తామని తెలిపారు.

## 60 మంది మహిళ రక్షక్ సిబ్బందితో బైక్ ర్యాలీ

**తూర్పుగోదావరి పోలీసులు అవగాహన బైక్ ర్యాలీ**






**రాజమహేంద్రవరం (సిటీ) నవంబర్ 12 సూర్య న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లా ఎడిషన్ ఎస్పి( లా అండ్ ఆర్డర్) అల్లూరి వెంకట సుబ్బరాజు డి.ఎస్.పి (సౌత్ జోన్) భవ్య కిషోర్ మరియు ఇన్స్పెక్టర్( మహిళా పి.ఎస్) కే.మంగాదేవి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ జరిపారు. జిల్లా పోలీస్ కార్యాలయం నుంచి ఏ.వి అప్పారావు రోడ్డు, ఆర్టీసీ కాంప్లెక్స్, కోటిపల్లి బస్టాండ్, దేవి చౌక్ మీదుగా మహిళా పోలీస్ స్టేషన్ వరకు అవగాహన బైక్ ర్యాలీ నిర్వహించారు. మహిళలలో ధైర్యాన్ని నింపి, జిల్లాలో మహిళలకు జిల్లా పోలీసు వారు అండగా ఉంటారని భరోసానిస్తూ, మహిళలపై దాడులు అరికట్టేందుకే ఈ అవగాహన బైక్ ర్యాలీ నిర్వహించినట్లుగా ఎస్పీ నరసింహ కిషోర్ తెలియజేశారు.

# ప్రకృతి సేద్యంతోనే జీవ వైవిధ్య మనుగడలు

**రా..రమ్మని రా...రా రమ్మని..రైతన్నలను పొలం పిలుస్తోంది ..జడలు విప్పిన 14 రకాల ప్రభుత్వ శాఖల సేవలతో పునీతులైన రైతన్నలు**

**ప్రభుత్వసేవలతో రైతుల్లో చిగురించిన ఆశలు ...వ్యవసాయ శాఖ అధికారి ఏవో ధనలక్ష్మి**

**చిన్నగొట్టిగల్లు నవంబర్ 12 సూర్య న్యూస్ :** జీవ వైవిద్యానికి ఆధారమైన భూ సంరక్షణ ప్రకృతి సేద్యంతోనే సాధ్యమవుతుందని మండల వ్యవసాయ శాఖ అధికారిణి ధనలక్ష్మి అన్నారు.మంగళవారం తిప్పిరెడ్డిగారిపల్లి జంగావాండ్లపల్లి పంచాయతీ రైతుల పంటపోలాలల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏ.వో ధనలక్ష్మి మాట్లాడుతూ వరి సాగులో తక్కువ పెట్టుబడులతో ఎక్కువ దిగుబడులు సాధించే లక్ష్యంగా ప్రభుత్వం “పొలం పిలుస్తోంది” కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు.ఈ కార్యక్రమం లో భాగంగా వారంలో ప్రతి మంగళ, బుధవారాల్లో రోజుకు రెండు గ్రామాల్లో కార్యక్రమం నిర్వహించేలా కార్యాచరణ చేస్తున్నట్లు తెలిపారు.మండల ఉద్యాన శాఖ అధికారిణి శివకుమారి మాట్లాడుతూ ఉద్యాన పంటల పై రైతులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.ప్రభుత్వం అందించే సబ్సిడీలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. వ్యవసాయ అనుబంధ శాఖలైన మత్స్య, ఉద్యాన, పట్టు, పరిశ్రమ,సేంద్రియ, మార్కెటింగ్ శాఖల అధికారులు పొలంబాట పట్టే దిశగా ప్రభుత్వం సంకల్పించిందన్నారు




.రైతులు ఆధునిక పంటలపై దృష్టి సారించేలా చర్యలు చేపట్టడంతో పాటుగా సంబంధిత వ్యవసాయ శాస్త్రవేత్తలు అన్నదాతలను కలిసి, వ్యవసాయ సాగు కష్టాలు తెలుసుకుని నూతన దిగుబడులపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు . ఖరీఫ్, రబీ సాగుల్లో నాలుగు నెలల వంతున “పొలం పిలుస్తోంది” నిర్వహించేలా అధికారులు ప్రణాళిక రూపొందించామన్నారు .పంట దిగుబడి తగ్గడానికి కారణాలు తెలుసు కోవడం, సూక్ష్మ పోషకాల లోపాలను గుర్తించి భూసారం పెంచేలా సూచనలు చేయడం, భూసార కార్డుల పంపిణీ, తుంపర, బిందు సేద్యం పథకం దిశగా ప్రోత్స హించడం పై రైతులకు అవగాహన కల్పించనున్నారు . కౌలు రైతులకు గుర్తింపు కార్డుల జారీ, రైతు మిత్ర సంఘాల ఏర్పాటు, వ్యవసాయ సంఘాల ద్వారా రుణాలు మంజూరు, ప్రకృతి సేద్యాన్ని ప్రోత్సహించడం, రసాయన ఎరువుల వినియోగం తగ్గించేలా రైతులకు అవగాహన కల్పించారు. వ్యవసాయ రంగానికి అనుబంధంగా ఉన్న 14 శాఖల సేవలు వినియోగించుకోవాలని అధికారులు సూచించారు.పొలం పిలుస్తోంది కార్యక్రమం రైతులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ అసిస్టెంట్ కిషోర్ మరియు సిబ్బంది రైతులుతదితరులు పాల్గొన్నారు.

## అవినీతి ఆరోపణలు రాకుండా
# విధులు నిర్వహించాలి

**ప్రత్యేక అధికారి జనార్ధన్ రావు**

**మహానంది నవంబర్ 12 సూర్య న్యూస్** ఉపాది పనులలో ఎటువంటి అవినీతి ఆరోపణలు రాకుండా విధులు నిర్వహించాలని జిల్లా నీటి యాజమాన్య సంస్థ పథక సంచాలకులు





,ప్రత్యేక అధికారి జనార్దన్ రావు సూచించారు. 2023-2024ఆర్థిక సంవత్సరానికి గాను మహానంది మండలంలో జరిగిన ఉపాధి హామీ పథకం పనులపై ప్రజావేదిక కార్యక్రమం ఎంపిడిఓ మహమ్మద్ దౌల అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా మండలంలో జరిగిన 878 పనులకు 6కోట్లా17లక్షల 90వేళా411రూపాయలు ఖర్చు చేసినట్లుగా తెలిపారు. అయితే ప్రజావేదికలో 29వేళా 121రూపాయ లు అవినీతి ఆరోపణలు రావడంతో వెంటనే సంబందీకులతో ప్రభుత్వానికి కట్టించాలని ఆదేశించారు. ఎవరైనా అవినీతికి పాల్పడ్డారని తెలిస్తే విదులనుండి తొలగిస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో జడ్ పి టి సి మహేశ్వర రెడ్డి,నంద్యాల, ఆత్మకూరు ఎపిడి బాలాజీ నాయక్,అన్వర్ బేగం, జిల్లా విజిలెన్స్ అధికారి షిబా, సామాజిక తనిఖీ బృందం రాష్ట్ర రిసోర్స్ పర్సన్ కాంతయ్య, ఏ పి ఓ మనోహర్, ఏవో శ్రీనివాస రెడ్డి, ఏ ఈ రాముడు, ఈ సి రామేశ్వర రెడ్డి, డి ఆర్ పి లు, టి ఏ లు, ఎఫ్ ఏ లు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య రాష్ట్ర కార్పొరేషన్ చైర్మెన్ రాకేష్ అన్నకి
# శుభాభినందనలు

**చిట్టూరి పవన్ కుమార్ తెలుగు యువత**

**విజయవాడ నవంబర్ 12 సూర్య న్యూస్** ఆర్యవైశ్యులఆత్మబంధువు ఆర్యవైశ్య వ్యాపారస్తులకు అత్యంత ఆప్తుడు సేవా కార్యక్రమాల నిరంతరం శ్రమించే సేవకుడు రాష్ట్ర



ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంత్రివర్యులు లోకేష్ బాబు కు సైనికుడుగా మరియు విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని తెలుగుదేశం పార్టీ నేతలు మరియు కూటమి పార్టీ నాయకులు ఆదేశాలు మేరకు పార్టీ విజయానికి కృషి చేసినటువంటి మా ఆర్యవైశ్యుల యువనేత డూండీ రాకేష్ చేసిన సేవలను రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రన్న. మా తెలుగుదేశం పార్టీ నాయకులు .డూండీరాకేష్ అన్నని రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ గా ఉన్నతమైన పదవి ఇవ్వడం చాలా హర్షం అని ఈ సందర్భంగా సీఎం చంద్రన్న కి లోకేష్ బాబుకి. కూటమి నేతలకు. తెలుగుదేశం పార్టీ ఆర్యవైశ్యుల కులస్తుల సంఘాల తరపున మరియు ముఖ్యంగా విజయవాడ పశ్చిమ నియోజకవర్గం తెలుగు యువత నాయకుడు చిట్టూరి పవన్ కుమార్ శుభాభినందనలు తెలియజేశారు.

## అభివృద్ధి ప్రణాళిక తయారీ శిక్షణ కార్యక్రమం

**హిందూపురం నవంబర్ 12 సూర్య న్యూస్** గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళిక శిక్షణ కార్యక్రమంపై సిబ్బందికి శిక్షాణా కార్యక్రమం నిర్వహించారు.హిందూపురం మండలం




ఎంపిడివో సరస్వతి అధ్యక్షతన ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జీ పీ డి పి గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక తయారీ శిక్షణ కార్యక్రమానికి అందరూ మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు ,డిజిటల్ సహాయకులు, వివో లీడర్లు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీ కాళహస్తి స్టేట్ ట్రైనింగ్ సెంటర్ ప్రిన్సిపాల్ విద్యారమ హాజరు అయి శిక్షణ కార్యక్రమం సజావుగా జరిగింద నందుకు హర్షం వ్యక్తం చేశారు.

## మందకృష్ణ పర్యటన...
# విజయవంతం చేయండి

**హిందూపురం నవంబర్ 12సూర్య న్యూస్** అణగారిన హక్కుల ఉద్యమ కారుడు, ఎస్సీ వర్గీకరణ సాధకుడు మందకృష్ణ మాదిగ ఈనెల 16 వ తేదీన ఉమ్మడి అనంతపురం జిల్లా



కేంద్రానికి విచ్చేయుచున్న సందర్భంగా హిందూపురం నియోజకవర్గం వ్యాప్తంగా మాదిగలు, మాదిగ ఉపకులాలు పెద్దఎత్తున తరలి వచ్చి మందకృష్ణ గపర్యటన దిగ్విజయం చేయాలని ఎమ్మార్పీఎస్, ఎం ఈ ఎఫ్ ఆధ్వర్యంలో హిందూపురం పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన పత్రికా విలేకరుల సమావేశంలో పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమం లో ఎం ఈ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మధుసుధన్, ఎమ్మార్పీఎస్ నాయకులు ఆంజినేయులు, ఎమ్మార్పీఎస్ తాలుక అధ్యక్షులు సతీష్, ఎం ఈ ఎఫ్ రామకృష్ణ, శివ, రాము, ఆర్టీసీ కిరణ్ కుమార్, ఎమ్మార్పీఎస్ నాయకులు నాగార్జున, సింగిరెడ్డిపల్లి నాగరాజు, విక్కి, సడ్లపల్లి నాగరాజు, మేళాపురం నాగన్న, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో ఎమ్మార్పీఎస్ నాయకులు, ఎం ఈ ఎఫ్ నాయకులు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం అలుపెరుగని పోరాటం చేసిన మంద కృష్ణ మాదిగ ఆశయానికి అనుగుణంగా ఇటీవల ఏ బి సి డి వర్గీకరణకు సుప్రీం కోర్ట్ తీర్పు ఇవ్వడం హర్షించ తగ్గ విషయం అన్నారు,సుప్రీం కోర్ట్ ఆదేశాల మేరకు సీఎం చంద్రబాబు నాయుడు మంచి మనసుతో వర్గీకరణకు చర్చలు ప్రారంభించడం జరిగిందన్నారు, ఈనెల 16న అనంతపురం నగరంలో జరుగు మాదిగల ఆత్మీయ సమావేశానికి ముఖ్యఅతిథిగా మంద కృష్ణ మాదిగ హాజరవుతున్నారని ఈ కార్యక్రమం జయప్రదం చేయడానికి మాదిగలందరూ అనంతపురం పట్టణానికి తరలిరావాలని కోరారు.

# దళితులందరూ కంబాల శ్రీనివాస రావు వెంటా నడవడానికి సిద్ధం

**దళిత నాయకుడు వరసాల ప్రసాద్**

**తూర్పుగోదావరి /గోకవరం నవంబర్ 12సూర్య న్యూస్:** భారతీయ జనతా పార్టీలో చేరుతున్న విశ్వ హిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు వెంట దళితులు నడవడానికి సిద్ధంగా ఉన్నారని, దళిత నాయకుడు వరసాల ప్రసాద్ అన్నారు. స్థానిక బంగాళాపేట లోని దళిత సేన నాయకులు ఆధ్వర్యంలో సోమవారం రాత్రి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దళిత నాయకుడు వరసాల ప్రసాద్ మాట్లాడుతూ కష్టాలలో ఉన్న దళితులకు నేను ఉన్నానంటూ ముందుకు వచ్చి వారి కష్టాలు, కన్నీళ్లను తుడుస్తున్న ఏకైక వ్యక్తి ఎవరైనా ఉన్నారంటే అది ఒక కంబాల శ్రీనివాసరావు మాత్రమే అని అన్నారు. అటువంటి గొప్ప మనసున్న మహా వ్యక్తికి తోడుగా మద్దతుగా నిలిచి ఆయన వెంట నడవాలని దళిత పెద్దలు, యువత, మహిళలను సమావేశంలో కోరడం జరిగిందని తెలిపారు. దీనికి దళితులందరూ సానుకూలంగా స్పందించి, అయన వెంట బీజేపీ లో చేరడానికి సుముఖతంగా ఉన్నారని తెలిపారు. అనంతరం ఇటీవలే



మృతి చెందిన గోకవరం గ్రామానికి చెందిన దళితుడు గోళ్ళ లచ్చయ్య కుటుంబ సభ్యులను రామ సేనా అధ్యక్షులు కంబాల శ్రీనివాస రావు పరామర్శించి, దైర్యం చెప్పారు. వారికి కార్యం నిమిత్తం 10,000 వేలు రూపాయలను ప్రకటించారు. వాటిని దళిత నాయకుడు వరసాల ప్రసాద్ మృతుడు భార్య గోళ్ళ నాగరత్నం కి అందజేశారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు మామిడి అయ్యప్ప, ఇనకోటి బాపన్న దొర, తామర్ల రాంబాబు, డాక్టర్ వల్లూరి జగన్నాధ రావు శర్మ, కట్టా నూకేశ్వర విజయ్ కళ్యాణ్, దళిత నాయకులు బిజ్జి రాజు, మచ్చ మోహన్, మందపాటి సతీష్ కుమార్, నాగరపు నాగరాజు, గోల్లి చిన్ని మచ్చ మురళి, మడతల రమేష్, బొమ్మ రెడ్డి శీను,గౌరీ శంకర్, తదితరులు పాల్గొన్నారు.

సూర్య

బుధవారం 13 నవంబర్, 2024

### గ్రామ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని

# ఆర్డీవోకు ఫిర్యాదు

**నడిగూడెం :** మండలంలోని వేణుగోపాలపురం గ్రామ కార్యదర్శి విజయలక్ష్మి పై చర్యలు తీసుకోవాలని గ్రామానికి చెందిన ఓ బాధితుడు కోదాడ ఆర్డీవో సూర్యనారాయణకు ఫిర్యాదు చేశారు. సర్వేలో భాగంగా వివరాలు కావాలని కార్యదర్శి విజయలక్ష్మి గ్రామ పంచాయితీ సిబ్బందితో సమాచారం ఇచ్చినట్లు బాధితుడు పేర్కొన్నాడు. దానికి అనుగుణం కోదాడ నుంచి గ్రామానికి వెళ్లిన బాధితుడికి కార్యదర్శి ఊహించని విధంగా అనుచిత వాఖ్యలు చేసినట్లు ఆరోపించారు. సర్వే అని చెప్పి సామాన్యుల పట్ల కార్యదర్శి ప్రవర్తిస్తున్న తీరు పట్ల గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు. ఇంటింటికి తిరగి వివరాలు సేకరించాల్సిన కార్యదర్శి గ్రామ పంచాయితి కార్యాలయంలో తప్పుడు సర్వే చేస్తున్నట్లు బాధితుడు ఫిర్యాదులో పేర్కొన్నారు. గ్రామంలో విచారణ జరిపి కార్యదర్శి విజయలక్ష్మి పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.




### సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన

# ఎమ్మెల్యే కృష్ణారావు


**కూకట్‌పల్లి :** క్యాంపు కార్యాలయంలో కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సోమవారం కూకట్ పల్లి నియోజకవర్గం కు చెందిన 27 మంది లబ్దిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా 9,45,000 /- రూపాయల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనారోగ్యంతో వివిధ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆర్థిక సహాయం కోసం ఎదురుచూస్తున్న వారికి సీఎం సహాయ నిధి ఆర్థిక సహాయం ఎంతో సహాయపడుతుందని అన్నారు. ఎవరైనా పేదవారు అనివార్య పరిస్థితులలో ప్రవేట్ ఆసుపత్రులలో చేరి ఆర్థిక ఇబ్బందులకు గురైతే వారికోసం ప్రభుత్వ ఆసుపత్రిలోనే కార్పొరేట్ కు ధీటుగా వైద్యసేవలు అందిస్తున్నారని, ఈ సేవలను పేదవారు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.



### రేవంత్ రెడ్డి వీడియోతో సర్వే అధికారులకు

# ఎమ్మెల్యే కృష్ణారావు ఝలక్

**కూకట్‌పల్లి :** కూకట్‌పల్లి బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తన నివాసానికి కులగణన సర్వే చేయటానికి వచ్చిన అధికారులకు ఝలక్ ఇచ్చారు. టీడీపీలో ఉన్నప్పుడు సీఎం రేవంత్ రెడ్డి ఆనాటి బీఆర్‌ఎస్ ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వేను తప్పుబడుతూ మాట్లాడిన వీడియోను వారికి చూపించాడు. ఆరోజు సర్వే వద్దని ఇప్పుడు ఏ ముఖంతో రేవంత్ రెడ్డి సర్వే చేపడుతున్నారని ఎమ్మెల్యే కృష్ణారావు సర్వే అధికారులను నిలదీశారు. నాడు ప్రతిపక్షంలో ఉన్న రేవంత్ రెడ్డి అప్పటి సీఎం కేసీఆర్ ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేను వ్యతిరేకిస్తూ మెడకాయ మీద తలకాయ ఉన్నాడెవడైనా.. బుద్ధిన్నోడెవడైనా అడ్డమైనోళ్లను ఇంటికి పంపించి మన వివరాలను వాళ్ల చేతిలో పెట్టమంటాడా అని దుయ్యబట్టారని ఎమ్మెల్యే కృష్ణారావు గుర్తు చేశారు. ప్రజల ఆస్తులు అంతస్తులు, వాహనాలు, తదితర స్థిర చర ఆస్తుల వివరాలు ఎలా సేకరిస్తారని ఆనాడు రేవంత్ రెడ్డి మాట్లాడారని ఇప్పుడు మా ఇంటికి సర్వే కోసం వచ్చిన మీరు అడ్డమైనోళ్లా అంటూ ఎన్యూమరేటర్లను ఎమ్మెల్యే కృష్ణారావు ప్రశ్నించారు. ప్రజలకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్వహిస్తున్న సర్వే మీద అనుమానాలున్నాయని, సర్వే వివరాలతో సంక్షేమ పథకాలు తొలగిస్తారన్న సందేహం ప్రజల్లో ఉందన్నారు. పేదలకు అందుతున్న సంక్షేమ పథకాలను తొలగించమని..అందుకు మాదే బాధ్యతని ఎన్యూమరేటర్లు కాగితం మీద రాసివ్వాలని కృష్ణారావు డిమాండ్ చేశారు. బీసీలకు న్యాయం కోసం, రిజర్వేషన్ల పెంపు కోసం సర్వేకు సహకరిస్తామని, లబ్ధిదారుల పథకాల్లో కోత విధిస్తే సహించేది లేదంటూ సర్వే అధికారులు అడిగిన వివరాలు అందించారు.



### విద్యా వ్యవస్థలో పలుమార్పులు తెచ్చిన మహానీయుడు

# మౌలానా అబుల్ కలాం ఆజాద్

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

**సూర్యాపేట :** భారతరత్న పురస్కార గ్రహీత కేంద్ర తొలి విద్యాశాఖ మంత్రి అబ్దుల్ కలాం ఆజాద్ 136 జయంతి వేడుకలను జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సోమ వారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో ఘనంగా నిర్వ హించారు. జిల్లా కలెక్టర్ తేజస్ ఈ వేడుకలలో పాల్గొని మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ విద్యా వ్యవస్థలో పలుమార్పులు తెచ్చిన మహానీయుడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యాశాఖ మంత్రిగా పనిచేసిన ఆజాద్ ను వారు చేసిన సేవలను కలెక్టర్ కొనియాడారు.ప్రతి సంవత్సరం నవంబర్ 11వ తేదీన జాతీయ విద్యా దినోత్సవం నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఒక రచయితగా, కవిగా ,ఉద్యమ నేతగా, విద్యావేత్తగా, రాజకీయవేత్తగా అనేక సేవలందించారని ఆజాద్ మైనారిటీ అభ్యున్నతికి చేసిన సేవలను ఈ సందర్భంగా కలెక్టర్ గుర్తు చేశారు. అనంతరం మైనార్టీ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సూర్యాపేటలోని జడ్పీహెచ్ఎస్ గర్ల్స్ హై స్కూల్ నందు నిర్వహించిన వకృత్వం, వ్యాసరచన, పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులు షిల్డ్ లు సర్టిఫికెట్లు అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూరాంబాబు, డిడబ్ల్యూఎంఓ జగదీశ్ రెడ్డి, డి ఎఫ్ ఓ సతీష్ కుమార్, డి ఆర్ డి ఓ వి అప్పారావు, డిఎం అండ్ హెచ్ ఓ కోటాచలం, డిఈఓ అశోక్, సిపిఓ ఎల్ కిషన్, డి జి డి వో శంకర్, డి ఏ ఓ శ్రీధర్ రెడ్డి, డి సి ఓ పద్మజ ,ఎస్సీ అభివృద్ధి అధికారి లత ,పశుసంవర్ధక అధికారి శ్రీనివాస్ ,పరిశ్రమల శాఖ అధికారి సీతారాం నాయక్, పిడిఎస్సీ కార్పొరేషన్ శ్రీనివాస్ నాయక్, మిషన్ భగీరథ ఇంజనీర్ శ్రీనివాస్, బి డబ్ల్యు నరసింహారావు, మైనార్టీ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ అధ్యక్షులు బుడా సాహెబ్ సెక్రటరీ షేక్ జాఫర్ సభ్యులు,అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.



### డాక్టర్ మొర్రి. పిచ్చయ్యకు...

# రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ప్రధానం

**అమరావతి :**
ప్రకాశం జిల్లా- గిద్దలూరు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పొదిలికొండ పల్లెలో స్కూల్ అసిస్టెంట్( హిందీ) ఉపాధ్యాయులుగా పనిచేయుచున్న డాక్టర్ మొర్రి. పిచ్చయ్య కు రాష్ట్రం ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు , విద్యాశాఖామంత్రి శ్రీ నారా లోకేష్ చేతుల మీదుగా సోమవారం విజయవాడలోని ఏ1 కన్వెన్షన్ హాల్లో జాతీయ విద్యా దినోత్సవ సందర్భంగా ప్రధానం చేయడం జరిగింది. ఈ అవార్డులో భాగంగా సీల్డ్, ప్రశంసా పత్రం, మెడల్, ప్రైజ్ అమౌంట్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత డాక్టర్ మొర్రి. పిచ్చయ్య ను పలువురు విద్యాశాఖ ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు, బంధు-మిత్రులు, శ్రేయోభిలాషులు, యూనియన్ నాయకులు, గ్రామస్తులు తదితరులు అభినందించారు. వీరి శిష్యఘనం ఈయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. పిచ్చయ్య మాట్లాడుతూ ఈ అవార్డు తన తల్లిదండ్రులకు, సోదరులకు, గురువులకు అంకితం అన్నాడు. తనకు రాష్ట్రస్థాయి అవార్డు రావడం ఎంతో ఆనందాన్ని కలిగించిందని తెలిపారు. ఈ అవార్డు రావడానికి సలహాలు, సూచనలు, సహకారాన్ని ఇచ్చి ముందుకు నడిపిన మిత్రులకు, కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.




### ఉమ్మడి కర్నూలు జిల్లా వ్యాప్తంగా నాలుగు కేంద్రాలలో

# మంగళ కైసిక ద్వాదశి వేడుకలు

**గోవిందుడు అందరివాడు అని తెలుపుటకే మంగళకైశిక ద్వాదశి వేడుకలు**

**డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తితిదే**



**నంద్యాల :** భగవంతుడు జాతి, కుల, మత, వర్ణ, వర్గ, లింగ, ప్రాంత భేదాలకు అతీతుడని, ఆయన భక్త సులభుడని, నిర్మలమైన హృదయం ఎక్కడ ఉంటుందో అక్కడ ఉంటాడని తెలుపుటకే తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో మంగళకైశిక ద్వాదశి వేడుకలు నిర్వహిస్తున్నదని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి తెలిపారు. ఉమ్మడి కర్నూలు జిల్లా వ్యాప్తంగా నంద్యాల మండలం పొన్నాపురం, ఆళ్ళగడ్డ ఎస్సీ కాలనీ, గూడూరు ఎస్సీ కాలనీ, కల్లూరు మండలం పర్ల లోని ఎస్సీ కాలనీలలో బుధవారం ఉదయం 9 గంటల నుండి శ్రీ వేంకటేశ్వర స్వామి హోమం, సహస్రనామార్చన, నామ సంకీర్తన, మాల దాసరి వృత్తాంతం కధాగానం, భక్తులందరికీ తీర్థ ప్రసాద వినియోగం మొదలైన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు

### మహబూబాబాద్ జిల్లాలో నఖిలీ విలేకరుల

# దందాను అరికట్టాలి

**మహబూబాబాద్ జిల్లా :** మహబూబాబాద్ జిల్లాలో ఇటీవల కొంతమంది నకిలి విలేకరులు కనీసం సంస్థ ఐడీ కార్డు,అక్రిడిటేషన్ లేకుండా వాహనాలపై ప్రెస్ స్టికర్లు అంటించుకొని,ప్రజలను,అధికారులను బ్లాక్ మెయిల్ చేస్తున్న సంఘటనలు తమ దృష్టికి వచ్చిందని, సోషల్ మీడియా వేదికగా అనేక గ్రూప్ లు ఏర్పాటు చేసి అందులో కూడా వర్కింగ్ జర్నలిస్టులను భాగస్వామ్యం చేసి,ఇక్కడ జర్నలిస్టులే లేని ప్రచురితం కాని ఆన్లైన్ పత్రికలకు అధికారులపై తప్పుడు సమాచారం ఇస్తూ స్వప్రయోజనాల కోసం జిల్లా అధికారులను,మండల స్థాయి,గ్రామ స్థాయి వరకూ ఎవరినీ వదలకుండా ఆర్థికంగా, సామాజికంగా బ్లాక్ మెయిల్ చేస్తూ గ్రూప్ లలో తప్పుడు ప్రచారం చేస్తూ ఏదోఒక విధంగా లబ్ది పొందుతూ జర్నలిస్టు విలువలను దిగజార్చుతూ పబ్బం గడుపుతున్న కొంతమంది నఖిలీలపై వారి క్రిమినల్ నేపథ్యంపై పూర్తి వివరాలు సేకరించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ శ్రీ రాంనాథ్ కేకన్ గారిని కలసి వినతిపత్రం సమర్పించిన జిల్లా జర్నలిస్టులు.



# ఒక్కొక్క అడుగు వేస్తున్నాం

**త్వరలోనే మీ సమస్యలు పరిష్కరించే విధంగా చూస్తాం జిల్లా ఎస్పీ వి. రత్న ఐ. పి. ఎస్.**

**ఏ.ఆర్ సిబ్బంది సమస్యలను పరిష్కరించడం లక్ష్యంగా "దర్బార్" కార్యక్రమాన్ని నిర్వహించిన శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ**

**పుట్టపర్తి :** పోలీసు సంక్షేమంలో భాగంగా శ్రీ సత్య సాయి జిల్లాలోని ఏ.ఆర్ సిబ్బంది సమస్యలను తొందర్లోనే పరిష్కరించే విధంగా చూస్తామని శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ వి.రత్న ఐపిఎస్ సూచిం చారు. మంగళవారం పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో పోలీస్"దర్బార్" కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ నిర్వహించినారు. ఈ దర్బార్ లో క్యాజువల్ లీవు, ట్రాన్ఫర్స్, టిఎలు, అలవెన్సులు, ఎఆర్, స్పెషల్ పార్టీ పోలీసుల బందోబస్తులు, జిపిఎఫ్ లోన్, మెడికల్ బిల్లులు, సినియార్టీ లిస్టు మరియు ప్రమోషన్ , బదిలీలు తదితర సమస్యల గురించి జిల్లా ఎస్పీ కి సిబ్బంది విన్నవించుకున్నారు. జిల్లా ఎస్పీ వారి సమస్యలను విని, తన పరిధిలో ఉన్న ఇక్కడే పరిష్కరిస్తానని, మేజర్ గా ఉన్న సమస్యలను ఉన్న అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కూడా కృషి చేస్తానన్నారు. ఆయా సమస్యలపై సంబంధిత అధికారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి, ఆ సమస్యలను త్వరితగతిన పరిష్కారించాలని ఆదేశించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఎఆర్ , స్పెషల్ పార్టీ పోలీసుల సాధక బాధలు తెలుసుకోవడానికే పోలీస్ దర్బార్ కార్యక్రమం ఏర్పాటు చేశామని, తన పరిధిలో ఉన్న మీ సమస్యలను ఇక్కడే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటాను అన్నారు. మరిన్ని సౌకర్యాల కోసం ప్రభుత్వం దృష్టికి ఉన్నతాధికారి దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. జిల్లాలో సిబ్బందికి ప్రధానంగా ఆరోగ్యం, విద్య సంబంధించిన సమస్యలు తన దృష్టికి వచ్చాయని వీటికి కూడా త్వరలోనే పెంచే విధంగా చూస్తానన్నారు. బందోబస్త్, ఎస్కార్ట్ విధులు పట్ల చాల అప్రమత్తంగా వ్యవహరించాలని, ఏఆర్ సిబ్బంది శారీరకంగా మానసికంగా దృఢంగా ఉండాలని, మంచి ఆహారపు అలవాట్లు, వ్యాయామాలు అలవరచుకుంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఎస్పీ గారు సూచించారు. మీ సమస్యలన్నిటికి కమిటీలను ఏర్పాటు చేసి వాటి ద్వారా సమస్యల పరిష్కారానికి శ్రీకారం చూద్దామన్నారు. అలాగే వృత్తిపరంగా ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. తమ సమస్యలు తెలుసుకోవడానికి ఎస్పీ పోలీసు దర్బార్ కార్యక్రమం ఏర్పాటు చేయడం ఎంతో హర్షనీయమని ఈ సందర్భంగా ఎస్పీ కి సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం సిబ్బందికి ఎస్పీ చేతుల మీదుగా షూస్ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ పోలీస్ దర్బార్ కార్యక్రమంలో ఎస్పీ తో పాటు ,అడిషనల్ ఎస్పీ ఆర్ల శ్రీనివాసులు , ఏ ఆర్ డి ఎస్ పి,విజయ్ కుమార్, ఏవో సుజాత, సూపర్డెంట్ సరస్వతి, ఆర్. ఐ. లు వలి ,మహేష్ , డి సి ఆర్ బి సి ఐ శ్రీనివాసులు, ఆర్ఎస్ఐ లు ఏఆర్ సిబ్బంది, డిపిఒ సిబ్బంది పాల్గొన్నారు








# జిల్లా ఎంప్లాయ్ మెంట్ కార్యాలయంలో జాబ్ మేళ

**జిల్లా ఉపాధి అధికారి టి. రజిత .**

**మహబూబాబాద్ :** మహబూబాబాద్ జిల్లా ఉపాధి కార్యాలయం ఆధ్వర్యంలో కిమ్స్ ఫౌండేషన్ %డ% రీసర్చ్ సెంటర్, హైదరాబాద్ ద్వారా అర్హత కల్గిన అభ్యర్థులకు ఉచిత శిక్షణ మరియు ఉపాధి అవకాశాలను అందించుటకు గాను తేది: 13.11.2024 న జిల్లా ఉపాధి కార్యాలయం లో జాబ్ మేళ నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి అధికారి టి.రజిత నేడు ఒక ప్రకటనలో తెలిపారు.

**కోర్సుల వివరాలు :** జనరల్ డ్యూటీ అసిస్టెంట్: మెడికల్ టర్మినాలజి, హ్యూమన్ అనాటమీ, %డ% ఫిజియాలజీ, పేషంట్ కేర్ సర్వీసెస్, ల్యాబ్ డెమాన్స్టేషన్, ప్రథమ చికిత్స, బేసిక్ కంప్యూటర్ నాలెడ్జ్,, యం.యస్, ఆఫీస్, ఇంగ్లీష్ టైపింగ్ స్కిల్స్, ఇంటర్నెట్ కాన్సెప్ట్, సాఫ్ట్ స్కిల్స్ %డ% ఇంటర్వ్యూ స్కిల్స్ మొదలగునవి నేర్పించబడతాయన్నారు.
అర్హత : యస్.యస్.సి పాస్ లేదా ఇంటర్ పాస్/ఫెయిల్,
వయసు : 18-29
శిక్షణ కాలం: 3 నెలలు
హాస్పిటల్ బిల్డింగ్ ఎగ్జిక్యూటివ్: మెడికల్ టర్మినాలజి %డ% అబ్రివేషన్స్, ఔట్ పేషంట్ బిల్లింగ్ ప్రాసెస్, ఇన్ పేషంట్ బిల్లింగ్ ప్రాసెస్, క్యాష్ %డ% ఇన్స్యూరెన్స్ బిల్లింగ్ ప్రాసెస్, సాఫ్ట్ వేర్ ఆక్సెస్, బేసిక్ కంప్యుటర్ నాలెడ్జ్, యం.యస్.ఆఫీస్, ఇంగ్లిష్ టైపింగ్ స్కిల్స్, ఇంటర్నెట్ కాన్సెప్ట్, వర్క్ ప్లేస్ రెడినెస్, సాఫ్ట్ స్కిల్స్ %డ% ఇంటర్వ్యూ స్కిల్స్ మొదలగునవి నేర్పించబడునన్నారు.అర్హత : ఏదైనా డిగ్రీ,వయసు : 18-29
శిక్షణ కాలం: 3 నెలలు
పైన తెలిపిన రెండు కోర్సులకు స్త్రీలకు ఉచిత శిక్షణ తో పాటు ఉచిత భోజన వసతి సదుపాయం కల్పించబడును, పురుషులకు ఉచిత శిక్షణ మాత్రమె ఇవ్వబడునన్నారు. కోర్సు పూర్తైన అనంతరం సర్టిఫికేట్ తో పాటు హాస్పిటల్స్ లో ఉద్యోగం కల్పించబడునని తరువాత అదే హాస్పిటల్ లో ప్లేస్ మెంట్ ఇవ్వబడునని లేదా అభ్యర్థి తన ఇష్టం వచ్చిన హాస్పిటల్ లో ప్లేస్ మెంట్ పొందవచ్చునని అన్నారు.అర్హత, ఆసక్తి కల్గిన అభ్యర్థులు తేది: 13.11.2024 న ఉదయం 10.30 గం.ల నుండి మధ్యాన్నం 2.00 గం.ల వరకు జిల్లా ఎంప్లాయ్ మెంట్ కార్యాలయం రూమ్ నెంబర్ 25, రెండవ అంతస్తు, సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (నూతన కలెక్టరేట్), కురవి రోడ్, మహబూబాబాద్ లో జరుగు జాబ్ మేళాకు తమ విద్యార్హతల సర్టిఫికెట్లు, ఆధార్ కార్డ్ , 2 కలర్ పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు తో హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకోవాలని జిల్లా ఉపాధి అధికారి పేర్కొన్నారు.మరిన్ని వివరాలకు 8019816641, 8247255859, 6300061059 సంప్రదించి వివరాలు పొందవచ్చు..

